

ముస్తాబైన గోల్కొండ కోట

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 15-8-2023

సంపుటి : 9 | సంచిక : 175 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ | వెల : 6.50

జెండా పండుగకు సర్వం సిద్ధం..

'మువ్వన్నెల'తో ముస్తాబైనన అసెంబ్లీ, సచివాలయం

- గోల్కొండ కోటలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్, డీజీపీ
- గవర్నర్ ఆధ్వర్యంలో నేటి సాయంత్రం 'ఎట్ హోమ్'
- పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం ముస్తాబైంది. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాల్లోనూ మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇవి స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు కూడా కావటంతో ప్రభుత్వం వీటిని ఉత్సాహపూరిత వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉదయం 8.30 గంటలకు సచివాలయంలో జాతీయ జెండాను ఎగరేస్తారు. ఉదయం 10.30 గంటలకు గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దాంతోపాటు తన అధికారిక నివాసమైన ...9లో

రూ.99,999 వరకూ ఉన్న రైతు రుణాలు మాఫీ..

ఆర్థికశాఖకు సీఎం ఆదేశాలు-జీవో జారీ

- పంద్రాగస్టు వేళ అన్నదాతకు సర్కారు తీపి కబురు
- 9,02,843 మంది రైతులకు లబ్ధి
- మొత్తం రూ.5,809.78 కోట్లు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వేళ రైతాంగానికి ప్రభుత్వం మరో తీపి కబురును అందించింది. అన్నదాతలను రుణ విముక్తులను చేసేందుకు వీలుగా మరో దఫా రుణమాఫీకి నిధులను విడుదల చేయాలంటూ సీఎం కేసీఆర్ ఆర్థికశాఖను ఆదేశించారు. రూ.99,999 వరకూ ఉన్న రుణాలను రైతుల తరఫున బ్యాంకులకు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ...9లో

జవాబుదారీ ఏది..?


(ఫైల్)

సుప్రీంకోర్టు తీర్పులూ బేఖాతరు

- ఎన్నికల కమిషన్ పైనా పెత్తనం
- మందబలంతో బిల్లులను నెగ్గించుకున్న ప్రభుత్వం

పార్లమెంట్ సమావేశాల చివరి రోజు మోడీ ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి చట్టాలను మార్చే పేరుతో మూడు బిల్లులను హిందీ పేర్లతో ప్రవేశపెట్టింది. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), సీఆర్‌పీసీ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఎవిడెన్స్ చట్టం స్థానంలో భారతీయ సాక్ష్య (బీఎస్) బిల్లులను సభ ముందు ఉంచింది. అయితే పాత చట్టాలలోని నిబంధనలను, శిక్షలను ఈ బిల్లులలో మరింత కఠినతరం చేశారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే వీటి ఉద్దేశమని ప్రతిపక్షాలు విమర్శించాయి. పైగా కొత్త బిల్లులకు హిందీ పేర్లు రుద్దడంపై కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి మూడు రోజులు గడిచాయి. ఉభయ సభలు నడిచిన తీరును దేశమంతా గమనించింది. అయితే సభా కార్యకలాపాలకు సంబంధించి కొన్ని వాస్తవాలు వెలుగు చూడకుండానే మరుగున పడ్డాయి. ప్రభుత్వం కోరుకున్నది కూడా అదే. ఉదాహరణకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎన్నికల కమిషన్ బిల్లునే తీసుకుందాం. రాజ్యాంగంలోని 324 (2) అధికరణను పరిశీలిస్తూ ఈ సంవత్సరం ప్రారంభంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మొండిగా ఈ బిల్లును ప్రవేశపెట్టింది. అప్పుడు సుప్రీంకోర్టు ఏం చెప్పింది? ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర సభ్యుల ఎంపిక పార్లమెంట్ చట్టానికి, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఉండాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే ఎన్నికల కమిషన్ బిల్లు దీనికి విరుద్ధంగా ఉంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులోని సెక్షన్ 6 ప్రకారం ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న వారి పేర్లను కేబినెట్ నేతృత్వంలోని కమిటీ నియామక ప్యానల్‌కు ప్రతిపాదించాలి. అయితే అదే బిల్లులోని సెక్షన్ 8 (2) ప్రకారం కమిటీ ప్రతిపాదించిన వారిని కాకుండా నియామక బృందం వేరే వ్యక్తులను కూడా ఎన్నికల కమిషన్‌లో నియమించవచ్చు. ఎన్నికల కమిషన్ నియామక కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించాలని కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ కమిటీలో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి మాత్రమే సభ్యులుగా ఉంటారు. అంటే ఎన్నికల కమిషన్ నియామకం విషయంలో అధికార పార్టీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల కమిషన్‌ను అవమానించడానికే నియామకాల ప్రక్రియలో సీజేఐ ప్రమేయం లేకుండా చేశారని న్యాయ కోవిదుడు గౌతమ్ భాటియా అభిప్రాయం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చట్టసభలను, ఇతర సంస్థాగత సాధనాలను ఉపయోగించుకొని తన కేంద్రీకృత అజెండాను అమలు చేసేందుకే ఇలాంటి బిల్లులు తీసుకొస్తోందని, తద్వారా తన ఆధిపత్యాన్ని బలపరచుకుంటోందని న్యాయ నిపుణులు తెలిపారు. అసలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రభుత్వంలో 'జవాబుదారీతనం' అనేదే కానరాలేదు. మణిపూర్ ఘర్షణలపై ...9లో



బీజేపీ వంద అబద్ధాలు

- బుక్‌లెట్, సీడీలను ఆవిష్కరించిన కేటీఆర్

వివరాలు 9లో..



సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

- టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ

వివరాలు 9లో..



రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

- వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలి
- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

వివరాలు 9లో..

ప్రయివేటు పాలకు పట్టం

ప్రయివేటు మిల్క్ సెంటర్ల పాల దందా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. అధికారులు సైతం ప్రభుత్వ రంగం మిల్క్ డెయిరీలను పక్కన పెట్టారు. ప్రయివేటు మిల్క్ డెయిరీలను ప్రోత్సహిస్తూ గురుకుల విద్యాసంస్థలకు ఆ పాలనే సరఫరా చేస్తున్నారు. అధికారులు ప్రయివేటు డెయిరీలకు గురుకుల విద్యాసంస్థలకు కాంట్రాక్టు అప్పగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాల బిజినెస్ ఎవర్ గ్రీన్‌గా మారిపోయింది. వినియోగిస్తున్న పాలకు చెందిన కొన్ని మిల్క్ డెయిరీలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. కానీ ఎక్కడా చూసినా ఆ కంపెనీల పాల ప్యాకెట్లే కనిపిస్తున్నాయి. ప్రభుత్వరంగ డెయిరీలైన విజయ, నార్మూల్ పాల ప్యాకెట్లు కొనుగోలు చేద్దామన్నా కనిపించడం లేదని వినియోగదారులు అంటున్నారు.

- గురుకులాల కాంట్రాక్టు ఆ డెయిరీలకే..
- పుట్టగొడుగుల్లా ప్రయివేటు మిల్క్ సెంటర్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- పెద్దగా కన్పించని విజయ, నార్మూల్

ప్రభుత్వ రంగ డెయిరీల బలోపేతమేదీ..?

పాడి రైతాంగాన్ని ప్రోత్సహించడంతో పాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వరంగ డెయిరీలు నడుసున్నాయి. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో మదర్ డెయిరీ, విజయ డెయిరీ పాలకు మంచి డిమాండ్ ఉంది. హాట్ కేకుల్లా విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తుల సేల్స్ ఉంటాయి. అయితే, కొంతకాలంగా ఉమ్మడి జిల్లాలో విజయ, నార్మూల్ డెయిరీ ఉత్పత్తులు కన్పించడం లేదు. సదరు డెయిరీలు రోజురోజూకీ ఆర్థికంగా చితికిపోతు న్నాయి. వీటిని బలోపేతం చేయాలంటే ఏకైక మార్గం.. సేల్స్ పెంచడమే. ప్రయివేటు డెయిరీల పాలు, ఉత్పత్తుల వినియోగం రోజు రోజుకూ పెరుగుతూ లాభాలు గడిస్తుంటే.. ప్రభుత్వ రంగ డెయిరీ ఉత్పత్తుల విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ప్రజల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

15 లక్షల లీటర్లకు పైగా పాలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 15 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవీకాకుండా అదనంగా బయటి నుంచి వచ్చిన లక్షలాది పాల ప్యాకెట్లు అమ్ముడుపోతున్నాయి. వాస్తవంగా చూస్తే.. పాల వ్యాపారంలో ప్రయివేటు డెయిరీలది 90 శాతం వాటా ఉంటే.. విజయ, నార్మూల్ (మదర్) డెయిరీల వాటా 10 శాతానికి మించడం లేదు. మదర్ డెయిరీ పాల ప్యాకెట్లు కొన్నిచోట్ల కనిపిస్తున్నా.. విజయ డెయిరీ పాల ప్యాకెట్లు మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు.

గురుకులాలకు ప్రయివేటే..

గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు రోజూ అందించా ల్సిన పాల కోసం టెండర్లను సైతం అధికార యంత్రాంగం ప్రయివేటు మిల్క్ డెయిరీలకు కట్టబెట్టడం గమనార్హం. క్వాలిటీ విషయంలో టాప్‌లో ఉండే ప్రభుత్వరంగ డెయిరీ లను కాదని.. అసలు ఎక్కడి నుంచి పాలను సేకరిస్తున్నారో తెలియని.. ప్రయివేటు మిల్క్ డెయిరీలకు అధికారులు టెండర్లు ఓకే చేయడం వివాదాస్పద మవుతోంది. లీటరు పాలకు రూ.2 తగ్గుతుందనే సాకుతో ఇటీవల గురుకుల పాల టెండర్లను కట్టబెట్టినట్టు తెలుస్తోంది.

పుట్టగొడుగుల్లా ప్రయివేటు మిల్క్ సెంటర్లు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రయివేటు మిల్క్ డెయిరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కనీస ప్రమాణాలు పాటించడం సంగతి పక్కనపెడితే.. అవి నిజంగా పాలేనా..? లేక కెమికల్స్‌తో తయారు చేసి ప్యాకెట్ల లో నింపి సరఫరా చేస్తున్నారా...? అన్నది తెలియదు. యూరియా, సర్ఫ్ తదితర కెమికల్స్‌తో పాలను తయారు చేసి ప్యాకెట్ల రూపంలో విక్రయాలు జరిపిన ఘటనలు బహిర్గతమైన దాఖలాలు లేకపోలేదు.

పడిపోయిన ప్రభుత్వరంగ డెయిరీల అమ్మకాలు

నల్లగొండ, సూర్యా పేట, యాదాద్రిభువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, నకిరేకల్, తిరుమలగిరి, మిర్యాలగూడ, హాలియా, కోదాడ పట్టణాల్లో ప్రయివేటు మిల్క్ డెయిరీలదే హవా.

జాతీయ జెండా తయారీకి ఇంటినమ్ముకున్నడు...

అతుకులు, కుట్లు లేని తివర్ణ పతాకాన్ని రూపొందించిన ఏపీకి చెందిన రుద్రాక్షాల సత్యనారాయణ

- అభినందించిన రాష్ట్రపతి ముర్ము
- ఎర్రకోటపై ఎగిరేలా చూస్తానని హామీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

"జాతీయ జెండా అంటేనే అందరికీ ఎనలేని గౌరవం. మువ్వన్నెల జెండాను చూస్తేనే ఒళ్ళంతా పులకరిస్తుంది. అలాంటి ప్రపంచంలోనే తొలి అతుకులు, కుట్లు లేని అశోకచక్రంతో సహా చేనేత జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రుద్రాక్షల సత్యనారాయణ తయారు చేశారు". ఈ జెండా కోసం ఏకంగా తన ఇంటిని సైతం అమ్ముకున్నట్లు సత్య నారాయణ తెలిపారు. సోమవారం నాడిక్కడ రిటైర్డ్ ఐఎఎస్ రామచంద్రు తెజావత్, సినీ నటి పూనం కౌర్‌తో కలిసి సత్య నారాయణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ప్రతిభ, అంకుటిత దీక్షను ముర్ము అభినందించారు. అనంతరం ఏపీ, తెలంగాణ భవన్‌లో సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య స్ఫూర్తితో ఈ అతుకులు లేని 8x12 సైజ్‌లో జెండాను తయారు చేసినట్లు చెప్పారు. అలాగే ఎర్రకోటపై ఈ జెండా ఎగరాలనేది తన కల అని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని... ఎర్రకోటపై ఎగిరే జెండా నిబంధనలు, సైజులను పాటించానన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి ముర్ముకు వివరించగా ఆమె సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎర్రకోటపై ఈ జెండాను ఎగురవేసే అంశంతో పాటూ, ఆర్థికంగా ఆదుకునే విషయంలో అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కాగా, ఈ జెండా తయారీ కోసం గడిచిన నాలుగేండ్లలో రూ.6.50 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. పూర్తిస్థాయి జెండా ప్రయత్నంలో 24 జెండాలు పాడయ్యాయన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ఎగరువేసే 4x6 సైజ్ జెండాలు రూపొందించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎర్రకోటపై ఎగరేస్తున్న జెండా కర్ణాటకలో తయారవుతోందని రామచంద్రు తెజావత్ తెలిపారు. ఆ జెండాకు ఐఎస్ఐ ముద్ర, ఇతర నిబంధనలు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఇచ్చిన హామీతో త్వరలో తెలుగు ప్రాంతానికి చెందిన సత్యానారాయణ తయారు చేసిన ఏకవస్త్ర జెండా ఎర్రకోటపై రెపరెపలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



దేశం గర్వించే జెండా: పూనం కౌర్

ఇంటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బుతో ఏకవస్త్ర జాతీయ జెండాను సత్యనారాయణ రూపకల్పన చేయడం గర్వకారణమని నటి, ఏపీ చేనేత అంబాసిడర్ పూనం కౌర్ అన్నారు. ఈ జెండా దేశం గర్వించే జెండా అని అభిప్రాయపడ్డారు. ఏకవస్త్రంతో రాత్రింభవళ్లు శ్రమించి సత్యనారాయణ ఈ జెండాను రూపొందించినట్లు చెప్పారు. ఈ జెండా తయారీకి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెబితే సత్య నారాయణ నిరాకరించారన్నారు. చేనేత మగ్గంపై దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని చాటిన సత్య నారాయణను అందరూ అభినందించాలి, ప్రోత్సహించాలి అని తెలిపారు. చేనేత్తపై ఉన్న మక్కువతో దేశంలో అనేక ప్రాంతాలను సందర్శించానని, చేనేత రంగం అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని చెప్పారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం !

మహిళా సాధికారతకు పట్టం కడదాం

- అన్నదాతలే మన ఆయువు పట్టు
- వాతావరణ మార్పులపై అత్యవసర దృష్టి :

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు



న్యూఢిల్లీ: కల్లోలిత సమయాల్లో కూడా భారత్, ప్రతికూల పరిస్థితులను ధృఢంగా ఎదుర్కొన గలిగి ముందుకు సాగిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ సమర్థవంతంగా నిలబడగలిగిందని, అంతేకాకుండా ఇతరులకు ఆశా కిరణంగా కూడా నిలిచిందని అన్నారు. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలియచేశారు. అనేక రంగాల్లో దేశం ముందుకెళుతోందని అన్నారు. తనకు ఎదురైన సవాళ్ళను అవకాశాలుగా మలుచుకుని అప్రతిహతంగా ముందుకు సాగుతోందన్నారు. రికార్డు స్థాయిలో అధిక జీడిపి వృద్ధిరేటును సాధించిందన్నారు. జి-20 దేశాల్లో భారతదేశ పాత్రను అమె ఈ సందర్భంగా ఉటంకించారు. విద్యా, శాస్త్ర రంగాల్లో ముందంజ వేస్తున్నామని అన్నారు. జాతీయ విద్యా విధానం, 2020ని, చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించడాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించడంలో ఇస్రో శాస్త్రవేత్తల కృషిని ఆమె కొనియాడారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనివ్వాల్సిందిగా ఆమె కోరారు. ఇందుకోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కృషి జరగడం చాలా అవసరమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ పౌరులమని, మన రాజ్యాంగ విధులను, బాధ్యతలను నెరవేర్చడానికి మనందరం ప్రతిన చేయాలని, వ్యక్తిగత, సామూహిక కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రంగాల్లో అద్భుతమైన పని తీరు దిశగా ముందుకు సాగేందుకు నిరంతరంగా కృషి జరగాలని ఆమె పిలుపునిచ్చారు. నిరంతరంగా పురోగమిస్తూనే అద్భుతమైన విజయాల సాధనతో సర్వోన్నత శిఖరాలను అధిష్టించవచ్చని అన్నారు. మన రాజ్యాంగమే మనకు మార్గదర్శి పత్రమని వ్యాఖ్యానించారు. మన జాతి నిర్మాతలు కన్న కలలను సాకారం చేసేందుకు సామరస్యత, సోదర భావంతో కలిసిమెలిసి మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులపై అత్యవసరంగా శాస్త్రవేత్తలు, విధానకర్తలు దృష్టి పెట్టాలని ఆమె కోరారు. పర్యావరణ ప్రయోజనాల కోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కృషి జరగడం చాలా అవసరమని అన్నారు.

ఆదివాసీలు తమ ఆచార సాంప్రదాయాలను మరింత పరిపుష్టం చేసుకుంటూనే మరోవైపు ఆధునిక భావజాలాన్ని అలవరుచుకోవాలని ముర్ము పిలుపునిచ్చారు. సమాజంలో వెనక్కి నెట్టబడిన వారికి ప్రాధాన్యత నివ్వడమనేది మనం అనుసరించే విధానాల ఏకైక మూల సూత్రమని అన్నారు. ఫలితంగానే గత దశాబ్ద కాలంలో పెద్ద సంఖ్యలో ప్రజలు దారిద్ర్యం నుండి బయటపడ్డారని అన్నారు.

మన అన్నదాతలకు ఈ దేశం రుణపడి వుందన్నారు. ముందుకు సాగే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను, అవరోధాలను అధిగమిస్తూ వారు మన దేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నారని పేర్కొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను, మానవతా సహకారాన్ని మరింత పెంపొందించడంలో భారత్ కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. అంతర్జాతీయ వేదికలపై కూడా తన సత్తా చాటుతోందన్నారు. మొత్తంగా ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులు జి 20దేశాల్లోనే వున్నారని, అంతర్జాతీయ ప్రాధాన్యతలను, సరైన దిశలో పెట్టగలిగేందుకు ఇదొక విశిష్టమైన అవకాశమని, భారత్ దాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు. భారత పౌరులుగా మన గుర్తింపు అన్నింటికీ మించిందని ఆమె వ్యాఖ్యానించారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో పెద్దవూర

- మండల కేంద్రంలో ఎక్కడ చూసిన చెత్త కుప్పలు
- దుర్గందంగా పాత ఎస్సీ కాలనీ
- చెత్త కుప్పల మయంగా దర్గా కాలనీ
- మిషన్ భగీరద నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రమైన పెద్దవూర గ్రామ పంచాయతీ అభివృద్ధికి నోచుకోకుండా పోతోంది. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సంగారం, పెద్దవూర, ఈదులగూడెం కలిపి పెద్దవూర పంచాయతీగా ఏర్పడింది. మొత్తం జనాభా 3,859 మంది ఉండగా 2,435 ఓటర్లు 12 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లోని ఓపెన్ డ్రెయినేజీలు 15 ఏండ్ల క్రితం తీసినవి కావడంతో మొత్తం పూడిపోయి చెత్తాచెదారం పేరుకుపోయి, దుర్గంధం వెదజల్లుతుంది. గుంటూరు, హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న పెద్దవూర గ్రామ పరిస్థితులు, సమస్యలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..

పేరుకే పెద్దవూర మండల కేంద్రంలో ఐదు సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా, మినీ గురుకుల, రెసిడెన్సియల్ పాఠశాల, అన్నిరకాల కార్యాలయాలు, హాస్పిటల్, వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. కానీ మండలకేంద్రంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందలా వున్నాయి. మండలకేంద్రంలో ఏ వార్డులో చూసిన సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇక్కడ పాత ఎస్సీ కాలనీ ఇండ్లు ముందు చెత్త మురుగు కుప్పలు చేరి దుర్వాసనతో అల్లాడి పోతున్నారు. దర్గా కాలనీ మొదటి వార్డు ఇండ్ల ముందే చెత్త కుప్పలు, మురికి నీరుతో ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరు, ఆ మురికి డ్రెయినేజీ నీరు జనావాసాల్లోకి ప్రవేశించింది. దీంతో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్త ఎస్సీ కాలానిలో మురుగు కాలువల్లో మట్టితీయక నీళ్లతో నిండి పోయింది. పెద్దవూర పంచాయతీ పరిధిలోని సంగారం గ్రామం 9, 11, 12, వార్డులు ఉన్నాయి. ఇక్కడ కూడా 15 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం హయంలో ఉన్న మురుగు కాలువలు పూడిపోయి వీధుల్లో చేరీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామంలో ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు తొలగించకుండా కాలయాపన చేయడంతో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగుతున్నాయి. ఒక్క విధంగా చెప్పాలంటే సమస్యలకు, దోమలకు కేరాఫ్ అడ్రస్‌గా పెద్దవూర గ్రామ పంచాయతీ ఉందని చే వృకునే ప రిస్థితి మండలంలో నెలకొంది.

అద్వాన్నాంగా డ్రెయినేజీ

గ్రామ పంచాయతీలో ఉన్న అన్నీ వార్డుల్లో ఎక్కడ మురికి నీరు పారేందుకు డ్రెయినేజీ వ్యవస్థ లేదు. అక్కడక్కడ మురికి నీటి కాలువలు ఉన్నా అవి చెత్తతో నిండడంతో రోడ్లపై మురికి నీరు పారుతోంది. మురికి నీటి కాలువలు నిర్మించక పోవడంతో ఆ మురికి నీరంతా రోడ్లపై పారుతూ కంపు కొడుతోంది. పారిశుధ్యం అస్తవ్యస్తం కావడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగాయి. ఏండ్లు గడుస్తున్నా కాలువల నిర్మాణం జరగడం లేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్య సమస్యతోపాటు వ్యాధులు ప్రబలే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



రాని మిషన్ భగీరద నీళ్లు

మండలంలోని అన్ని గ్రామాలాలో మిషన్ భగీరద నీళ్ల వస్తున్నా మండల కేంద్రంలో మాత్రం చుక్కనీళ్ల రావడం లేదు. 60 లక్షలు కేటాయించినా ఇంత వరకు పనులే ప్రారంబించలేదు. గత ప్రభుత్వం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యర్డులో పెద్దవూర గ్రామానికి తాగునీళ్ల అందిస్తున్నారు. ఇప్పుడు అవే నీటిని వాడుకుంటున్నారు. మురుగు కాలువాల్లో నుంచి పైపులైన్ వేశారు. ఆ నీళ్లనే తాగుతున్నారు పెద్దవూర గ్రామ ప్రజలు. గత తొమిదేండ్లుగా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, మిషన్ భగీరద తాగునీటికోసం ఎలాంటి పనులు జరుగ లేదని, ఇప్పుడు ఉన్నది కనిపించేది అంత గత ప్రభుత్వ హయాంలో జరిగినవేనని గ్రామస్తులు చెపుతున్నారు.

మిషన్ భగీరద నీళ్లు రావడం లేదు

బొడ్డుపల్లి అలివేలు పెద్దవూర



4వ వార్డు మాది. వార్డుకు మిషన్ భగీరద నీళ్ల రావడం లేదు. గతంలో వేసిన పైపు లైన్లు మురుగు కాలువల నుంచి పైపు ద్వారా వస్తున్నాయి. ఒక్కొక్క సారి పగిలి మురుగు నీళ్ల వస్తున్నాయి. మురుగు కాలువలు లేక ఇండ్ల ముందే మురుగు నీళ్ల చేరి దుర్వాస వస్తుంది. వర్షకాలం ఇబ్బంది పడుతున్నాము.

ఇండ్ల ముందే వ్యర్దాలు పోస్తున్నారు

మట్టపల్లి లక్ష్మమ్మ (మొదటి వార్డు,పెద్దవూర)



గత అరేండ్లుగా ఇంటిముందే మట్టికుప్పలు, చెత్త కుప్పలు, చెట్ల ఆకులు రెమ్మలు, కోళ్ల, చేపల, చిన్నపిల్లల వ్యర్దాలు అన్నీ ఇంటి పక్కనే వేస్తున్నారు. కంపు వాసన వస్తుంది. కొద్దీ సేపు ఇంటి బయట కూర్చుందామన్నా భరించలేనీ వాసనతో అల్లాడి పోతున్నాము. ఇంట్లో ఉండి కిటికీలు తీస్తే వచ్చే వాసనను భరించలేక పోతున్నాము.

ఆత్మరక్షణకు తుపాకులు కావాలి

- హర్యానాలో హిందూత్వ సంస్థల డిమాండ్
- నుహ్ సమీపంలో మహాపంచాయత్ నిర్వహణ
- పోలీసుల షరతులను ఉల్లంఘిస్తూ సమావేశం

హర్యానా: హర్యానాలో హిందూత్వ శక్తులు తన రెచ్చగొట్టే విధానాన్ని మానుకోవటం లేదు. మత ఘర్షణలు చెలరేగిన నుహ్ సమీపంలో నిర్వహించిన మహాపంచాయత్‌లో హిందూత్వ సంస్థలు 'ఆత్మ రక్షణ' కోసం తుపాకులను డిమాండ్ చేశాయి. హర్యానాలోని నుహ్, గురుగ్రామ్ జిల్లాలలో మత హింస జరిగిన రెండు వారాల తర్వాత హిందూత్వ గ్రూపులు పొరుగున ఉన్న పల్వాల్‌లో మహాపంచాయత్ నిర్వహించాయి. సమాజాన్ని రక్షించడానికి తుపాకీ లైసెన్స్‌లను డిమాండ్ చేశాయి. అంతేకాకుండా, ఒక వర్గం ప్రజలపై విద్వేషపూరిత ప్రసంగాలను చేశాయి. 'సర్వ్ హిందూ సమాజ్' బ్యానర్‌పై నిర్వహించిన ఈ సమావేశం నుహ్ సరిహద్దులో ఉన్న పల్వాల్‌లోని పొండ్రి గ్రామంలో జరిగింది.

నుహ్‌లోని కార్యక్రమానికి తొలుత పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే, హాజరయ్యే వారు ఆయుధాలు కలిగి ఉండరాదనీ, ద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదనే షరతుతో పాల్వాల్‌లో ఈవెంట్‌ను నిర్వహించడానికి పోలీసులు అనుమతించారు. అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు ఆ షరతులను ఉల్లంఘించారు. పరిపాలనపై సవాల్ విసిరారు. గన్ లైసెన్స్‌ల డిమాండ్‌ను వినిపించారు. హర్యానా గోరక్షక్ దళ్, గో సంరక్షణ బృందం చీఫ్ ఆజాద్ సింగ్ ఆర్య.. ఈ ప్రాంతంలోని ప్రతి హిందూ గ్రామానికి 100 ఆయుధాలు ఉండాలని డిమాండ్ చేశారు. "ప్రతి ఒక్కరూ రైఫిల్ పొందాలి. రివాల్వర్ కాదు. ఎందుకంటే రివాల్వర్లు చాలా దూరం కాల్చవు" అని అతను ఈవెంట్‌లో చెప్పిన ఒక వీడియో బయటకు వచ్చింది. మనోహరలాల్ ఖట్టర్‌ను దించి యోగి ఆదిత్యనాథ్ వంటి సీఎంను రాష్ట్రానికి తీసుకురావాలని ప్రధానిని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో జునైద్, నాసిర్ అనే ఇద్దరు ముస్లింలను హత్య చేసి జైలుకెళ్లిన గోసంరక్షకులకు తాను సెల్యూట్ చేస్తున్నానని ఆర్య తెలిపారు.

మరొక వ్యక్తి మాట్లాడుతూ.. "మీరు వేలు ఎత్తితే, మేము మీ చేతులు నరికివేస్తాము" అని ఒక మతాన్ని ఉద్దేశిస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని ఏకైక ముస్లిం మెజారిటీ జిల్లా అయిన నుహ్‌ను రద్దు చేయాలని కూడా మహాపంచాయత్ డిమాండ్ చేసింది. జిల్లాను గోహత్య రహితంగా మార్చాలని ఈ కార్యక్రమంలో హిందూత్వ శక్తులు డిమాండ్ చేశాయి. గతనెల 31న నుహ్‌లో చెలరేగిన హింసను జాతీయ దర్యాప్తు సంస్థ పరిశీలించాలని తెలిపాయి. కాగా, హిందూత్వ శక్తుల డిమాండ్‌లను సామాజికవేత్తలు తప్పుబట్టారు. ఇలాంటి వ్యక్తులను ప్రభుత్వం నియంత్రించాలనీ, లేకపోతే పరిస్థితులు చేజారిపోతాయని హెచ్చరించారు.

మతోన్మాద ధోరణులు రెచ్చగొట్టడానికే బీజేపీ ప్రాధాన్యత

హర్యానాలో మరో హిందూ మహా పంచాయత్ ! : తీవ్రంగా ఖండించిన సీపీఐ(ఎం)



రోహ్‌తక్ : హర్యానాలో ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొని వున్నా తిరిగి పల్వాల్ జిల్లాలోని పాండ్రి గ్రామంలో 'సర్వ జాతీయ హిందూ మహా పంచాయత్' ను నిర్వహించడానికి అనుమతించడం పట్ల సీపీఐ(ఎం) హర్యానా రాష్ట్ర కార్యదర్శివర్గం తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. దీన్ని బట్టి చూస్తుంటే శాంతి సామరస్యతలు నెలకొనేలా చూడడం కన్నా మతోన్మాద ధోరణులు రెచ్చగొట్టేలా చేయడానికే బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యతనిస్తోందని స్పష్టమైందని పార్టీ పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. అల్లర్లు జరిగిన నుహ్ జిల్లాకు పక్కనే గల గ్రామంలో ఈ మతపరమైన సమావేశం నిర్వహించడానికి ప్రేరేపించబడిన కారణాలు ఏమిటని ఆ ప్రకటన ప్రశ్నించింది. అయితే ఆ పంచాయత్‌ను స్థానిక ప్రజలు బహిష్కరించడాన్ని పార్టీ స్వాగతించింది. హర్యానాలో గానీ ఈ బ్రజ్ ప్రాంతంలో గానీ గతంలో ఇలా ఏ ఒక్క మతం పేరుతో పంచాయితీలు నిర్వహించిన దాఖలాలు లేవని పార్టీ పేర్కొంది. కానీ ఈ పంచాయితీలో యూపీ, రాజస్థాన్, ఢిల్లీలకు చెందిన విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, గో రక్షా దళ్ వంటి మతోన్మాద సంస్థలు ఇలా పంచాయితీలు నిర్వహిస్తున్నాయి. పంచాయితీలో మాట్లాడిన వారందరూ ముస్లింలపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. హిందువులు వారిపై తిరగబడాలని పిలుపిచ్చారు. ప్రతి హిందూ గ్రామలో కనీసం వంద మందికి ఆయుధాలు ఇచ్చి యువ రక్తం మరుగుతూ వుండేలా చూడాల్సి వుందని గోరక్షా దళ్‌కి చెందిన ఆచార్య అజాద్ శాస్త్రి పిలుపునిచ్చారు. తిరిగి ఆగస్టు 28న నుహ్‌లోని నల్హాడ్ నుంచి బ్రజ్ మండల్ జలాభిషేక్ యాత్రను చేపట్టాలని ఈ పంచాయితీ నిర్ణయించింది. నిర్వాహకులు ఇలా బహిరంగంగానే విద్వేష ప్రచారాన్ని వ్యాప్తి చేస్తూ నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వారిపై ఏం చర్యలు తీసుకుంటారని జిల్లా యంత్రాంగాన్ని సీపీఐ(ఎం) ప్రశ్నించింది.

జీపీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్

- దహన సంస్కారాలకు రూ.10 వేల సహాయం
- ఆదేశాలు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ
- మిగతా డిమాండ్లనూ పరిష్కరించాలి : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీ కార్మికుల డిమాండ్లను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ప్రకటించినట్టుగానే రాష్ట్ర సర్కారు తొలి అడుగు వేసింది. స్వతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ తీపి కబురు అందించింది. ఎల్ఐసీ ద్వారా గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చేయించేందుకు అంగీకరించింది. ఆ ప్రీమియం డబ్బులను గ్రామ పంచాయతీ నిధుల నుంచి చెల్లించనున్నట్టు ప్రకటించింది. ఇది బాధిత కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేలా ఉంది. పంచాయతీ కార్మికులు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.10 వేలు కూడా అందచేయనున్నట్టు వెల్లడించింది. జిల్లా పంచాయతీ అధికారులు ఈ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించింది. నిబంధనలు, షరతులను పంచాయతీ కార్మికులకు నేరుగా తెలుపుతామని పేర్కొంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మెమోను జారీ చేసింది.

రెండు డిమాండ్ల పరిష్కారాన్ని స్వాగతిస్తున్నాం :జేఏసీ

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు తక్షణ సహాయం డిమాండ్లను పరిష్కరించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మిక సంఘాల జేఏసీ తెలిపింది. సోమవారం ఈ మేరకు జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యజ్ఞనారాయణ, కన్వీనర్లు వెంకటరాజం, పి.అరుణ్‌కుమార్, శివబాబు, ఎస్.దాసు ఒక ప్రకటన విడుదల చేశారు. పర్మినెంట్, మల్టీపర్పస్ విధానం రద్దు, వేతనాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ, కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ప్రమోషన్లు, తదితర డిమాండ్లను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అవసరమైతే జేఏసీ బృందంతో మరోమారు చర్చలు జరపాలని సూచించారు. మిగతా డిమాండ్లపై నాన్చివేత ధోరణి అవలంబిస్తే మళ్లీ పోరాట బాట పడుతామని హెచ్చరించారు.

హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు మహిళా సంఘాలు

లోపలికి అనుమతి నిరాకరించిన అధికారులు

- బైఠాయించి నేతల నిరసన
- లైంగిక వేధింపులపై సత్వర విచారణకు డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్

హకీంపేట్ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్లో ఆడపిల్లలపై లైంగిక వేధింపుల విషయంలో పూర్తిస్థాయి సత్వర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం ఆ స్కూల్‌ను సందర్శనార్థం వెళ్లిన మహిళా సంఘాల నేతలను సంబంధిత స్పోర్ట్స్ అధికారులు మెయిన్‌గెట్ దగ్గరే నిలిపివేశారు. దీంతో ఆయా సంఘాల నేతలు నిరసనకు దిగారు. దాదాపు గంటపాటు ఆందోళన చేపట్టారు. స్కూల్ గేటు దగ్గరే బైఠాయించారు.

కీచక అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంఘటనపై విచారణ చేయాలనీ, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) హైద్రాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్సులు కె.నాగలక్ష్మి, ఏ పద్మ టీడీపీ తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి, బీఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవైపు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ కేసులో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈతరహా సంఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. పశు సంవర్ధక శాఖలో పనిచేసే ఒక డాక్టర్‌ను తెచ్చి స్పోర్ట్స్ స్కూల్‌లో స్పెషల్ ఆఫీసర్ గా నియమించడాన్ని ఖండించారు. కొంత కాలంగా అక్కడ స్పెషల్ అధికారిగా ఉన్న హరికష్ణపై అనేక ఆరోపణలు వచ్చినా, వాటిని కప్పి పుచ్చుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు.

స్కూళ్ళు, కాలేజీలపై ప్రభుత్వ విజిలెన్స్ కరువైందనడానికి ఈ సంఘటనే సాక్ష్యమని వివరించారు. ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ స్కూళ్లలోనే ఈ పరిస్థితి ఉండటం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలలో తరచుగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా సంస్థల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి అవి సమర్థవంతంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

తెలంగాణ ఇచ్చింది...అమ్ముకోవడానికి కాదు

- అధికారంలోకి వచ్చాక మళ్లీ మద్యం టెండర్లు :రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది... భూములు అమ్ముకోవడానికి కాదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్, అలంపూర్ తదితర నియోజకవర్గాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాల భూమిని కేసీఆర్ కుటుంబం ఆక్రమించుకున్నదని ఆరోపించారు. టీఆర్ఎస్ ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయనీ, దీంతో ఆస్తులు అమ్ముకుని విదేశాలకు పారిపోవాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ తన అనుయాయులకు అప్పగించేందుకే మద్యం టెండర్లను నాలుగు నెలల ముందే వేశారనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ వేస్తామని స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు. అధికారం శాశ్వతం కాదనీ, పోలీసులు వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లాల్లో అన్ని సీట్లలో గెలుపు కోసం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,620	------
22 క్యారెట్లు	- 54,650	------
కిలో వెండి	- 76,000	▼ 200



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 116
రిటైల్ (లైవ్)	రూ. 138
స్కిన్‌తో	రూ. 200
స్కిన్‌లెస్	రూ. 228

అరెస్టులతో అడ్డుకోలేరు

- వెంటనే విడుదల చేయాలి: రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ నాయకులను అడ్డుకోలే రని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు, వరదలకు నగరం తీవ్రంగా దెబ్బతిన్నా... ఒక్క పైసా నష్టపరిహారం గాని, నష్ట నివారణ కార్యక్రమాలు గాని చేపట్టలేదని తెలిపారు. అందుకు నిరసనగా గ్రేటర్ వరంగల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులను గృహ నిర్బంధాలు చేసి, అక్రమ అరెస్టులు చేశారని తీవ్రంగా ఖండించారు. నాయకులతో కార్పొరేషన్ అధికారులు మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

రైతుబంధా.. రాబంధుల పాలనా కావాలా..

ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలి • ప్రజల కష్టాలు పట్టని బీజేపీ

ఎల్లారెడ్డి సభలో మంత్రి కేటీఆర్
వివిధ పార్టీల నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

'కాంగ్రెస్ వచ్చేది లేదు. వస్తే రాబంధుల రాజ్యమే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతుబంధు ప్రభుత్వం. రాబంధుల పాలన కావా లా, రైతుబంధు పాలన కావాలా' అని మంత్రి కేటీఆర్ ప్రజలను ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లాలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం పర్యటించారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో ఆర్చ్‌ను, సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. తాడ్వాయిలో స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఎల్లారెడ్డిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. 'సాగుకు 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా లేక 3 గంటలు ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా' అని ప్రశ్నించారు. 50ఏండ్లలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ ఇప్పుడు అభివృద్ధి చేస్తా అంటే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ సరిగా ఉండేది కాదని, అప్పుడు పెన్షన్ రూ.200 ఉంటే బీఆర్ఎస్ హయాంలో రూ.2016 చేశామని చెప్పారు. వికలాంగులకు అప్పుడు రూ.500 ఉంటే తాము రూ.4000 ఇస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ అని విమర్శించారు. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్‌లో ఇద్దరు పోటీ పడుతున్నారని, ఇప్పుడు మరో నాయకుడు కూడా వెళున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు.

కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం జన్‌ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని ఖాతాలు తెలిపించి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీని నిలబెట్టుకోలేదు కానీ.. అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా.. ప్రజల కష్టాల గూర్చి బీజేపీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ఎల్లారెడ్డిలో డిపాజిట్ కూడా రాదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, రసమయి బాలకిషన్, జడ్పీ చైర్మెన్ శోభ, మాజీ మంత్రి నెరేళ్ల ఆంజనేయులు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర గ్రంథలయ చైర్మెన్ శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ముజీబొద్దిన్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ, ఎంసి చైర్మెన్ కాశినారాయణ, జడ్పీటీసీ ఉష గౌడ్, ఎంపీపీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు స్వల్ప అస్వస్థత

జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా అస్వస్థతకు గురి కావడంతో ఆర్అండ్‌బీ గెస్ట్‌లో విశ్రాంతి తీసుకున్నారు. కొద్ది సేపటి తర్వాత మళ్లీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌తో పాటు నాయకులు రాజనర్సు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేశ్ నాయక్, మాలోత్ నౌసిల్లల్ నాయక్, కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. తాడ్వాయి నుంచి ఎల్లారెడ్డికి వెళ్తుండగా.. మంత్రి కాన్వాయ్‌ను కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు చెదరగొట్టారు.

రహదారి మరమ్మతులు పట్టవా..?

- ప్రమాదకరంగా ఖమ్మం-బోనకల్ రోడ్డు
- 18 మంది ప్రాణం పోయినా పట్టని మంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మెన్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని
- రోడ్డు కోసం పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ- చింతకాని

ఖమ్మం-బోనకల్ రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి జనం ప్రాణం కోల్పోతున్నా జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు బాధ్యత లేకుండా పోయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. అధ్వానంగా ఉన్న ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారి మరమ్మతుల చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి నుంచి నాగులవంచ వరకు చేపట్టిన పాదయాత్రను పోతినేని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం- బోనకల్ ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే రహదారులను విస్మరించి కార్పొరేట్లకు చెందిన గ్రీన్‌ఫీల్డ్ రహదారుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. మంత్రి పువ్వాడ కేవలం ఖమ్మం నియోజకవర్గం మంత్రి కాదని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ రోడ్డు మార్గంలో తిరుగుతున్న ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తన నియోజకవర్గంలో రోడ్ల సమస్య పరిష్కరించకుండా రాష్ట్ర సమస్యల కోసం పాదయాత్ర చేస్తున్నానని చెప్పటం సిగ్గుచేటన్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటున్న జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్‌రాజు కనీసం ఈ రోడ్డు మరమ్మతులపై నోరు మెదపకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఆరు నెలల వ్యవధిలో 18 మంది మృతిచెందడంతోపాటు చాలా మంది గాయపడ్డారని, అయినా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మధిర నియోజకవర్గ కన్వీనర్ పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణం కోల్పోతున్నా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని, ఖమ్మం-బోనకల్ రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకి రాములు, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి, నన్నక కృష్ణమూర్తి, దేశబోయిన ఉపేందర్, రాచబంటి రాము, లింగం కోటేశ్వరరావు, కాటబత్తిని వీరబాబు, కూచిపూడి బుచ్చిబాబు, మద్దిన్ని బసవయ్య, పులి యజ్ఞ నారాయణ, వాక సీతారామిరెడ్డి, పంగా గోపయ్య, కిరణ్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పహాణీల దందా

పైసలిస్తేనే పాత రికార్డులు

- దోచుకుంటున్న రెవెన్యూ సిబ్బంది
- రియల్ ఎస్టేట్ వ్యాపారంతో...పాత రికార్డులకు డిమాండ్
- ఇదీ రెవెన్యూ శాఖ బాగోతం
- పట్టించుకోని సర్కార్ ఆందోళనలో ప్రజలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నా ప్లాట్‌కు సంబంధించిన పాత పహాణీల కోసం రెండు నెలలుగా తిరుగుతున్నా..డబ్బులు కూడా ఇచ్చాను. అయినా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప రికార్డులు ఇవ్వడంలేదు' అని కోహెడకు చెందిన ఓ వ్యక్తి ఆందోళన వ్యక్తంచేశాడు.

'ఇంటి లోను గురించి బ్యాంకుకుపోతే పాత పహాణీలు కావాలని అడిగారు. 30ఏండ్లకు సంబంధించిన పాత రికార్డులు కావాలని తహసీల్దార్ కార్యాలయానికెళితే ఛలాన్ కట్టాలని చెప్పారు తప్ప ఎంత? ఎవరికి? ఏ లెక్కన కట్టాలనే విషయం స్పష్టంగా చెప్పలేదు. చివరకు ఛలాన్‌కు సంబంధించిన డబ్బులను ఫోన్‌పే చేయించుకుని రెండు నెలల తర్వాత పాత పహాణీలు ఇచ్చారు. డబ్బులు ఇస్తానని చెప్పిన తర్వాతనే రికార్డులు ఇచ్చారు' అని ఓ కేంద్రప్రభుత్వ ఉద్యోగి ఆవేదన వ్యక్తంచేశాడు. ఇది ఈ ఇద్దరి పరిస్థితి మాత్రమే కాదు. రాష్ట్రంలో ఎంతో మంది బాధితులు ఇలా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్న మండలాల్లో ఈ పహాణీల దందా ఎక్కువగా నడుస్తున్నదని పలువురు చెబుతున్నారు.

ప్రతిదానికీ

రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లో ఎక్కడ చూసినా వెంచర్లే కనిపిస్తు న్నాయి. గ్రామాల్లోనూ ఇల్లు కట్టుకోవ డానికి ప్లాట్ కొనే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో పాత రికార్డుల్లో ముఖ్యంగా పహాణీలకు భారీగా డిమాండ్ పెరిగింది. ప్లాట్ కొన్నా, అమ్మినా, వ్యవసాయ భూములు కొన్నా, అమ్మినా, ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు రుణం కోసం వెళ్లినా, ఇంటిని తాకట్టు పెట్టినా, ఇలా అన్నింటిలో పహాణీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దీనిని అవకాశంగా తీసుకుని రెవెన్యూ అధికారులు, సిబ్బంది సొమ్ముచేసుకుంటున్నారు. అందినకాడికి దండుకుంటున్నారు.

రికార్డుల్లేవు...

వ్యవసాయ భూములకు సంబం ధించి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిల్లో రికార్డులు భద్రపరిచేవారు. ఇప్పుడు గ్రామాల్లో వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వం ఎత్తేసిన విషయం తెలిసిందే. రికార్డులన్నీ మండల కార్యాలయంలోనే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు 2011 నుంచి భూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. అయితే 1954 నుంచి 2011 సంబంధించిన భూముల రికార్డులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని అధికారులు చెబుతున్నారు. అంతేకాదు ఇచ్చింది తీసుకెళ్లాలని బెదిరిస్తున్నారు. ఇక 2012 నుంచి భూరికార్డులు మ్యాన్యువల్‌గా దొరకడంలేదు. ఆన్‌లైన్‌లోనూ కనిపించడం లేదు. అధికారులను అడిగితే సమాధానం కూడా లేదు.

శివారుల్లోనే దందా

రాష్ట్రంలో 33 జిల్లాలు, 71 రెవెన్యూ డివిజన్‌లు, వీటిల్లో 613 మండలాలు ఉన్నాయి. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ శివారుప్రాంతాల్లోని రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతున్నది. వీటితోపాటు అన్ని పట్టణాల్లోనూ రియల్ వ్యాపారం నడుస్తున్నది. ఈ ప్రాంతాల్లో ప్రతిదానికీ పహాణీలను తప్పనిసరిగా అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ పహాణీల దందా విపరీతంగా సాగుతున్నదని బాధితులు చెబుతున్నారు. జాతీయ రహదారులకు దగ్గర ఉన్న ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేశామని చెబుతుంటే మరో పక్క పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తున్నది. వీఆర్ఓ, వీఆర్ఏ ఉద్యోగులను మార్చడం కాదని, వ్యవస్థల్లో ఉన్న లోపాలను సరిదిద్దాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కిందిస్థాయి సిబ్బందిని తీసేస్తే పైస్థాయి అధికారులు ఆ పనులను కొనసాగిస్తున్నారని, అవినీతి ఎక్కడా తగ్గడంలేదని, పౌరులకు మెరుగైన సేవలందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

నష్టం భారీగా ఉంటే.. కొందరికే సహాయమా..?

అందరినీ ఆదుకోవాలి.. పంట నష్టంపై ప్రకటన చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం డిమాండ్

- బాధితులకు రూ.13 లక్షల వస్తువులు పంపిణీ
- మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున సాయం



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వరదల్లో కొట్టుకుపోయి.. ఇల్లు కూలి.. సర్వస్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాల్లో సోమవారం రాష్ట్ర నాయకులు పర్యటించారు. 250 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా వరదలకు నష్టపోయిన వెయ్యి కుటుంబాలకు రూ. 13 లక్షల విలువైన వస్తువులు, దుస్తులు, వంట సామాగ్రి పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మృతిచెందిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5000 అందజేశారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో గత నెల 26న కురిసిన భారీ వర్షాలకు మూడు మండలాలు 16 గ్రామాల్లో భారీ నష్టం జరిగిందన్నారు.

కొండాయి గ్రామంలో 9 మంది, ప్రాజెక్ట్ నగరంలో ముగ్గురు, జంపన్న వాగులో మరో ఇద్దరు చనిపోయినట్టు చెప్పారు. కొండాయిలో వరద బీభత్సానికి పూర్తిగా నష్టపోయిన కుటుంబాలను ఐటీడీఏ అధికారులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో పునరావాసాలకు తరలించి.. చేతులు దులుపుకున్నారని చెప్పారు. కొండాయి, మల్యాల గ్రామల్లో 200 కుటుంబాలకు నష్టం జరిగితే కేవలం 55కుటుంబాలకు రూ.10,000 చొప్పున ఇచ్చి మిగతా కుటుంబాలను వదిలేయడం మంత్రి సత్యవతి విజ్ఞతకే వదిలేస్తున్నట్టు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇండ్లకు ఇంటికి రూ.25వేల చొప్పున పరిహారం ఇస్తామని చెప్పిన మంత్రికి 55 కుటుంబాలు మాత్రమే కనిపించాయా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని మళ్లీ జంపన్న వాగు పెరుగుతుందని అన్నారు.

అలాంటి సమయాల్లో బోటు సౌకర్యం తీసేయడం సరికాదన్నారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యాలకు గురైతే వైద్యానికి వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతాయని, వెంటనే బోటు సౌకర్యం కల్పించాలని కోరారు. పూర్తిగా ముంపునకు గురైన కొండాయి, మల్యాల గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పక్కా ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని కోరారు.

జిల్లాలో వేలాది ఎకరాలు పంట నష్టం జరిగితే ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.50వేలు భూమి చదును చేసుకోవడం కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొండాయి బ్రిడ్జిని వెంటనే నిర్మించాలన్నారు. లేదంటే భవిష్యత్తులో కొండాయి, మల్యాల గ్రామాల ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి ఎండి దావూద్, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, కొండాయి సర్పంచి కాక వెంకటేశ్వర్లు, నాయకులు యాకూబ్, జీవన్, అరుణ్, బట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత

హామీలను అమలు చేయాలంటూ ముట్టడికి యత్నించిన కాంగ్రెస్

- నాయకుల ముందస్తు అరెస్ట్
- ముఖ్య నాయకుల గృహనిర్బంధం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. ఉదయమే పోలీసులు నాయకులను ముందస్తుగా ఇండ్ల వద్దనే నిర్బంధించారు. మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ముఖ్య నాయకులను గృహనిర్బంధంలో ఉంచారు.

పోలీసుల నిర్బంధం నుంచి కొందరు కాంగ్రెస్ శ్రేణులు తప్పించుకొని రోడ్ల మీదికి వచ్చారు. పోలీసులు వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం సర్కిల్‌లో భారీరీకేడ్లను ఏర్పాటు చేశారు. ఇంతేజార్‌గంజ్ సీఐ శ్రీనివాస్, మెట్టువాడ సీఐ ఎన్ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి మున్సిపల్ కార్పొరేషన్ వైపు ఎవరినీ అనుమతించలేదు. మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడికి అనుమతి లేని కారణంగా గుంపులుగా ఎవరూ ఆందోళన చేయొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గల కాంగ్రెస్ శ్రేణులు వరంగల్ ఎంజీఎం, రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ బారీకేడ్లను దాటుకొని మున్సిపల్ కార్పొరేషన్ వైపు వెళ్లే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న ఏసీపీ బోనాల కిషన్, కాజీపేట ఏసీపీ డేవిడ్‌తో కలిసి సీఐలు కాంగ్రెస్ శ్రేణులను అడ్డగించారు. దీంతో ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో స్వల్ప తోపులాట, వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా ఆందోళన చేయడానికి వస్తే అడ్డగించారని, ఇది దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించి మామనూరు పోలిస్ ట్రెయినింగ్ కళాశాలకు తరలించారు.

అలాగే, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడికి బయలుదేరిన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాజీ ఎస్పీ నాగరాజు బల్దియా కార్యాలయంలోకి ప్రవేశించేందుకు యత్నించగా పోలీసులు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్‌కు తరలించారు. వరంగల్ మున్సిపల్‌నగర్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలతో ముంపునకు గురైన ప్రజలను తక్షణమే ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామునే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పర్వతగిరి మండలంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావును హౌస్ అరెస్టు చేశారు. ఖానాపురం, వేలేరు మండల కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు.

నిరుద్యోగ యువకుని ఆత్మహత్య



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఉద్యోగం రాదనే మనస్తాపంతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ రూరల్ మండలం హచ్యుతాండ గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తల తండాలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గుగులోత్ యాకోబు-బుజ్జిల కుమారుడు రాజకుమార్ (26) ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. రాజకుమార్ మండల పరిధిలోని శారద స్కూల్లో పదో తరగతిలో 10/10, ఇంటర్‌లో 989 మార్కులు, బీటెక్ సివిల్ ఇంజినీర్‌లో 85% సాధించాడు. 2020 నుంచి ఫ్రెండ్స్‌తో ఉంటూ ఏఈఈ, గ్రూప్-2 మరియు 4కు ప్రిపేర్ అయ్యాడు. ఏఈఈ పేపర్ లీకేజ్ కావడం, గ్రూప్-2 పరీక్ష వాయిదా పడటంతో ఆందోళనకు గురయ్యాడు. ఇన్ని సంవత్సరాలు ప్రిపేర్ అయినా ఉద్యోగం వస్తుందోరాదోనని ఆందోళనకు గురయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. తమ కొడుకు మృతికి ప్రభుత్వమే కారణమని తండ్రి యాకోబు ఆవేదన వ్యక్తం చేశాడు.

కార్డియాక్ రిహాబ్‌తో కోలుకున్న గుండె రోగులు

ఇండిపెండెన్స్ డే రన్‌లో పరుగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో గుండె సంబంధిత జబ్బులు వచ్చాయంటే ఒక మూలన పడి ఉండమనేవారు. గతంలోనే కాదు... ఇప్పటికీ అవగాహనా రాహిత్యంతో అదే పని చేస్తున్నారు. కానీ, కొంత మంది గుండె సంబంధిత బాధితులు, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు సైతం ఇతరుల మాదిరిగా పరుగులు పెడుతుండటం గమనార్హం. ఇదెలా సాధ్యమైంది? కార్డియాక్ రిహాబ్ వారి జీవితాల్లో కొత్త వెలుగు తెస్తున్నది. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో కన్సల్టెంట్ కార్డియాక్ రిహాబ్ ఫిజిషియన్ డాక్టర్ మురళీధర్ బాబీ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ డే రన్ నిర్వహించారు.

వినూత్నమైన, ఆధునాతనమైన కార్డియాక్ రిహాబ్ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పెరిగిన తమ గుండె సామర్థ్యాన్ని ప్రదర్శించేలా పరుగులు తీశారు.



దీంతో ప్రజల్లో కార్డియాక్ రిహాబ్ పనితీరు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. ఐదు, 10 కిలోమీటర్ల పరుగులో పాల్గొని చూసే వారి కనులకు ఆశ్చర్యం కలిగించారు.

కోలుకోవడమే కాదు... మళ్లీ సాధారణ జీవితం



కార్డియాక్ రిహాబ్‌తో కేవలం కోలుకోవడమే కాకుండా గుండె రోగానికి గురి కాకముందు ఉన్నట్టు సాధారణ జీవితం గడుపగలుగుతున్నారని డాక్టర్ మురళీధర్ బాబీ తెలిపారు. ఇది జీవితాలను మారుస్తున్న విప్లవాత్మక కార్యక్రమమని తెలిపారు. గుండె బలం పెరగడంతో క్రీడలు, మారథాన్‌లో పాల్గొంటున్నారు. మధుమేహం, హైపర్ టెన్షన్, బీపీ తదితర రోగాలను నివారిస్తుందన్నారు. గుండె సమస్యలకు కారణమవుతున్న జన్యులోపాలు సరికావడం, ఆందోళన, డిప్రెషన్ నివారించబడంతో పాటు గుండె పోటుకు గురి కాకుండా కాపాడుతున్నదని తెలిపారు

- డాక్టర్ మురళీధర్ బాబీ



ఏకపక్షం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తన ఏకరూప-కార్పొరేట్ ఎజెండాకు మరింత పదును పెట్టి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మంటకలిపింది. పార్లమెంట్ సమావేశాలు జులై 20న ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. జనాన్ని భక్షించే, అవస్థలపాల్జేసే, ఇంకా ఇంకా సహజ వనరుల దోపిడీకి ఆస్కారం కలిగించే బిల్లులను ఆమోదింపజేసుకుకోడానికి, ప్రతిపాదించడానికి పార్లమెంట్‌ను మోడీ ప్రభుత్వం ఒక సాధనంగా వాడుకుంది. ఏడెమిది మాసాల్లో సార్వత్రిక ఎన్నికలుండగా ఇప్పుడూ ప్రజల కంటే మతతత్వ-కార్పొరేట్ కార్యాచరణకే నడుంకట్టింది. ఇదే తన అసలు సిసలైన ఎజెండా అని అరమరికలు లేకుండా స్పష్టం చేసింది. ఎగువ, దిగువ సభలు కలిపి 21 బిల్లులు ఈ సమావేశాల్లో ఆమోదం పొందాయి. చట్టరూపం దాల్చిన వాటిలో అత్యంత దుర్మార్గమైనవి అటవీ (సంరక్షణ) చట్టం, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం. ప్రజలతో పర్యావరణంతో సంబంధం లేకుండా ప్రయివేటు పెట్టుబడిదారులు జాతీయ వనరులను దోచుకోడానికి, అడవులపై ఆధారపడ్డ ఆదివాసీల, ఇతర పేదల భూములు లాక్కోడానికి ఈ చట్టాలు బాగా ఉపకరిస్తాయి.

1980 నాటి అటవీ చట్టం ప్రధానోద్దేశం నిర్లక్ష్యపూరిత దోపిడీ నుంచి అడవులను రక్షించడం. 2006లో తెచ్చిన అటవీ హక్కుల చట్టంలో గిరిజనులు, ఇతర సంప్రదాయ అటవీ వాసులకు భూములపై హక్కులు కల్పించేందుకు కొన్ని మినహాయింపులు ఇచ్చారు. ప్రస్తుత చట్టంలో రోడ్లు, మౌలిక సదుపాయాల, వంటి వాటికి అటవీ భూములను స్వేచ్ఛగా తీసుకొనే వెసులుబాటు కల్పించారు. పర్యావరణానికి హాని తలపెట్టి నిరంతర మైనింగ్‌ల ద్వారా వనరులను దోచుకోడానికి వీలుగా సవరణలు చేశారు. బిల్లుల ఆమోదానికి ఏ విధంగా బుల్డోజ్ చేశారంటే కనీసం అటవీ, పర్యావరణ అంశాలపై పరిశీలనకు ఉన్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి బిల్లులపై కనీస సమాచారం ఇవ్వకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని కమిటీ ఛైర్మన్ జైరాంరమేష్ చెప్పారు. తాను ఛైర్మన్ పదవిలో ఉండనని ప్రకటించారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ నిబంధనలను, సంప్రదాయాలను తుంగలో తొక్కుతోందనడానికి ఈ దృష్టాంతం తిరుగులేని ఉదాహరణ. ఢిల్లీ ప్రభుత్వ పాలనపై కేంద్ర పెత్తనానికి ఉద్దేశించిన ఢిల్లీ సర్వీస్ బిల్లు సమాఖ్య వ్యవస్థపై మోడీ సర్కారు చేసిన దాడి. డేటా ప్రొటెక్షన్ బిల్లు పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుంది. మల్టీ కోపరేటివ్ సొసైటీల బిల్లు రాష్ట్రాల పరిధిలోని సహకార వ్యవస్థపై కేంద్రం పెత్తనం చేయడానికి ఉద్దేశించినది. బిల్లుల్లో చాలా మట్టుకు మూజువాణి ఓటుతో అమోదం పొందాయి. అంతా ఏకపక్షం.

మోడీ సర్కారు తీసుకొచ్చిన మరో దుర్మార్గమైన బిల్లు కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్, సభ్యుల నియామకాలకు సంబంధించినది. పార్లమెంట్ చట్టం చేసే వరకు ఎంపిక కమిటీలో ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ (సిజెఐ) ఉండాలని రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. బిల్లులో ఎంపిక కమిటీ నుంచి సిజెఐని ప్రభుత్వం తొలగించింది. కమిటీలో ప్రధాని నామినేట్ చేసిన కేబినెట్ మినిస్టర్‌ను చేర్చింది. ఇసిపై పెత్తనానికే ఈ బిల్లు. అంతేకాదు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానే మూడు కొత్త కోడ్‌లు, సిఆర్‌పిసి పేరును భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం, ఐపిసి పేరును భారతీయ న్యాయ సంహితగా మార్పు, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పేరును భారతీయ సాక్ష్యాధారాల చట్టంగా మార్చేందుకు చివరి రోజు మూడు బిల్లులు తీసుకొచ్చింది.. రాజద్రోహం అనే పదాన్ని తీసేసి అంతకంటే క్రూరమైన నిబంధనలను జోడించింది. చట్టాలకు హిందీపేర్లు పెట్టడం ఏకరూప సిద్ధాంత అమలులో భాగం. ఆ ముసుగులో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే, అణచివేతను పెంచే చట్టాలు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తుంది. రాజ్యసభలో ఆప్ ఎంపి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత సస్పెన్షన్ బీజేపీ అసహనానికి నిదర్శనం. మణిపూర్‌పై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ బిల్లుపై, ఇంకా ఇతర అంశాలపై ప్రతిపక్ష 'ఇండియా' మోడీ ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పోయించడం కొత్త పరిణామం. బీజేపీ ఓటమే లక్ష్యంగా 'ఇండియా' కార్యాచరణ బలోపేతం కావాలి. ఇదే ప్రజల ఆకాంక్ష.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్నమేరకు సాధించిన విజయాలు తక్కువేమీ కాదు. బూర్జువా భూస్వామ్య రాజ్యాంగం పరిధిలో కూడా పరిమిత ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసి చూపించాయి. మూడు రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలు విద్య, వైద్యం, భూమి, ప్రజాపంపిణీ వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తేగలిగాయి. మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు భద్రత కల్పించగలిగాయి. ప్రజాస్వామ్య, లౌకిక విలువలు కాపాడగలిగాయి. దేశంలో తొలి గిరిజన స్వయంపాలక సంస్థను సాధించుకున్నది త్రిపురలోనే.

ఆర్‌ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో నడుచుకుంటున్న బీజేపీ నేతలు, ప్రస్తుత కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య, లౌకిక పునాదుల మీద దాడి ఉధృతం చేసారు. మత ప్రాతిపదికన పాలనను వ్యతిరేకించిన సర్దార్ పటేల్‌ను, మతఘర్షణలకు కారణమైన ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన ఆయనను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. రాముడిని ఉపయోగించుకుని ఉండకపోతే తాను ఢిల్లీలో గెలిచేవాడినే కాదని అద్వానీ ఒప్పుకున్నారు. గుడి ఉద్యమం రాజకీయపరమైందే తప్ప మతానికి సంబంధంలేదని సుష్మా స్వరాజ్ అంగీకరించారు. గాంధీ జాతిపిత కాదని అద్వానీ అన్నారు.

స్వతంత్ర భారతం - సవాళ్లు


ఎస్. వీరయ్య

స్వతంత్ర భారతావనికి 76ఏండ్లు నిండాయి. స్వతంత్ర దినోత్సవమనే పేరే తప్ప ఉత్సాహం లేదు. మండుతున్న మణిపూర్‌లో నడిబజారులో వస్త్రాపహరణానికి బలవుతున్నది మహిళ. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, మహిళల మీద లైంగిక దాడులు, కులదురహంకార దాడులకు హద్దుల్లేవు. వీటిని పరిష్కరించవల్సిన పాలకులే, ప్రజల దృష్టిని మరలించి మణిపూర్, హర్యానా వంటి రాష్ట్రాలలో మంటలు సృష్టించారు. ఉమ్మడి పౌరస్మృతి ముందుకు తెచ్చారు. రాజ్యాంగ విలువలనే ఖాతరు చేయని పాలకులు! ఎందుకీ దుస్థితి ఏర్పడింది. దీనికి పరిష్కారం ఏమిటి?

స్వతంత్ర భారతదేశ స్వభావం గురించిన చర్చ ఈనాటిది కాదు. వైవిధ్యభరితమైన సంస్కృతులు, సంప్రదాయాల సమాహారమే భారతదేశమన్న మౌలిక విషయాన్ని జాతీయోద్యమ స్రవంతి గుర్తించింది. దానికి భరోసా ఇచ్చే ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యంగా ఉండాలని నిర్ణయించింది. అంతటితో ఆగకూడదని కమ్యూనిస్టు ఉద్యమం

స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనిర్వచనీయం. బ్రిటిష్ ఇండియాలో జాతీయోద్యమం లోనూ, సంస్థానాలలో జమీందారీ విధానానికీ, రాచరికానికీ వ్యతిరేకంగా పోరాడిన త్యాగధనులు. భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలకు హాజరైన ప్రతినిధులందరూ స్వాతంత్ర్య సమరయోధులే! 407మంది ప్రతినిధుల జైలు జీవితమంతా కలిపితే 1344 సంవత్సరాలు. సగటున ఒక్కొక్కరు మూడేండ్లు జైలులో గడిపారు. ఈ దేశంలో ఏ పార్టీకి ఈ చరిత్ర ఉన్నది?

భావించింది. ప్రజలకు నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలన్నది. అది జరగనప్పుడు ప్రజల అసంతృప్తిని మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులు వినియోగించుకుంటాయని హెచ్చరించింది. మత ప్రాతిపదికన పాలన సాగించాలన్నది మూడవ వాదన. దీనికి సైద్ధాంతిక పునాదినిచ్చినవాడు వినాయక్ దామోదర్ సావర్కర్. 'హిందూత్వ' పేరుతో 1923లో ఆయన ప్రచురించిన పత్రమే ప్రాతిపదిక. 'హిందూత్వ' ఒక రాజకీయ నినాదం మాత్రమేనని స్వయంగా సావర్కరే చెప్పారు. సావర్కర్ ఇంతటితో ఆగలేదు. మత ప్రాతిపదికన ద్విజాతి సిద్ధాంతం ప్రకటించారు. ఈ నినాదాన్ని మహ్మద్ అలీ జిన్నా అందుకున్నారు. ముస్లింలు మెజారిటీగా ఉన్న ప్రాంతాన్ని పాకిస్థాన్‌గా ప్రకటించాలన్నారు. బ్రిటిష్ పాలననుంచి స్వాతంత్ర్యం పొందుతూ ఇండియా, పాకిస్థాన్‌లు ఏర్పడ్డాయి. వెనుకబడిన ఛాందసవాదం, నియంతృత్వం ప్రాతిపదికన పాకిస్థాన్ పాలన సాగింది. ఇందుకు భిన్నంగా, ఒకడుగు ముందుకేసి, అభివృద్ధి కరమైన ఆలోచనలతో, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యంగా భారతదేశం ప్రకటించుకున్నది. మతోన్మాదులకు ఇది గిట్టలేదు. ఆగ్రహంతో గాంధీజీని పొట్టన పెట్టుకున్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అనిర్వచనీయం. బ్రిటిష్ ఇండియాలో జాతీయోద్యమం లోనూ, సంస్థానాలలో జమీందారీ విధానానికీ, రాచరికానికీ వ్యతిరేకంగా పోరాడిన త్యాగధనులు. భారత కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభలకు హాజరైన ప్రతినిధులందరూ స్వాతంత్ర్య సమరయోధులే! 407మంది ప్రతినిధుల జైలు జీవితమంతా కలిపితే 1344 సంవత్సరాలు. సగటున ఒక్కొక్కరు మూడేండ్లు జైలులో గడిపారు. ఈ దేశంలో ఏ పార్టీకి ఈ చరిత్ర ఉన్నది? ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త సావర్కర్, జైలునుంచి విడుదల చేస్తే, బ్రిటిష్ వారి సేవలో కాలం గడుపుతానని మోకరిల్లి బయటపడినవారే కదా! ఎమర్జెన్సీ కాలంలో బాలాసాహెబ్ దేవరస్ చేసిన పనేమిటి? తాను జైలులో ఉండేకంటే, బయట ఉంటేనే "మీకు ఉపయోగకరం" అని ఇందిరాగాంధీతో రాయబారాలు నడిపి బయటపడ్డారు కదా!

కులమతాలకతీతంగా సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భవిష్యత్తు భారత దేశానికి మార్గదర్శి అయ్యింది. పోరాడిన కష్టజీవులకు మతం ఆటంకం కాలేదు. ఆ పోరాట ఫలితమే హైదరాబాద్ రాజ్యం స్వతంత్ర భారత దేశంలో విలీనం. బెంగాల్ ప్రాంతంలో తెభాగ రైతాంగ పోరాటం మరో మైలురాయి. పోలీసు కాల్పులకు హిందూ, ముస్లిం, ఆదివాసీ రైతులు నేలకొరిగారు. ఎర్రజెండా వెలుగులో రైతాంగ పోరాటం ఉధృతంగా సాగుతున్న నావోఖాలి, తిప్పెర జిల్లాలను, చుట్టూ జరుగుతున్న మతకొట్లాటలు తాకలేకపోయాయి. అప్పటిదాకా మతంపేరుతో పరస్పర దాడులకు పాల్పడ్డ బీహార్ పేద రైతాంగం, ఎర్రజెండా ప్రవేశంతో ఏకమై, భూస్వాములమీద తిరుగుబాటు చేసారు. పున్నప్ర, వాయలార్‌లో కూడా హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన పేదలంతా ఎర్రజెండా ఆయుధంగానే రాచరికాన్ని ప్రతిఘటించారు. అస్సాం, సుర్మా లోయ ప్రాంతాలలో రైతాంగ పోరాటం కూడా మరువలేనిది. కౌలురైతులు, కుటుంబం అంతా భూస్వాములకు చాకిరీ చేస్తున్న హిందూ, ముస్లిం నాన్కార్లు సాగించిన తిరుగుబాటు. ఇదీ అరుణ పతాకం నీడలోనే. షేక్ అబ్దుల్లా నాయకత్వంలో జమీందారీ, రాచరిక వ్యవస్థల మీద తిరుగుబాటు చేసిన రైతాంగం కాశ్మీరీ ముస్లింలు. పాకిస్థాన్‌ను ఆనుకుని ఉన్నప్పటికీ, ముస్లిం ఛాందసవాదాన్ని తిరస్కరించి, వీరంతా లౌకిక భారతదేశంలో విలీనం కావడానికి మార్గం చూపింది ఈ పోరాటమే! బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, సంస్థానాలలో సాగిన భూస్వామ్య, రాచరిక వ్యతిరేక పోరాటాల ఫలితమే నేటి భారత జాతీయ భావన. సకల సంస్కృతుల సమైక్య జీవనధార. అదే నేటి భారతదేశానికి పునాది. వైవిధ్యాన్ని నిరాకరించటమంటే విచ్ఛిన్నానికి బాటలు వేయడమే.

మతభావాల కతీతంగా సాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో మతోన్మాద చిచ్చు రగిల్చింది ఆర్ఎస్ఎస్. ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమకాలంలో తెల్లదొరలముందు సాగిలపడింది. లాలా లజపతిరాయ్ మతరాజ్యమన్న భావననే తిరస్కరించారు. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన బాలగంగాధర తిలక్ ప్రజలను కదిలించేందుకు పండుగలను వినియోగించుకున్నారే తప్ప హిందూ రాజ్యమన్న భావనకు లోనుకాలేదు. స్వాతంత్ర్యోద్యమ నేత శ్రీనివాస అయ్యంగార్ మతతత్వం జాతీయతకు విరుద్ధం అన్నారు. స్వరాజ్యానికి అడ్డుకట్ట అన్నారు. బ్రిటిష్ పాలకుల చేతిలో ఉన్న ఇండియన్ ఆర్మీలో చేరవద్దని ముస్లింలీగ్ తీర్మానించింది. ఇందుకు భిన్నంగా యువత ఆర్మీలో చేరాలని ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చింది. 1922లో సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ ఉపసంహరించినపుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం కొనసాగించాలని ముస్లింలీగ్ కోరింది. 1920లో మొట్టమొదట కమ్యూనిస్టులు సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదమిచ్చారు. 1922లో ఖిలాఫత్ ఉద్యమం కూడా సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుతూ తీర్మానం చేసింది. సావర్కర్ ప్రకటించిన హిందూత్వ ద్విజాతి సిద్ధాంతంతోనే ఒకవైపు హిందూ మతోన్మాదం, మరోవైపు ముస్లిం మతోన్మాదం



మొదలైంది. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనవద్దనీ, తమ యవ్వన జీవితాన్ని వృధా చేసుకోవద్దనీ యువతకు గోల్వాల్కర్ బహిరంగంగానే పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1939లో కాంగ్రెసు పాలనాధికారులు రాజీనామా చేసిన సమయంలో సావర్కర్ మాత్రం వైస్‌రాయ్‌ని కలిసి మద్దతు తెలిపారు.

ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో నడుచుకుంటున్న బీజేపీ నేతలు, ప్రస్తుత కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య లౌకిక పునాదుల మీద దాడి ఉధృతం చేసారు. మత ప్రాతిపదికన పాలనను వ్యతిరేకించిన సర్దార్ పటేల్‌ను, మతఘర్షణలకు కారణమైన ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిన ఆయనను హిందువుల ప్రతినిధిగా చిత్రీకరిస్తున్నారు. రాముడిని ఉపయోగించుకుని ఉండకపోతే తాను ఢిల్లీలో గెలిచేవాడినే కాదని అద్వానీ ఒప్పుకున్నారు. గుడి ఉద్యమం రాజకీయపరమైందే తప్ప మతానికి సంబంధంలేదని సుష్మా స్వరాజ్ అంగీకరించారు. గాంధీ జాతిపిత కాదని అద్వానీ అన్నారు. గాడ్సే దేశభక్తుడని సాక్షి మహరాజ్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో ఈ మతోన్మాదుల ఆటలు సాగలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం వైపు అడుగులు వేయకపోవటం, సుదీర్ఘకాలం సాగిన కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను మతోన్మాదులు వాడుకోగలిగారు.

ఒకవైపు బ్రిటిష్ వ్యతిరేక పోరాటం, మరోవైపు పెట్టుబడిదారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం మాత్రమే మత కొట్లాటలను అధిగమించగలదనీ, కార్మిక కర్షక ఐక్యత సాధించే మార్గమనీ కమ్యూనిస్టు పార్టీ భావించింది. జాతీయోద్యమ కాలమంతా ఆ దిశలోనే పయనించింది. ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతంలో మతోన్మాదం బలపడుతోందని 1953 నాటికే కమ్యూనిస్టు పార్టీ గుర్తించింది.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతాలలోనే, లేదా బలహీనపడిన తర్వాతనే మతోన్మాదం పుంజుకున్నది. తెలంగాణలో సైతం వామపక్ష ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతాల్లోనే మతకొట్లాటలు ప్రారంభమైనాయి. రైతాంగ పోరాటం విస్తరించని ప్రాంతాలలోనే (ఇప్పుడవి మహారాష్ట్ర, కర్నాటకలో ఉన్నాయి) మతోన్మాదం బలపడింది. 1970 మార్చి 2న బొంబాయి నగరంలో మతోన్మాదులు మత కొట్లాటలు రగిల్చారు. మార్చి 4న వేలాదిగా వ్యవసాయ కార్మికులు ఎర్రజెండాలతో బొంబాయి నగరంలో కదం తొక్కారు. వర్గ పోరాట బాట చూపారు. వామపక్షం బలంగా ఉంటే ఏమి చేయగలదో కేరళ వామపక్ష ప్రభుత్వం చేసి చూపిస్తున్నది. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్నమేరకు సాధించిన విజయాలు తక్కువేమీ కాదు. బూర్జువా భూస్వామ్య రాజ్యాంగం పరిధిలో కూడా పరిమిత ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేసి చూపించాయి. మూడు రాష్ట్రాలలో వామపక్ష ప్రభుత్వాలు విద్య, వైద్యం, భూమి, ప్రజాపంపిణీ వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తేగలిగాయి. మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు భద్రత కల్పించగలిగాయి. ప్రజాస్వామ్య, లౌకిక విలువలు కాపాడగలిగాయి. దేశంలో తొలి గిరిజన స్వయంపాలక సంస్థను సాధించుకున్నది త్రిపురలోనే. నియంతృత్వ వ్యతిరేక పోరాటంలో, రాష్ట్రాల హక్కులూ, అధికారాల కోసం సాగిన ఉద్యమంలో వామపక్ష ప్రభుత్వాల పాత్ర చిన్నది కాదు. దేశంలో ఇంతకాలం ప్రభుత్వ రంగం, ప్రజాస్వామ్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు బతికున్నాయంటే అది ఎర్రజెండా పుణ్యమేనని ప్రజాస్వామ్యవాదులంతా అంగీకరిస్తారు.

ఇప్పుడు కూడా మతోన్మాద ప్రమాదాన్నుంచి దేశాన్ని రక్షించే కృషిలో కీలక పాత్ర ఎర్రజెండా ఉద్యమానిదే. అందుకే కన్నూర్‌లో జరిగిన సీపీఐ(ఎం) మహాసభల తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయటమే

ఒకవైపు బ్రిటిష్ వ్యతిరేక పోరాటం, మరోవైపు పెట్టుబడిదారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం మాత్రమే మత కొట్లాటలను అధిగమించగలదనీ, కార్మిక కర్షక ఐక్యత సాధించే మార్గమనీ కమ్యూనిస్టు పార్టీ భావించింది. జాతీయోద్యమ కాలమంతా ఆ దిశలోనే పయనించింది. ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతంలో మతోన్మాదం బలపడుతోందని 1953 నాటికే కమ్యూనిస్టు పార్టీ గుర్తించింది.

ప్రథమ కర్తవ్యంగా నిర్దేశించింది. జరిగిన నష్టానికి ఆందోళన చెందటం కాదు. కర్తవ్యం మీద దృష్టి సారించాలి. పార్లమెంటరీ, పార్లమెంటరీయేతర పోరాటాల సమన్వయలోపం పార్లమెంటరీ భ్రమలకు దారితీసింది. ఈ విషయాన్ని కూడా కన్నూర్ మహాసభ స్పష్టంగా గుర్తించింది. వామపక్ష పునాది చెదరటం శాశ్వతం కాదు. వెనక్కి లాగిన తర్వాతనే బాణం శరవేగంతో ముందుకు సాగుతుంది. లక్ష్యం ఛేదించాలన్న సంకల్పం కావాలి. 'సిద్ధాంత బలం' అనే ఆయుధం ఉండనే ఉన్నది. ■

ఈ దేశం ఎటుపోతోందో..?


ఆర్. రఘు

అది తెలుసుకోవడం అసాధ్యం కాదు. కానీ ప్రస్తుత పరిస్థితులలో చాలా కష్టం. కారణం గత పది సంవత్సరాలుగా అధికారం వెలగబెడుతున్న బీజేపీ సర్కార్ అబద్ధాలతో, అసత్యాలతో, ఉద్వేగాలతో, విద్వేషాలతో తప్పుడు సమాచారంతో దేశాన్ని మొరటుగా వందల సంవత్సరాల వెనక్కి నడిపిస్తున్నది. స్వాతంత్ర్య ఉద్యమం వెలికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి, స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న (అందులో అనేక లోపాలున్నప్పటికీ) ప్రయత్నాలు అన్నింటిని అడ్డం కొట్టి దేశాన్ని పచ్చి మితవాద ఫాసిస్టు తరహా పరిష్కారాల వైపు లాగేస్తున్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, దానికి ప్రాణవాయువు అందించే లౌకికతత్వం, జవసత్వాల నిచ్చే సామాజిక న్యాయంపై ఈ మనువాదులు ముప్పేట దాడికి దిగారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి, భారత రాజ్యాంగం రూపొందించిన ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని హిందుత్వ శక్తులు తొలిచేస్తున్నాయి.

అన్ని రంగాలలో అధోగతిలోకి...

60 సంవత్సరములు బీజేపీ యేతర బూర్జువా పార్టీల ప్రభుత్వాలు దేశానికి చేసిన నష్టానికి పదింతలు ఈ తొమ్మిదేండ్లలో బీజేపీ పాలన చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న ప్రతి క్షణం దేశానికి సమాజానికి నష్టం జరుగుతూనే ఉంటుంది. అయితే అత్యంత సమర్థవంతంగా తాము చేస్తున్న నష్టం ప్రజలు అర్థం చేసుకోకుండా ఉద్వేగాల మీద నడిపించడం, అందుకు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం దానికి తెలిసినంతగా మరే ఇతర పాలక పార్టీకి తెలియదు. అది ఒక ఫాసిస్టు కళ. అధికారంలోకి రాగానే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేశారు. దాని స్థానంలో నిటి ఆయోగ్‌ని కూర్చోబెట్టారు. జాతీయ గణాంకాల కమిషన్ (ఎన్ఎస్‌సి) రూపొందించిన గణాంకాలను తారుమారు చేస్తున్నదని ఆ సంస్థ చైర్మన్, ఇతర సభ్యులు 2019లో రాజీనామా చేశారు. ఈ సంస్థ క్రమానుగతంగా చేసే శ్రామికశక్తి సర్వే-2018ని నిరుద్యోగం పెరుగుతుందని చూపించినందుకు నిలిపివేశారు. తాజాగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ద్వారా ఆరోగ్య శాఖకి సమాచారం అందిస్తున్న ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ డైరెక్టర్‌గా ఉన్న కె.ఎస్. జేమ్స్‌ను పదవి నుండి తొలగించారు. కారణం ఆ సంస్థ 2019-21 మధ్య మోడీ ప్రభుత్వం బహిరంగ మలవిసర్జన జరిగే గ్రామాలు లేవని చేసిన ప్రకటనను తప్పుపడుతూ ఇప్పటికీ 19శాతం గ్రామాలకు మరుగుదొడ్ల సౌకర్యంలేదని ప్రకటించింది. అలాగే గ్రామీణ కుటుంబాలలో రక్తహీనత పెరిగిందని, 57శాతం కుటుంబాలకి ఎల్పీజి గ్యాస్ అందడం లేదని తేల్చి చెప్పింది. ఈ విధంగా ప్రభుత్వ ప్రచార బండారం వివిధ రూపాలలో ప్రజలకు తెలుస్తున్నది. తాజాగా నిటి ఆయోగ్ 29 రకాల ప్రపంచ సూచికలకి సమాచారం తెలియజేయాలని సంకల్పించింది. ఒకటి, రెండు మినహాయిస్తే అన్ని సూచికలలో భారతదేశ పరిస్థితి మోడీ తొమ్మిదేండ్లలో అధోగతిలో పయనిస్తున్నదని స్పష్టం కావడంతో ఖంగుతిన్నది. వాస్తవాల కన్నా ప్రతిష్ట పెంచుకోవడానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. అందుకు అనుగుణంగా గణాంకాలు తయారు చేసే కార్యక్రమాలు ప్రారంభించారు. దేశమంతా బీసీ జనగణన కోరుతుంటే అసలు పది సంవత్సరాలకు జరగాల్సిన జనగణన ప్రక్రియనే ఎత్తేశారు.

ఈ బండారమంతా బయట పెడుతూ ప్రముఖ రచయిత, ఆర్థిక రాజకీయ విశ్లేషకులు ఆకార్ పటేల్ తన 500 పేజీల గ్రంథం "ప్రైస్ ఆఫ్ ది మోడీ ఇయర్స్"లో 58 రకాల అంతర్జాతీయ సూచికలను తీసుకొని విశ్లేషించారు. ఇందులో మానవ అభివృద్ధి, మతపరమైన ఆంక్షలు, పౌర హక్కులు, శాంతిభద్రతలు, పత్రిక స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం, మేధావి వర్గంపై దాడులు, అణచివేతలు, బహుళత్వం, రాజకీయ సంస్కృతి, పాలనలో ప్రజల భాగస్వామ్యం, అవినీతి, నేరాలు, ఎన్నికల ప్రక్రియ వంటి అనేక అంశాలను పరిశీలించడం జరిగింది. అన్నింటిలోనూ ఈ తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలన దేశాన్ని దిగజారుస్తున్నదని తేలుతున్నది. ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కుల వంటి వాటిలో మన దేశం శ్రీలంక, పాకిస్థాన్‌ల కంటే వెనకబడటం చిన్న విషయం కాదు. అలాగే పేదరికం, ఆకలి, మహిళలలో రక్తహీనత, తలసరి ఆదాయం వంటి వాటిలో కూడా మనం అట్టడుగుకి చేరాము. డెమోక్రసీ ఇండెక్స్ భారతదేశాన్ని "విఫలమైన ప్రజాస్వామ్యం" (ఫ్లాఫ్ డెమోక్రసీ)గా వర్ణించింది. ఎందుకంటే 2015 నుండి భారత దేశంలో ప్రజాస్వామ్య విధానాలన్నీ తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాయి. మోడీ ప్రభుత్వంలో అన్ని రంగాలపైన మత జోక్యం పెరిగింది. ముస్లిం వ్యతిరేక భావాలు విస్తరిస్తున్నాయి. దీనితో భారతదేశం రాజకీయ రంగం పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆ సంస్థ పేర్కొన్నది. సివికాస్ డాట్ ఓఆర్జి అనే సంస్థ భారతదేశాన్ని "ప్రజల్ని అణిచివేసే దేశం"గా నిర్ణయించింది. కారణం భారతదేశంలో పౌర స్వేచ్ఛ తీవ్రంగా దెబ్బతింటున్నది. భావ ప్రకటన స్వేచ్ఛను దెబ్బతీస్తూ అనేక నిర్బంధ చట్టాలని మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్నదని ఆ సంస్థ ప్రకటించింది. అలాగే యాక్సెస్ నౌ ఓఆర్‌జీ అనే సంస్థ భారత దేశంలో ప్రజల నోరు నొక్కడానికి "ఇంటర్నెట్ బ్లాక్ చేయడం" ఒక విధానంగా మారింది అని చెప్పింది. కాశ్మీర్లో 17నెలలు, ఢిల్లీ రైతాంగ పోరాటంపై సంవత్సరం పాటు ఇంటర్నెట్ నిలిపివేయడం జరిగింది. 2014లో ఆరుసార్లు షట్‌డౌన్ జరిగితే 2020లో మోడీ ప్రభుత్వం 19సార్లు నిర్వహించింది. ఇప్పుడు మణిపూర్‌లో అదే జరుగుతున్నది. ప్రపంచ ఆకలి సూచికలో 2014లో 76 దేశాలకు గాను 55వ దేశంగా ఉన్న భారత్, మోడీ ప్రభుత్వం పుణ్యాన 107దేశాలలో 101వ స్థానానికి పడిపోయింది. మనం ఈ విషయంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ కన్నా వెనకబడి ఉండటం దుర్మార్గం. మరో సూచిక భారతదేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతున్నట్లు కనపడుతున్నా అక్కడ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కన్నా నియంతృత్వ ఎన్నికల విధానం నడుస్తున్నదని ప్రకటించింది. ఈ విధంగా అన్ని రంగాలలో మన దేశం మోడీ విధానాల వలన తీవ్రంగా దిగజారుతున్నా రకరకాల ఉద్వేగ భరిత అంశాల చుట్టూ, వేల కోట్ల రూపాయల ప్రచార ఆర్భాటంతో ప్రజల దృష్టిని మరలుస్తున్నది. గత ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నట్లు "మోడీ ప్రధానిగా ఈ దేశానికి ఓ పెద్ద విధ్వంసం" అన్నది నిరూపితం అవుతున్నది.



గుణపాఠాలు - కర్తవ్యాలు కావాలి

నేడు 77వ స్వాతంత్ర దినం. దీని వెనకాల గడచిన 77సంవత్సరముల స్వతంత్ర భారత చరిత్ర ఉంది. అంతకుముందు నడిచిన 200 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాట చరిత్ర ఉంది. ఓ లెక్క ప్రకారం 1857 ప్రథమ స్వతంత్ర సంగ్రామం నుండి 1947 ఆగస్టు 15 మధ్యలో 3కోట్ల 50లక్షల మంది స్వాతంత్ర్య పోరాటంలో మరణించారు. దేశ విభజన సందర్భంగా జరిగిన మతమారణకాండలో ఒక్క సంవత్సరంలోనే 10లక్షల మంది ఊచకోత కోయబడ్డారు. కోట్ల మంది భారతీయుల బలిదానం వృధా కాకూడదు. వారందరూ కోరుకున్నది, ఈ దేశంలో ఒక ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యం రావాలని. 1857 ప్రథమ స్వతంత్ర సంగ్రామం అణిచివేయబడిన తరువాత మూడు దశాబ్దాల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన ప్రజాతంత్ర రిపబ్లిక్ వైపు అడుగులు పడ్డాయి. మరో మూడు దశాబ్దాల తర్వాత సోషలిస్టు రిపబ్లిక్ స్థాపన ద్వారానే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఆ విధంగా భారతదేశం లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా రూపొందించడంలో సోషలిస్టు భావాలు, విధానాల ప్రభావం కూడా పెద్ద ఎత్తున పడింది. అందుకు రష్యాలో అత్యంత ఆదర్శవంతంగా నిర్మితమవుతున్న సోషలిస్టు వ్యవస్థ కూడా ఓ బలమైన కారణం.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రల ఫలితంగా వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన భారతదేశం 1947 ఆగస్టు 15తో రెండు ముక్కలైంది. పాకిస్థాన్ ముస్లిం మత రాజ్యంగా అవతరించింది. దానికి ప్రతిగా భారతదేశం హిందూ రాజ్యం కావాలని ఆర్ఎస్ఎస్ ఉబలాటపడింది. కానీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులే కాకుండా దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు, సంస్థలు, మేధావులు, నిజానికి అశేష ప్రజానీకం ఈ దేశం మతరాజ్యం కాకూడదని, ఇది ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, అప్పుడే ఆధునిక ప్రపంచంలో దేశం సముచిత స్థానం సంపాదించగలుగుతుందని, వేగంగా అభివృద్ధి చెందగలుగుతుందని బలంగా కోరుకున్నారు. తాత్కాలికంగా తమ వాదనకు బలం రాలేదని ఆర్ఎస్ఎస్ నక్కి కూర్చుంది. నంగి నంగిగా తాము రాజ్యాంగాన్ని అంగీకరించమని, జాతీయ పతాకాన్ని అంగీకరించమని, మనుస్మృతి ప్రస్తావన లేదు కాబట్టి రాజ్యాంగం మెజారిటీ మతస్తులైన హిందువులకు ఆమోదయోగ్యం కాదని ప్రకటించింది. ఇప్పుడు అనేక కారణాల రీత్యా బలం పుంజుకున్న ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఫాసిస్టు శక్తులు తాము 70ఏండ్ల క్రితం చెప్పిన మాటలను నిజం చేయబూనుకుంటున్నారు. ప్రముఖ చరిత్ర విశ్లేషకులు ప్రొఫెసర్ ఐజాజ్ అహ్మద్ చెప్పినట్లు "వీరు రాజకీయ వ్యవస్థని, రాజ్యాంగాన్ని, లోపల నుంచి తొలుచుకుంటూ వస్తున్నారు." అన్ని వైపుల నుండి రాజ్యాంగం పైన దాడి తీవ్రతరం చేశారు. అసలు రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా విధానాలు రూపొందిస్తున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతమార్పిడులపై చట్టాలు, ఆహార అలవాట్లపై చట్టాలు, విద్యారంగంలో, సిలబస్‌లో యదేచ్ఛగా మార్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో అమలులో ఉన్న అనేక చట్టాలని బహిరంగంగానే ఉల్లంఘిస్తున్నారు. ఉదాహరణకు బాబ్రీ మసీదు వివాదం తరువాత మరే ఇతర మత కట్టడాల జోలికి వెళ్లకూడదని చట్టం ఉన్నా కాశీలో "జ్ఞానవాపి" మసీదు విధ్వంసానికి పూనుకుంటున్నారు. యూఏపిఏ చట్టం, మనీ లాండరింగ్ చట్టం వంటి వాటిని ఉపయోగించి ఉద్యమకారుల, సామాజిక కార్యకర్తల, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు.

ఈ శక్తులను అంతం చేయాలి.

ఈరోజు మనం చూస్తున్న హిందుత్వ ఫాసిస్టు శక్తుల విజృంభణకు శాశ్వత పరిష్కారం జరిగితేనే మన దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. తరతరాలుగా మనదేశ అభివృద్ధికి ఆటంకంగా తయారైన ఈ మనువాద సంస్కృతి, కుల వ్యవస్థ, అది వెదజల్లుతున్న విషపూరిత భావజాలం శాశ్వతంగా అంతం కావాలి. అందుకు లౌకిక వాదులు, ప్రజాతంత్ర వాదులు, దేశభక్తియుత జనం, కర్నాటకలోలా పౌర సమాజం ఒక్కటి కావాలి. పోరుబాట పట్టాలి. ఎన్నికలలో బీజేపీని ఓడించినంత మాత్రాన హిందుత్వం నశించదు. దీనికి అన్ని పార్శ్వాలలో అది ముందుకు తీసుకువచ్చిన వాదనలనన్నింటిని ప్రజాక్షేత్రంలో ఓడించాలి. ఆర్ఎస్ఎస్ మూక దాడులు అరికట్టడానికి ప్రజా ప్రతిఘటన పెరగాలి. రచయితలు, కవులు, సామాజిక కార్యకర్తలు, మేధావుల పరిరక్షణకు, వారికి మద్దతుగా అశేష కార్మిక ప్రజానీకాన్ని, కార్మిక కర్షక జనాన్ని కదిలించాలి. లేకుంటే మన దేశాన్ని ఈ శక్తులు హిందూ తాలిబన్‌ల రాజ్యంగా మారుస్తాయి. వారి ప్రతి అడుగులోనూ ఇది నిరూపితం అవుతున్నది.

సెల్:9490098422



ఇది నా స్వాతంత్ర్యమే

అవును ఇది నా స్వాతంత్ర్యమే
బ్యాంకుల్లో అప్పులు కుప్పలు చేసి
ఐపీలతో ఆస్తులు పేరేసి చేరేసుకునే
పెద్దలకు "రైటాఫ్" సిత్రాల సత్కారాలతో
వందనం చేసే ఇది నా స్వాతంత్ర్యమే

కష్టాన్ని నమ్మి ఇచ్చే జీతం, కూలీతో
సంపద పెంచే జాతి ఫల వృక్షాలకు
జీతాల కోత, ధరల పెంపు, పన్ను మోత
విద్యుత్ షాక్ లతో కూల్చివేసే దేశం
అవునవును ఇదీ నా స్వాతంత్ర్యమే

సంపద, సంపన్నుల మెరుపులు ఎగరేసి
ఆకాశానికి నక్షత్రాలై ఎగిరే తీరు చూపి
అగ్ర రాజ్యాల పక్కన ఎదిగిన
రాజ్యంగా చూపడంపై సిగ్గెందుకూ
ఇది కూడా నా స్వాతంత్ర్యమే

కష్టజీవి నష్టజీవిగా భ్రష్టజీవిగా మిగిలినా
పేదరికంలో చీకిచితికే ఉరితాళ్ళతో ఉన్నా
జెండా తాళ్ళను పెనవేస్తూనే ఉన్నాడు
నేడు బోలో స్వాతంత్ర్య భారతికి జై అనాలిగా!
ఏళ్ళకేళ్ళు అంటున్న ఇదే నా స్వాతంత్ర్యం

- ఉన్నం వెంకటేశ్వర్లు

ప్రభుత్వ భూములను ఇండ్ల స్థలాలకు ఇవ్వండి

తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-సత్తుపల్లి

మండలంలో ప్రభుత్వ భూములు కొందరి ఆధీనంలో ఉన్నాయని, వాటిని స్వాధీన పర్చుకొని ఇండ్లులేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తహసీల్దారు యోగేశ్వరరావును సీపీఐ(ఎం) బృందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి ఆక్రమణ విషయాలు, ఇండ్లులేని పేదల ఇబ్బందులను ఆయనకు వివరించారు. సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. గౌరిగూడెం డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలన్నారు. గంగారం సెంటర్‌లో పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టరును ఏర్పాటు చేయాలన్నారు. గృహలక్ష్మీ పథకం కింద తీసుకున్న దరఖాస్తులను గ్రామసభలో ఆమోదం పొందిన అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారం కోరుతూ తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎలగం కృష్ణయ్య, ఐనంపూడి సనందనరావు, ముత్తిని శ్రీను, కుమారి, లక్ష్మీ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్ అందరివాడు

నవతెలంగాణ-వైరా



దోపిడీ సమాజపు దాష్టీకం రాజ్యాంగ యంత్రపు అణచివేతకు, దుర్మార్గపు హత్యలను కళ్ళారా చూసి ఎదిరించ బూనుకున్న కళల కాణాచి గద్దర్ అందరి వాడని వక్తలు శ్లాఘించారు. ఆదివారం రాత్రి స్థానిక ఇండోర్ స్టేడియం వద్ద వైరా చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన గద్దర్ సంతాప సభ షేక్ పాషా అధ్యక్షతన జరిగింది. సంతాప సభలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) నాయకులు బొంతు రాంబాబు, పారుపల్లి కృష్ణారావు, మధు విద్యాలయ అధినేత మల్లెంపాటి వీరభద్రరావు, తోట నాగేశ్వరరావు, సీపీఐ నాయకుడు మిట్టపల్లి రాఘవరావు, యామాల గోపాలరావు, ఎంఎల్ పార్టీ నాయకులు యలదండి బాబు, ఖాసిం, లాల్‌మియా, కంకణాల అర్జున రావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమలరావు, స్వర్ణ సుబ్బారావు, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్ డాక్టర్ డి.కోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీరవత్ రామ్మూర్తి నాయక్, దాసరి దానేలు, శీలం వెంకట నర్సిరెడ్డి, బిఎస్‌పి, బీజేపీ నాయకులు పాల్గొని ప్రసంగించారు. సభా నిర్వాహకులు పాషా, సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం

నవతెలంగాణ- ఖమ్మం

మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ సైనికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ జకీరులా, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి ఎన్.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.సర్వేశ్వరరావు లు విద్యార్థుల చేత పంచప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. మాజీ సైనికులు ఎన్ రోశయ్య, సిహెచ్ గోపాలరావు, అబ్దుల్ రషీద్, వెంకట సుబ్రహ్మణ్య రాజు, ప్రహ్లాద రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ సంఘాలపై అల్లరిమూకలు దాడులు చేస్తు చర్చీలను తగలపెడతుతున్నా మహిళలపై సామూహిక లైంగికదాడులకు పాల్పడుతున్నా ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం విచారకరమని క్రైస్తవ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్రైస్తవ అన్ని సంఘాలు కలిసి శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఓపెన్ స్కూల్‌ను వినియోగించుకోగలరు

నవతెలంగాణ - బోనకల్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్లకు సంబంధించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గోడ పత్రికను తహశీల్దార్ అనిశెట్టి పొన్నం చందర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు బోనకల్ మండలంలో వివిధ పాఠశాలలో క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌కు అడ్మిషన్ల గురించి వివరించారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల కోసం చైతన్య విద్యాలయం, తూటికుంట్ల, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ షేక్ హుస్సేన్‌ను ఫోన్‌లో 9866153580 సంప్రదించాలని కోరారు.

గృహలక్ష్మి దరఖాస్తులను సమగ్రంగా విచారణ నిర్వహించాలి

నవతెలంగాణ - బోనకల్

ఎటువంటి పొరపాటులు లేకుండా గృహలక్ష్మి దరఖాస్తులను సమగ్రంగా విచారణ నిర్వహించాలని మండల తహసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శిల, టీం సభ్యుల ప్రత్యేక శిక్షణ సోమవారం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతి దరఖాస్తును దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి విచారణ నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం నుంచి విచారణ నిర్వహించాలని ఆదేశించారు. త్వరగతిన విచారణ పూర్తి చేసి విచారణ నివేదికలను వెంటనే అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఐకెపి ఏపీఎం యద్దనపూడి పద్మలత గిర్దావర్లు గుగులోతు లక్ష్మణ్ జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యూలక్ష్మీపురం కేజీవీబీకు బుక్స్‌రాక్ వితరణ

నవతెలంగాణ-ముదిగొండ



న్యూలక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు గ్రామ సామాజిక ఉద్యమ కారులు, మహమ్మద్ ఖాసింసార్ తన తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయులు అబ్దుల్ రహిమాన్ జ్ఞాపకార్థం 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బుక్స్ రాక్‌ను విద్యాలయం ఎస్ఓ బి.ఇందిరాకు సోమవారం వితరణగా అందజేశారు. మహమ్మద్ ఖాసింసార్ గత మూడేళ్లుగా గ్రామంలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రధాన హిందూ, ముస్లిం పండగలకు పేదలకు, నిత్యావసర వస్తువులతో పాటు, వస్త్రదానం అందజేసి మానవత్వాన్ని చాటుకొని, ప్రజల ఆదరభిమానాలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మల్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి
(మొబైల్ కోర్టు) ఖమ్మం
ఓ.యస్. నెం: 997/2022

బిట్వీన్:
1) రావూరి @ గోపిశెట్టి లక్ష్మిరజిత
2) రావూరి అభినవ్ కృష్ణ
3) రావూరి అభిజిత్ కృష్ణ .....వాదులు

మరియు

1) తహశీల్దార్, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా
2) ఎవరికి సంబంధించితే వారికి

నోటీసు

పైన తెలిపిన వాదులు కీ॥శే॥ రామకృష్ణ గారి భార్య, మరియు కుమారులు అయి ఉన్నారు. కీ॥శే॥ రామకృష్ణ గారు మరణించినారు వారికి వాదులు తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులను కీ॥శే॥ రామకృష్ణ గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టు వారి నందు డిక్లరేషన్ ఆఫ్ లీగర్ హెయిర్స్ దావా ను దాఖలు చేసినారు. ఇట్టి దావా ది: 17-08-2023 న వాయిదా ఉన్నది. ఎవరికైన ఏమైన అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల ది: 17-08-2023 న ఉ॥గం॥ 13:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

G.మోజేస్ క్రిస్టోఫర్
ఆవుల అనురాధ
న్యాయవాదులు
ఖమ్మం.

తహసీల్దార్‌కు

వికలాంగుల వినతి

నవతెలంగాణ-ముదిగొండ

గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) ఆధ్వర్యంలో తాసిల్దార్ వై.రామారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని వికలాంగుల కోటా కింద 5 శాతం ఇల్లు మంజూరు చేసి వికలాంగులను ఆదుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకేటి సీతారాములు, జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, మండల అధ్యక్షులు ఇనప ఉపేందర్ పాల్గొన్నారు.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5 ఖమ్మం
మంగళవారం 15 ఆగస్టు 2023

రెజొనెన్స్ విద్యార్థుల మాక్ పోలింగ్

నవతెలంగాణ- ఖమ్మం



నగరంలోని శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో సోమవారం డీసీసీబీ ఛైర్మెన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ చేతుల మీదుగా విద్యార్థి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, కొండా క్రిష్ణవేణిలు మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను, ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమసమాజాన్ని నిర్మించటమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు

నవతెలంగాణ- ఖమ్మం



కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతులు మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం సంయుక్త సమావేశం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతులు రుణమాఫీ, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణపై కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడంపై సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ, ఈనెల 24 ఢిల్లీలో అఖిల భారత సదస్సు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోకేనపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె ఖాసిం, సుదర్శన్, నవీన్ రెడ్డి, తకెళ్ళపాటి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విష ప్రచారాలను తిప్పికొట్టాలి

-సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి

నవతెలంగాణ-నేలకొండపల్లి



సోషల్ మీడియా వేదికగా చేసుకొని సైద్ధాంతిక రాజకీయ యుద్ధం చేయాలని సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో సోషల్ మీడియా బాధ్యులు మందడపు మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి, దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ ప్రజల మధ్య మతం పేరుతో, కులం పేరుతో విష ప్రచారం చేస్తూ ఘర్షణలను ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా బిజెపి తప్పుడు ప్రచారాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి తిప్పి కొట్టాలన్నారు. సమాజంలో ప్రజా జీవితాలను, రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సోషల్ మీడియా ద్వారా యువత ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలికి తీసి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమాజంలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లోనే సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరుతుందన్నారు. తద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో సోషల్ మీడియా అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రసార సాధనంగా ప్రజా జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. అనంతరం సోషల్ మీడియా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గుడిపల్లి నవీన్, కో కన్వీనర్‌గా మందడపు మురళీకృష్ణతో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ వై.విక్రం, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నవీన్‌రెడ్డి, కార్తీక్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నూతక్కి గంగాధర్ రావు, సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు మారుతి కొండలరావు, ఇంటూరి అశోక్, డేగల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, బొడ్డు మధు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ- ఖమ్మం

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి జీవో 59 ద్వారా క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో 59 అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో జీవో 59 అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత డిమాండ్ తీసుకున్న వారు వారం రోజుల లోపు మొత్తం చెల్లించాలని, ఇది ఆఖరి అవకాశమని అన్నారు. జీవో 59 క్రింద జిల్లాలో మొదటి విడతగా 534 దరఖాస్తులను ఆమోదించి, డిమాండ్ చెల్లింపు నోటీసు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 120 దరఖాస్తుదారులు పూర్తిగా, 7 దరఖాస్తుదారులు మొదటి విడతగా చెల్లించారని, 115 దరఖాస్తుదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. అదే విధంగా రెండో విడత క్రింద 281 దరఖాస్తులు ఆమోదించి, ఇప్పటి వరకు 21 మందికి డిమాండ్ నోటీసులు అందజేసినట్లు, నోటీసులు అందుకున్న వారిలో 4 గురు పూర్తి మొత్తం చెల్లించినట్లు ఆయన తెలిపారు. మిగతా దరఖాస్తుదారులకు డిమాండ్ నోటీసుల జారీ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.

ఇంట్లో చోరీ...రూ.50వేలు అపహరణ

నవతెలంగాణ-ముదిగొండ

ఓ ఇంట్లో చొరబడి రూ 50 వేలు సొత్తు అపహరించుకుపోయిన ఘటన మండల కేంద్రమైన ముదిగొండలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ముదిగొండ గ్రామానికి చెందిన షేక్ లాల్ సాహెబ్ దంపతులు ఈనెల 12వ తేదీన ఇంటికి తాళం వేసి కృష్ణాజిల్లా వత్సవాయి మండలం డబాపల్లి వారి బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లారు. శుభకార్యం చూసుకొని 13వ తేదీ సాయంత్రం ఇంటికి చేరుకొని తాళం తీసి చూడగా ఇంటి అద్దాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు (దొంగలు) ఇంట్లో చొరబడి బెడ్ పై ఉన్న పరుపు కింద రూ 50 వేలు అపరించుకొని వెళ్లారని పోలీసులు తెలిపారు. లాల్ సాహెబ్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని ఎస్ఐ గజ్జెల నరేష్ తోపాటు, జిల్లా క్లూస్ టీం పోలీసులు (ఫింగర్ ప్రింట్స్) సందర్శించి చోరీ జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి నరేష్ తెలిపారు.

మూడు నెలల వ్యవధిలో 200 మొబైల్ ఫోన్లు రికవరీ

నవతెలంగాణ- ఖమ్మం

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రాక్ చేయడంలో ఉపయోగపడే (సిఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. నగరానికి చెందిన బాధితుడు వెంకటేశ్వర్లు పోగొట్టుకున్న ఐ ఫోన్ మొబైల్‌ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానికి అప్పగించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో మూడు నెలల వ్యవధిలోనే సుమారు 30 లక్షల విలువ గల 200 వందల ఫోన్లను బ్లాక్ చేసి, వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెల్ ఎస్సై రంజిత్ కుమార్, కానిస్టేబుల్ సంతోష్‌ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల పొగ బారి నుండి కాపాడండి

అధికారులకు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి లోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నుండి వస్తున్న ఘాటైన పోగతో ఇబ్బందులు పడుతున్నామని, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తున్నాయని సెంటర్ల పోగ నుండి తమను కాపాడాలని సోమవారం గ్రామస్తులు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు లకు ఫిర్యాదు చేశారు. కారేపల్లిలో ప్రధాన రహదారిపై ఐదు చైనీస్ ఫాస్ట్‌ఫుట్ సెంటర్లు నిర్వహిస్తున్నారని ఆ సెంటర్లలో వంటకాలను వినియోగించే మసాలాలు, నూనెలు, ఇతర రసాయాలతో చట్టుపక్కల వారు అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు పిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి ఆ సెంటర్‌లో పని చేసే వారు కాన్సర్‌తో అసుపత్రి పాలైనారని, మరికొందరు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డారన్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు తమ తయారిలను షాపు వెనక ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో తిరుమల్‌సెంగ్, బీ.అనిల్, బాబులాల్, రమేష్, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

నవతెలంగాణ-కారేపల్లి

నేషనల్ హెల్త్ మిషన్ నందు రెండో ఏఎన్ఎం లుగా పని చేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన నోటీఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుండి నిరవధిక సమ్మెకు వెళ్ళుతున్నట్లు తహసీల్దార్ సురేష్‌కుమార్, మండలవైద్యాదికారి డాక్టర్ బీ.సురేష్‌కు సమ్మెనోటీసును సోమవారం అందజేశారు.

మృతుని కుటుంబానికి ఎంపీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గిరిజనుడు పూనెం నారాయణ ఇటీవల అనారోగ్యంతో మతి చెండాడు. అతని భార్య కూడా 7 ఏండ్ల క్రితం పాముకాటుతో మృతి చెందింది. మృతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతిని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మాదారం ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు రూ.10 వేలను ఆర్థిక సాయం చేశారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి

- అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం
- సీపీఐ(ఎం) జిల్ల కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో సోమవారం అమరజీవి దండాల సత్యనారాయణ 27వ వర్ధంతి సభను బొడ్డు కోటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో రమేష్ మాట్లాడుతూ దండ్యాల సత్యనారాయణ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా, స్వతంత్ర సమరయోధుడిగా ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛ వాయువులని అన్నారు. భారతదేశం లౌకిక దేశమని, అలాంటి దేశంలో మతోన్మాద శక్తులు, మతాల మధ్య చిచ్చులేపి ఓట్ల రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. కొండాపురం ప్రాంతంలో సీపీఐ(ఎం) విస్తరణకు దండ్యాల సత్యనారాయణ చేసిన కృషిని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు, కూలీలు, యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో లౌకిక శక్తులకు పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ నాయకులు పెరుమళ్ళపల్లి మోహన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు తమ్మినేని వీరభద్రయ్య, యలమద్ది వెంకటనారాయణ, దండ్యాల వెంకటేశ్వరరావు, యల్లంపల్లి శ్రీనివాసరావు, కట్టా రంగయ్య, కోటేశ్వరరావు, ఎం.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగన్న, శ్రీనివాసరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు జానిమియా తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ కమ్యూనిస్టు వెంకటేశ్వర్లు...

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ -కూసుమంచి

చివరి శ్వాస వరకు ఎర్రజెండా పక్షాన నిలబడి నిస్వార్ధంగా పార్టీకి సేవలు చేసిన వ్యక్తి, నిస్వార్థ కమ్యూనిస్టు నాయకులు ఇంటూరి వెంకటేశ్వర్లు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన ఇంటూరి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న తమ్మినేని వీరభద్రం కేశవాపురం గ్రామానికి చేరుకొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంకటేశ్వర్లు ఎన్నో ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారిని, గ్రామంలో పార్టీ నిర్మాణానికి, పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవ చేశారని, నిస్వార్థ కమ్యూనిస్టుగా ఈ ప్రాంతంలో పేరు తెచ్చుకున్నారని, వెంకటేశ్వర్లు మృతి ఈ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా తీరని లోటని అన్నారు. వెంకటేశ్వర్లు కుమారులు రమేష్, సురేష్ ఇద్దరూ పార్టీ సభ్యులుగా చురుకైన కార్యకర్తలుగా ఆయన తయారు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, పాలేరు డివిజన్ నాయకులు తమ్మినేని వెంకట్రావు, మండల కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వేంకటేశ్వర్లు, కర్ణబాబు, మూడు గన్యా నాయక్, ప్రజాపంథ మండల కార్యదర్శి పోటు నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి బెల్లం నాగేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు పండరి, కొల్లి బాబురావు, తళ్ళూరి శేఖర్, రూప్ల నాయక్, ఖమ్మంరూరల్ మండల నాయకులు, గ్రామ శాఖ కార్యదర్శులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.



జిల్లాకు చేరుకున్న లక్ష జాతీయ పతాకాలు

నవతెలంగాణ- ఖమ్మం

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హైదరాబాద్ నుండి లక్ష జాతీయ పతాకాలు సోమవారం జిల్లాకు చేరాయి. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి, జిల్లాలో ఇంటింటికీ పంపిణీకి ఆదేశించారు. సోమవారం జిల్లాకు చేరుకున్న జాతీయ పతాకాలను జిల్లాలోని మునిసిపాలిటీలు, ఖమ్మంరూరల్ మండలంలో పంపిణీకి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డి.మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, Shayestha Ifath, daughter of Mohammad Abdul Qayyum, MBBS. R/o: H.No: 9-3-111, Old Club Road, Khammam. married to Noorul Haque on 11-02-2018 After the marriage I Have changed my name as Shayestha Ifath Haque. Now on words I shall henceforth be known as Shayestha Ifath Haque, wife of Noorul Haque.daughter of Mohammad Abdul Qayyum

శ్రామికవర్గ పక్షపాతి నర్వనేని సత్యనారాయణ

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ-వైరాటౌన్



రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జీవిత కాలం పనిచేసిన శ్రామిక వర్గ పక్షపాతి నర్వనేని సత్యనారాయణ అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా మండలం ముసలమడుగు గ్రామంలో అమరజీవి నర్వనేని సత్యనారాయణ రెండోవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్వనేని సత్యనారాయణ స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యులు సిపిఐ(ఎం) కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి, మాజీ సర్పంచ్ ఎస్.కె మోహిద్దీన్ అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లా డుతూ భూస్వాముల కుటుంబంలో జన్మించిన నర్వనేని జీవిత కాలం ఎర్రజెండా నాయక త్వంలో రైతులు, కార్మికులు సమస్యల పరిష్కా రం కోసం పనిచేసిన ఆదర్శ నాయకుడు అన్నారు. ప్రజలతో కలివిడిగా ఉంటూ పార్టీ నిర్ణయాలు అమలులో అలసట లేకుండా పనిచేసిన మహెూన్నత వ్యక్తి నర్వనేని అన్నారు. అనంతరం సిపిఐ(ఎం) వైరా మండల పార్టీ నిధి కోసం నర్వనేని సత్యనారాయణ చిన్న కుమారుడు సుధాకర్ దంపతులు 10వేల రూపాయలను బొంతు రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్వనేని సత్యనారాయణ సతీమణి పద్మావతి, కుమారులు వెంకట్రావు, శ్రీనివాసరావు, సుధాకర్, కూతురు రాజేశ్వరి, సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, విప్పలమడక సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు చింతనిప్పు కృష్ణార్జునరావు, చింతనిప్పు చలపతిరావు, నర్వనేని చిన్న సత్యనారాయణ, వనమా చిన్న సత్యనా రాయణ, నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు, బాబు, మల్లెంపాటి రామారావు, అడుసుమిల్లి నాగేశ్వర రావు, గుమ్మా నరిసింహరావు, చిత్తారు మురళి, మేడా శరబంధి, యనమద్ది రామకృష్ణ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

కోర్టులో జెండాలు పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు త్రివర్ణ పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జగ్జీవన్ కుమార్, జిల్లా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారావు, సీనియర్ న్యాయవాదులు హర్కార శ్రీరామరావ్, సుగ్గల వెంకటేశ్వరరావు గుప్తా, పువ్వాడ రంగారావు, శరణ్య భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో 6 నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడుకు చెందిన పఠాన్ జానీకి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు ఫిర్యాదికి రూ.3,50,000 లను చెల్లించాలని ఖమ్మం స్పెషల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి రాళ్ళబండి శాంతి లత తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం పట్టణంనకు చెందిన సుందర మహంతి వీర రాఘవ వద్ద నిందితుడు తన వ్యాపార అవసరాల కోసం 26 మార్చి 2015న రూ.1,00,000ల 11 ఏప్రిల్ 2015న రూ. 1,00,000/- రూపాయలను ది.30 జులై 2015న రూ.1,00,000/- లను అప్పుగా తీసుకుని అదే రోజు నిందితుడు ఫిర్యాదికి ప్రాంసరి నోటు రాసి ఇచ్చినాడు. ఫిర్యాది నిందితుడిని తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 17 మార్చి 2018న రూ.3,50,000లకు చెక్కును జారీ చేసినాడు. అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో చెక్కు నిరాధారణకు గురి అయినది. ఫిర్యాది తన న్యాయవాది అయిన రాయల రవి కుమార్ ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి కోర్టులో ప్రయివేటు కేసు దాఖలు చేసినారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తిపై విధంగా తీర్పు చెప్పారు.

కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

తిరుమలాయపాలెం : మండలంలో అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం వషపోంగు వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండలంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని వెయ్యి మందిపైగా ఎదురుచూస్తున్న ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని, పెన్షన్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాధుడు లేడని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన వారందరికీ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దరఖాస్తులను ఇంతవరకు ఆన్‌లైన్ కూడా కాలేదని వారు పోతున్నారు. ఎలక్షన్ దగ్గరకు వస్తున్న కొద్దీ వివిధ స్కీములు ప్రకటిస్తున్న ప్రభుత్వం పెన్షన్లు మాత్రం మంజూరు చేయటం లేదని అన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే దరఖాస్తుదారులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు అల్లి యశోద, సోము వశ పొంగు రాము, పోలబోయిన వెంకన్న, కొమ్ము నాగేశ్వరరావు, బచ్చలకూరి రాములు, వెంకన్న, ముత్తయ్య, స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో అద్భుత ప్రగతి

ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

స్వాతంత్ర్యం సాధనలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగధనులను స్మరించు కుంటూ బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ఇచ్చిన స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ భక్తుల, అమరవీరుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో సాతంత్ర్య ఫలాలు అట్టుడుగు వర్గాలకు అందించిన ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిర్దేశకత్వంలో 9 ఏళ్లలో తెలంగాణలో అద్భుత ప్రగతి ఆవిష్కృతమైందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణా దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. రైతును రాజుగా చేసిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కిందన్నారు.

పేదలకు ఎంపీ నామ భరోసా

బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేదలకు భరోసాగా నిలుస్తున్నారు. పేదరికంలో ఉండి మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధిత కుటుంబాలకు ఎంపీ నామ అండగా నిలుస్తున్నారు. ఎంపీ నామ చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి వేర్వేరు కుటుంబాలకు చెందిన ముగ్గురికి రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ చెక్కులు మంజూరయ్యాయి. వివిధ అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చేరి,చికిత్స చేయించుకుంటున్న లబ్ధిదారులు మెరుగైన చికిత్స కోసం ఎంపీ నామను కలిసి,తమ ఆర్థిక పరిస్థితి వివరించి,ఆదుకోవాలని కోరడంతో ఎంపీ నామ స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను స్వయంగా కలిసి, మాట్లాడి, ఇంత పెద్ద మొత్తంలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

గిరిజన గర్జనను విజయవంతం చేయండి

నవతెలంగాణ -కూసుమంచి

ఈ నెల 23న మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగనున్న గిరిజన గర్జనను విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంఘం రాష్ట్రీయ కార్యదర్శి బానోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాకు ఐటీడీఏ వెళ్లగా ఖమ్మం జిల్లా నుండి ఇక్కడ గిరిజనులు సుమారు 200 కిలోమీటర్ల దూరం వెళ్లి పనులు చూసుకోవాలంటే ఇబ్బంది అవుతుందని, కావున జనాభా ప్రాతిపదికన ఐటీడీఏలు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 4లక్షల మంది గిరిజనులు ఉన్నారని కావున ఖమ్మం జిల్లా కలెక్టర్‌ఏ వద్ద ఏర్పాటు చేసిన సమీకృత భవనాల వద్ద ఐటీడీఏ భవనాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల ఆరాధ్య ధైవం ఆయన సేవాలాల్ జయంతిని అధికార సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజనుల పండుగ అయినా తీజ్ పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడ్డ గిరిజన పంచాయితీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని,తండా,మండలి బోర్డులు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ సభకు బిఎస్పి పార్టీ మద్దత్తు తెలుపుతుందని బిఎస్పి పార్టీ జిల్లా ఇంచార్జ్ పిసి వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్పుల శ్రీనివాస్ నాయక్ గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు, సేవాలాల్ నియోజకవర్గ ఇంచార్జి నెహ్రూనాయక్, సేవాలాల్ మండల అధ్యక్షుడు సురభినాయక్,బిఎస్పి జిల్లా ఇంచార్జ్ పీసీ.వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జల్లేపల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో బోనాల పండుగ ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భాష బోయిన శైలజ వీరన్న ఆధ్వర్యంలో గ్రామ దేవతల దేవాలయాలను అలంకరించారు. అనంతరం గ్రామస్తులు బోనాలను తయారుచేసి మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శనలాగా గ్రామంలో దేవాలయం వద్ద చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భాష బోయిన వీరన్న మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సిరి సంపదలు కలగాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోట్ల జగదీష్, పోట్ల రామచంద్రయ్య, పోట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలి

భద్రాచలం రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ కమిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఎటువంటి రాత పరీక్షలు నిర్వహించకుండా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న అనుభవం ప్రకారం రెగ్యులర్ చేయాలని భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి తెలంగాణ రాష్ట్ర రెండోవ ఏఎన్ఎం యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

కురుమ యాదవుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-వేంసూరు




కురుమ యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కందుకూరు, దిద్దుపూడి గ్రామాలలో మొదటి విడత డీడీలు కట్టిన 18 మంది లబ్ధిదారుల 18 యూనిట్లను అందజేశారు. ఒక్కో లబ్ధిదారునికి 20 గొర్రెలతోపాటు 1 పొట్టేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అన్ని జాతులలో వృత్తులను గౌరవిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని రానున్న రోజుల్లో డీడీలు చెల్లించిన అందరకు యూనిట్లలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, స్థానిక సర్పంచులు బూరుగు నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి, గొర్ల ప్రభాకర్ రెడ్డి, మోరంపూడి ముత్తయ్య, శ్రీధర్ బాబు, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తీగల వంతెన' టెండర్‌కు ఓకే

- ఖమ్మం మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి ప్రక్రియ ప్రారంభం
- రూ.180 కోట్లతో బ్రిడ్జి పనుల నిర్వహణకు ఆహ్వానం
- టెండర్‌కు 28వ తేదీ వరకు అవకాశం
- త్వరలో మంత్రులు కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డిలతో శంకుస్థాపన
- మంత్రి పువ్వాడ కృషితో మున్నేరుకు కొత్త అందాలు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్రప్రభుత్వం తీపి కబురు చెప్పింది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషి ఫలితంగా మున్నేరుపై తీగల వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి పనుల టెండర్ నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు మున్నేరు వరదల నుంచి నగర ప్రజలకు విముక్తి కల్పిస్తూ రూ.150 కోట్లతో ఆర్‌సీసీ వాల్ నిర్మాణానికి సైతం ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఖమ్మం మున్నేరు నదీ పరివాహక ప్రాంతం సరికొత్త శోభను సంతరించుకోనుంది.

300 మీటర్ల కేబుల్ బ్రిడ్జి...

సూర్యాపేట- అశ్వారావుపేట మార్గంలో ఖమ్మం వద్ద 300 మీటర్ల కేబుల్ బ్రిడ్జి, 390 మీటర్ల బాక్స్‌టైప్ సూపర్ స్ట్రక్చర్‌తో కూడిన వంతెన పనుల నిర్వహణ టెండర్‌కు ఆమోదం లభించడం పట్ల మంత్రి పువ్వాడ కృషిపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రూ.180 కోట్లతో నిర్మించే ఈ కేబుల్ బ్రిడ్జి టెండర్లకు ఈనెల 28వ తేదీ వరకు అవకాశం కల్పించారు. రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ దుర్గం చెరువు, ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి తరహాలో మున్నేరు సైతం ఈ తీగల వంతెన నిర్మాణంతో సరికొత్త అందాలను సంతరించుకోనుంది. ఇప్పటికే ఉన్న నిజాం కాలంనాటి వంతెన శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి

అడిగిందే తడువుగా అన్నీ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఖమ్మం ప్రజల తరఫున కృతజ్ఞతలు. ఖమ్మం కార్పొరేషన్‌గా రూపాంతరం చెందాక శరవేగంగా అభివృద్ధి సాధిస్తుంది. ఇందుకు తోడ్పడుతున్న మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు. ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో మున్నేరు సరికొత్త సౌకర్యం, అందాలు సంతరించుకుంటుంది.

గంగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

నవతెలంగాణ-వేంసూరు

ఇటీవల నేత్ర చికిత్స చేయించుకున్న మాజీ ఎంపీపీ రాచూరి గంగరాజును ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరు గూడెంలో ఆయన నివాసం నందు పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేంసూర్లో కంకటి అంజిబాబు మనవరాలు ఓణీల వేడుకలు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. అనంతరం సర్పంచ్ ఎండి ఫైజుద్దీన్ కుమారుడు షఫీ ని పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, తక్కెలపాటి గోపాలకృష్ణ, గొర్ల శ్రీనివాసరెడ్డి, నూనె హరిబాబు, శంకర్ రెడ్డి, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీ చైర్మెన్ శంకుస్థాపన

నవ తెలంగాణ-మధిర

మధిర పట్టణంలో జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్ రాజ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమ వారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని 20, 21 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్లతో కలిసి సీసీరోడ్లుకు శంకుస్థాపన చేసారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. మధిర నియోజకవర్గాన్ని సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్నట్లు ఈ సందర్భంగా కమల్ రాజ్ తెలిపారు.



గంజాయికి బానిసలవుతున్న యువత

- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలో గంజాయి మత్తు బానిసలుగా తయారు అవుతున్న యువతను కాపాడాలని, విస్తృతస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఏసీపీ గణేష్‌కి డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువతీ యువకులు సక్రమమైన మార్గంలో విద్యా విధానంలో ముందుకు వెళ్లాలని, కాలేజీ, స్కూల్స్, వివిధ సెంటర్లలో సెమినార్లతో కూడిన గంజాయి వ్యతిరేక చర్యల కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఉపాధ్యక్షుడు రెహమాన్, నాయకులు అనిల్ కుమార్, వెంకటరమణ, రావులపాటి నాగరాజు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ- ఖమ్మం



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర అంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ, ముఖ్య అతిధి ప్రసంగం అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఏసీపీ గణేష్, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, తహశీల్దార్ శైలజ, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, తిరుపతి, సిఐలు స్వామి, సత్యనారాయణ, కుమారస్వామి, అశోక్, శ్రీధర్, సతీష్, చిట్టిబాబు పాల్గొన్నారు.

పేలుడు బాధిత వలస కుటుంబానికి పరిహారం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బాణాసంచా గుడిసె పై పడి గ్యాస్ బండ పేలుడు ఘటన మృతి చెందిన వలస కూలీ కన్నేక సందీప్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చిన పరిహారాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ, సీపీఐ(ఎం) నాయకులు యనమనగండ్ల రవి, మాలోతు రామకోటి, భారత లక్ష్మి, సందీప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై బీజేపీ బాధ్యతారాహిత్యం

- మహిళలపై ఆకృత్యాలను దేశవ్యాప్తంగా ఖండించాలి
- బాధితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం
- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి

నవతెలంగాణ-నేలకొండపల్లి



మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడి, హింసకాండపై అక్కడి బిజెపి ప్రభుత్వం, దేశ ప్రధాని మోడీ నేటికీ బాధ్యతారాహితంగా వ్యవహరించడం దారుణమని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో మణుపూర్ ఘటనపై మహిళలతో చర్చా వేదిక నిర్వహించారు. మహిళలపై లైంగిక దాడికి పాల్పడడమే కాక వారిని వివస్త్రలను చేసి వీధుల వెంట తిప్పడం అత్యంత హేయమైన, అనాగరిక చర్య అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి సాధించిన నేటి సమాజంలో, ప్రజాస్వామ్య దేశంలో పాలకులు అనాగరిక చర్యలకు పాల్పడడం ప్రభుత్వ అజ్ఞానానికి, అహంకారానికి అద్దం పడుతుందన్నారు. జాతుల మధ్య కులం పేరుతో మతం పేరుతో ఘర్షణలను ప్రేరేపిస్తూ ప్రజా జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక దారుణాలు జరుగుతున్నా అక్కడి బిజెపి ప్రభుత్వం ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ ఇటువంటి ఘటనలు జరగడం నిత్యం సర్వసాధారణమే అంటూ తేలికగా కొట్టి పడేయడం ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దం పడుతుందన్నారు. ఘటన జరిగిన 79 రోజుల తర్వాత సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్న తర్వాత భరతజాతి సిగ్గుపడే విషయంగా ప్రధాని మోడీ మాట్లాడటం అతని బాధ్యతరాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. సిగ్గుపడాల్సింది భరతజాతి కాదని ప్రధాని మోడీనే సిగ్గుపడాలన్నారు. మణిపూర్‌లో భరతమాతను హత్య చేశారని మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని లోక్ సభ నుండి బహిష్కరించడం వారి నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జరుగుతున్న హింస అల్లర్లపై అక్కడి బిజెపి ప్రభుత్వంతో పాటు ప్రధాని మోడీ స్పందించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో మహిళలతోపాటు అన్ని వర్గాల ప్రజానీకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై నేలకొండపల్లి మండలంలో పెద్ద ఎత్తున మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహిం చునున్నట్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, అధ్యక్షురాలు బండి పద్మ, నాయకులు పయ్యావుల ప్రభావతి, మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి, మున్నంగి లక్ష్మి, కే కోటేశ్వరి, కూచిపూడి శ్రీదేవి, సిరికొండ వెంకట్రావమ్మ స్వచ్ఛంద సంస్థ సేవా మహిళా సంఘం బాధ్యులు ప్రభావతి, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సాంప్రదాయలకు ప్రతీక తీజ్

నవతెలంగాణ-కారేపల్లి

గిరిజన సాంప్రదాయలకు ప్రతీక తీజ్ వేడుక అని బంజారాల వేడుకలను బావితరాలకు తెలిసేలా తండాలలో నిర్వహించటం అభినందనీయమని టీపీసీసీ సభ్యులు దారావత్ రాంమ్మూర్తి నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం ఆల్యా తండాలో తీజ్ వేడుకలలో పాల్గొన్న ఆయన బంజరా సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజరా గిరిజనులు సంఘ జీవులన్నారు. వారి జీవన విధానమే భూమి, పశుపక్షాదులతో ముడిపడి ఉందన్నారు. బంజారా సమాజం మహిళలకు సముచిత గౌరవాన్ని ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు భద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గుండ్ల జగన్నాధం. లాకావత్ రాజేష్, లాకవత్ మహేష్, నాను, లాకవత్ శ్రీను, ఇస్లావత్ రాజేష్, మంగ, పద్మ, నాన్కు, నీలా, దేవిక, మంజుల, మంగ, హర్ష, దివ్య తదితరులు పాల్గొన్నారు.



సామాజిక తెలంగాణ స్వప్నికుడు జహీరుద్దీన్ అలీ ఖాన్

నవతెలంగాణ- ఖమ్మం

ఉర్దూ దినపత్రిక సియాసత్ సంపాదకుడు జహీరుద్దీన్ అలీ ఖాన్ సామాజిక తెలంగాణ స్వప్నికుడు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక జి.నరేందర్, జంగపల్లి రవి, అబ్దుల్ రెహమాన్, రావుల వెంకట్, ఎన్.సంజీవ రావులు కొనియాడారు. సోమవారం ఎల్‌హెచ్‌పిఎస్ ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణతోనే సబ్బండ వర్గాల సాధికారత సాధ్యమని ఆకాంక్షించి జహీరుద్దీన్ అనేక సామాజిక ఉద్యమాలలో తమ వంతు పాత్ర పోషించాడని అన్నారు. గద్దర్ భౌతికదేహాన్ని సందర్శించి వెను తిరుగుతూ జహీరుద్దీన్ మృతి చెందడం విచారకరమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జర్నలిస్టు వనం నాగయ్య, ఐక్యవేదిక నాయకులు షేక్ నజీమా, బండి రవి, అఖిల్, నాగలక్ష్మి, హనుమంతు, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు ఉపేంద్ర బాయి, రవీంద్ర నాయక్, జంపా నాయక్, కోటేష్ నాయక్, వీరన నాయక్, మదన్ నాయక్, సతీష్ నాయక్, కిషన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, నరసింహ నాయక్, మురళి నాయక్ పాల్గొన్నారు.

ఎర్రజెండాలే దేశ ప్రజలకు రక్షణ

- కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ - బోనకల్



ఎర్రజెండాలే దేశ ప్రజలకు రక్షణ అని, కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్)లో తెలంగాణ పోరాట యోధుడు తమ్మారపు వెంకటకోటయ్య సంస్మరణ సభ జక్కుల రామారావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీగా బయలుదేరి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి, తమ్మారపు వెంకట కోటయ్య, తమ్మారపు గోవిందు, తమ్మారపు భద్రయ్య, తమ్మారపు భూశయ్య, తమ్మారపు నారాయణ పలువురి స్థూపాలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్లతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేదల ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామం కీలకభూమిక పోషిందన్నారు. మండలంలోని ప్రతి కుటుంబానికి పోరాట చరిత్రతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉందన్నారు. ఈ మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన పోరాట వీరుల జ్ఞాపక స్థూపాలు ఎర్రరంగులో దర్శనమిస్తాయన్నారు. నీతి, నిజాయతీతో కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన ధన్యజీవి తమ్మారపు వెంకటకోటయ్య అని కొనియాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో దేశం క్లిష్ట పరిస్థితుల్లో కూరుకుపోయిందని, ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పోరాటాల పురిటి గడ్డ గోవిందాపురం ఎల్ : పాలడుగు భాస్కర్, పొన్నం వెంకటేశ్వరరావు

గోవిందాపురం ఎల్ పోరాటాల పురిటి గడ్డని అనేక మంది యోధులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తమ ప్రాణాలు అర్పించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. తొలుత తమ్మారపు వెంకట కోటయ్య స్తూపానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. బోనకల్ మండలం అంటేనే ఎర్రజెండా గడ్డ అని ఆ ఎర్ర జెండా వారసత్వాన్ని నిలపవలసిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు పై ఉందన్నారు. తెలంగాణ పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు, ఏపూరి రవీంద్రబాబు, బెజవాడ రవి, కొండపర్తి గోవిందరావు, మందడపు రాణి, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, పగిడిపల్లి యేసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, రజక సంఘం నాయకులు తమ్మారపు బ్రహ్మం, నల్లమోతు నరసింహారావు, సిపిఎం నాయకులు ఏడునూతల లక్ష్మణరావు లక్ష్మీపురం సొసైటీ మాజీ అధ్యక్షులు ఉమ్మనేని కోటయ్య తమ్మారపు వెంకట కోటయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



6,800 పశువులకు గాలికుంటు టీకాలు



నవతెలంగాణ-దమ్మపేట

దమ్మపేట మండలంలో పశువులకు ముమ్మరంగా గాలికుంటు టీకాలు కొనసాగుతున్నాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మన్యం రమేష్ బాబు తెలిపారు. సోమవారం మండలంలో లింగాలపల్లి, గొర్రె గుట్ట, జారే గుంపు, కొమరం, ముత్యాలు గుంపు, సుధాపల్లి గ్రామాల్లో గాలికుంటు టీకాలతో పాటుగా తెల్ల పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 30 వరకు కొనసాగుతుందన్నారు. కావున మిగతా గ్రామా రైతులు కూడా వినియోగించుకోవాలని రైతులందరికీ పశు వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పశు వైద్య సిబ్బంది పాల్గొని రైతులందరికీ సహకరించారు.



సీతారామ ప్రాజెక్టు సాగునీరు ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలి

- ఎమ్మెల్యేకు అఖిల పక్ష పార్టీల వినతి

నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు నీరు సాగునీరు ఇవ్వాలని పాత పద్ధతిలోనే ప్రాజెక్టు నిర్మించాలని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అబ్దుల్ నబి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నేత జే.సీతారామయ్య, సీపీఐ నుంచి బందం నాగయ్య సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొక్కు సారంగపాణి, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా బుర్ర వెంకన్న, టీడీపీ నేత శ్యామ్ తివారీ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాసుద్దిన్, సీపీఐ(ఎం) మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అశ్వారావుపేట మండలం దబ్బతోగు గ్రామానికి చెందిన పాయం మనోజ్ కుటుంబ సభ్యులకు జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇన్‌చార్జి డేగల రామచంద్రరావు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లం రామకృష్ణ, అడ్డూరి అనిల్, బద్దిరెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-ఆళ్ళపల్లి/గుండాల

ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో బుధ, గురు వారాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపేయబడుతుందని ఉమ్మడి మండలాల ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పి.కిషోర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మణుగూరులోని రథంగుట్ట వద్ద గల డబ్ల్యూటీపీ ప్లాంట్ మేయిన్ పైప్ లైన్, ప్లాంట్ మెంటెనెన్స్ మరమ్మతు పనులు రెండు రోజులు జరుగుతాయని తెలిపారు. కావున ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లోని మిషన్ భగీరథ నీటి సరఫరా పొందే అన్ని గ్రామాల ప్రజలకు కలిగే ఆటంకాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సీహెచ్‌సీగా అప్ గ్రేడ్ చేయాలి

- ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు



నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీగా అప్ గ్రేడ్ చేసి, మెరుగైన సేవలు అందించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పగడాల అఖిల్, ఎస్కే చాంద్ పాషా కోరారు. సోమవారం జరిగిన ఏఐవైఎఫ్ మండల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అధిక శాతం గిరిజనులు, నిరుపేదలు ఉన్నారని, వారికి సకాలంలో వైద్య సేవలు సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు రాములు నాయక్ సీహెచ్‌సీగా అప్ గ్రేడ్ చేసి 100 పడకల ఆసుపత్రిగా మార్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, నరేష్, రాధ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ఫిజియోథెరపీ సేవలు



నవతెలంగాణ-ఆళ్ళపల్లి

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రతి సోమవారం 18 ఏండ్ల లోపు వికలాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని స్థానిక విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) ఫిజియోథెరపిస్ట్ సయ్యద్ వసీమ్ అన్నారు. సోమవారం ఆరుగురు విద్యార్థులకు మూడు రకాల ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ఫిజియోథెరపీ శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వికలాంగులకు ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్.ఎం భూక్యా రమేష్, ఐఈఆర్ పీలు పి.వెంకటేశ్వర్లు, టి.రవికుమార్, బుచ్చమ్మ, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ శిరీష బదిలీ

- నూతన తహసీల్దార్‌గా కె.రవికుమార్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఇటీవల ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం నుండి బదిలీ పై దుమ్ముగూడెం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శిరీష బదిలీ పై సుజాతనగర్ తహసీల్దార్‌గా వెళుతున్నారు. ఆమె స్థానంలో కరీంనగర్ జిల్లా నుండి కె.రవికుమార్ దుమ్ముగూడెం తహసీల్దార్‌గా ఇక్కడకు వస్తున్నారు. కాగా ఆయన నేడో, రేపో భాధ్యతలు స్వీకరించనున్నారు.

గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- వైద్య అధికారి సంకీర్తన



నవతెలంగాణ-అశ్వాపురం

గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, గ్లూకోజ్ బాటిల్స్, రక్త పరీక్ష టెస్టులు లాంటివి చేయకూదని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి సంకీర్తన అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు వృత్తిపరమైన సర్టిఫికెట్లు ప్రాథమిక చికిత్స కేంద్రాల్లో ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో జ్వరంతో వచ్చే పేషెంట్లను ఎటువంటి చికిత్స చేయకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫరీ చేయాలన్నారు. పేషంట్ల వివరాలు ఎప్పటికప్పుడు ఓపి బుక్‌లో నమోదు చేసుకోవాలని, ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చే సమయంలో అన్ని రికార్డులు, వివరాలు ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు అర్జున్, నాగరాజు, శివ, బోస్, అప్పారావు, రవి, వంశీ, నాగేశ్వరావు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-టేకులపల్లి

టేకులపల్లి మండలంలోని గ్రామీణ వైద్యులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్‌లో స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ అవగాహనా సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడారు. స్థాయికి మించి వైద్యం చేయరాదని, అనవసరంగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు స్టెరాయిడ్స్ వాడటం వల్ల దీర్ఘకాలికంలో ప్రజలు ఎన్నో రుగ్మతలను ఎదుర్కోవాల్సి వస్తుందని, జ్వర పీడితులను రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని గ్రామీణ వైద్యులు సూచించారు. గ్రామీణ వైద్యుల తరఫున గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు నటరాజ్ మా పరిధిలోనే ప్రథమ చికిత్సలు అందిస్తామని వైద్యాధికారికి తెలిపారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, సూపర్వైజర్లు ఫోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, వీసంశకుంతల, గ్రామీణ వైద్యులు నటరాజ్, ఖాదర్ బాబు, ఉత్తరయ్య, యాకూబ్ పాషా, వెంకటేశ్వర్లు, రాజు, అన్వేష్, రామ్మోహన్, శ్రీరాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ దర్బార్‌కు స్పందన

నవతెలంగాణ-భద్రాచలం

ఐటీడీఏ దర్బార్‌కు విశేష స్పందన లభించింది. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ అధికారిక పనులపై వెళ్లినందున ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇన్చార్జి ఆర్‌సీఓ గురుకులం డేవిడ్ రాజ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో భీముతో కలిసి వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ, వందన స్వీకారం కోసం ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని డేవిడ్ రాజ్ అన్నారు.



అదేవిధంగా గిరిజన దర్బార్‌లో అత్యధిక శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కోసం, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటార్, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ఇప్పించుట, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం, గురుకులం జూనియర్ కళాశాలలో ప్రవేశాలు, గురుకులం పాఠశాల ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం తదితర దరఖాస్తులు సమర్పించారని, ఈ దరఖాస్తులన్నీ ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్ బాబు, డీటీఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంఓ రమణయ్య, ఉద్యానవన అధికారి అశోక్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్రావు, ఏపీవో పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ దుర్గయ్య, నాగభూషణం, నరేందర్, సుగుణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రెండవ ఏఎన్ఎమ్‌లను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ కమిషన్ నందు రెండవ ఏఎన్ఎమ్‌లను పని చేస్తున్న వారందరికీ ఎటువంటి రాత పరీక్షలు నిర్వహించకుండా అనుభవం ప్రకారం రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ నాయకులు నోముల రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎమ్‌లను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటీయుసి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ మణిధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 16 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తాటిపూడి రమేష్, ఏఎన్ఎమ్‌లు వీరభద్రమ్మ, సమ్మక్క, భూదేవి, పూర్ణ, నర్సమ్మ, తిరుపతమ్మ, గంగమ్మ, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

నిష్పక్షపాతంగా సర్వే చేయాలి

- సొంత జాగా ఉండి ఇల్లు లేనివారికే గృహలక్ష్మి
- ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఇల్లందు

గృహలక్ష్మి పథకం పేరిట నూతన గృహ నిర్మాణ పథకానికి సంబంధించిన సర్వేనిష్పక్ష పాతంగాచేయాలని మున్సిపల్ చైర్మెన్ వెంకటేశ్వరరావు అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఈ పథకం వర్తించనున్నది. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇంటి నిర్మాణలకు మూడు లక్షల ఆర్థిక సాయం అందించనున్నది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం రూపొందించింది. మార్గదర్శకాలు వార్డ్ ఆఫీసర్‌లోకి తెలియజేయుటకు సోమవారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారికి విధి విధానాలు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఇల్లందు మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ సూచన మేరకు మున్సిపల్ కౌన్సిలర్ల సహకారంతో నిర్పక్షపాతంగా సర్వే నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేయాలని తెలిపారు. గృహలక్ష్మి పథకం ఎంతో గొప్పదని కొనియాడారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ గృహలక్ష్మి లబ్ధిదారులకు కుల ధృవీకరణ, పత్రం ఖాళీ స్థలం సంబంధించిన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ తప్పనిసరిగా ఉండాలని, మీ ఇంటికి సర్వేకి వచ్చిన వార్డ్ ఆఫీసర్లకు చూపెట్టాలని తెలిపారు. కుల ధృవీకరణ పత్రం లేనిచో వెంటనే అప్లై చేసి మా వద్దకు పట్టుకొస్తే ఒక్కరోజులో ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కుమార్ స్వామి, ఎంపీడీవో, డీఈ నవీన్, వార్డ్ ఆఫీసర్లు వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట

మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మహిళలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. హైదరాబాద్ నడబొడ్డున కోట్ల రూపాయలతో అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే రాష్ట్ర సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, అన్నపురెడ్డిపల్లి ఎంపీపీ సున్నం లలిత, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, కొయ్యల అచ్యుత్ రావు, సర్పంచ్ సున్నం రాము, ఉప సర్పంచ్ దారా యుగంధర్, పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, వెంపటి భారత్, రావూరి వీరయ్య, అబ్దుల్ జిన్నా బాల శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





35 లీటర్ల గ్లైపోసెట్ పట్టివేత

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని చిన్న ఆర్లగూడెం గ్రామంలో రైతులకు విక్రయిస్తున్న నిషేధిత 35 లీటర్ల గ్లైపోసెట్ ముందును వ్యవసాయ అధికారులు సోమవారం పట్టుకున్నారు. గార్ల మండలం పాత పోచారం గ్రామానికి చెందిన రేఖం రామకృష్ణ బొందిలి నాగరాజులు రైతులకు నిషేధిత గ్లైపోసెట్ ముందును విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు వ్యవసాయాధికారి నవీన్ కుమార్, ఏఈఓలు బాలాజీ, ప్రవీణ్‌లు చిన్న ఆర్లగూడెం గ్రామం వెళ్లి నిషేధిత ముందు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు 35 లీటర్ల గ్లైపోసెట్ స్వాధీనం చేసుకొని నిషేధిత మందు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గ్లైపోసెట్‌ను పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వ్యవసాయాధికారి నవీన్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేశవరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

- ఆర్‌డీఓ మంగిలాల్



నవతెలంగాణ-దుమ్ముగూడెం

గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆర్‌డీఓ మంగిలాల్ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ సమావేశపు మందిరంలో గృహలక్ష్మి విధి విదానాల పై అధికారులు అవగాహన కల్పించారు. లబ్దిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ ముత్యాలరావు, డీటీ మణిధర్, ఆర్ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్యలతో పాటు ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వారావుపేట తహసీల్దార్‌గా క్రిష్ణ ప్రసాద్



నవతెలంగాణ-అశ్వారావుపేట

నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలానికి ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తహసీల్దార్‌ను నియమించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన బదిలీల్లో చుంచుపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఖమ్మం కేడర్‌కు చెందిన తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్‌ను భద్రాచలం బదిలీ చేసారు. ఆయన అక్కడ విధుల్లో చేరకుండా సెలవు పెట్టినట్లు సమాచారం. కాగా నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో 15 రోజులుగా తహశీల్దార్ లేకుండానే పాలన సాగింది. ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో అనేకమంది ఆశావాహులు ధృవీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అవి గుట్టలు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. ఈ క్రమంలో క్రిష్ణ ప్రసాద్‌ను అశ్వారావుపేటకు మారుస్తూ సోమవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

కలెక్టర్‌ను కలిసిన కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్స్



నవతెలంగాణ-పాల్వంచ

ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రియాంక ఆలాను కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 5, 6 ఏడవ దశ చీఫ్ ఇంజనీర్స్ ఎం.ప్రభాకర్ రావు, పి.వెంకటేశ్వర్లు సోమవారం కలెక్టరేట్‌లో చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎస్ఎన్ఎస్ శేఖర్, ఏడీఈలు వై.వెంకటేశ్వర్లు, డి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఈ ఎంపీడీవో మాకొద్దు...

- మండల పరిషత్ పాలకుల ఏకగ్రీవ తీర్మానం
- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆళ్ళపల్లి (గుండాల)

గుండాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముక్తి సత్యం అధ్యక్షతన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. అందులో భాగంగా గుండాల ఎంపీడీవోగా కొనసాగుతున్న ఎస్.వి.సత్యనారాయణ మండల అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక మండల ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా ఏకపక్షంగా వివరించటం, బీసీ కార్పొరేషన్ రుణాలు ఏకపక్షంగా ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం, ట్రైకార్ రుణాలు మంజూరై ఏడాది గడుస్తున్నా లబ్దిదారులకు ఇంత వరకు సమాచారం ఇవ్వకపోవడం, తదితర కారణాలు... ఎంపీడీవో నిర్లక్ష్యంతో మండల అభివృద్ధి కుంటుపడుతుందని ఈ అధికారి మా మండలానికి అవసరంలేదని మండల పరిషత్‌లోని పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా సరెండర్ చేస్తూ తీర్మానించడం జరిగిందని గుండాల ఎంపీపీ ముక్తి సత్యం తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు కల్తీ కృష్ణారావు, కల్తి రాజేశ్వరి, పద్మ, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



11వ వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లించాలి

- ఉన్నతాధికారులకు మెమోరాండం

నవతెలంగాణ-మణుగూరు

11వ వేజ్ బోర్డ్ ఏరియాస్ వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సెంట్రల్ కమిటీ పిలుపులో భాగంగా మణుగూరులోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్‌ల వద్ద 11వ వేజ్ బోర్డ్ ఏరియర్స్ చెల్లించాలని ఉన్నతాధికారులకు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు బకాయిలు ఆగస్టు నెల వేతనాలతో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెల వేతనంతో పాటు ఏరియర్స్ బకాయిలు చెల్లించాలని కోరుతూ కోల్ ఇండియా సర్క్యులర్ జారీ చేసిందని అన్నారు. కానీ సింగరేణి యాజమాన్యం ఇంతవరకు ఏరియర్స్ బకాయిలు సింగరేణిలో కార్మికులకు ఆగస్టు నెల వేతనంతో చెల్లింపు పైస్పష్టత ఇవ్వలేదని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్, జాయింట్ సెక్రటరీ, జి.పుల్లారావు, ట్రెజరర్ ఆవుల నాగరాజు, రవికుమార్, ఆంథోని, రవి, సాయి, ప్రకాష్, చారి, బొక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూరపాటిని సన్మానించిన దోసపాటి



నవతెలంగాణ-అశ్వాపురం

భారజల కర్మాగార ఉద్యోగ సంఘం ఎన్నికలలో టీఎన్‌టీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎమ్ఎస్ కూటమి తరఫున అధ్యక్షుడిగా పోటీచేసి మూడు వందల పై చీలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన కూరపాటి శ్రీనివాస్‌ను సోమవారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, దోసపాటి రంగారావు, చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దోసపాటి పిచ్చేశ్వర రావు గౌతమీ నగర్ కాలనీలో శాలువా కప్పి, పూల మాలలతో, ఘనంగా సత్కరించారు. అనంతరం ఓ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారజల ఉద్యోగులు ఎంతో చాక చక్యంతో సమర్థుడైన నాయుకున్ని ఎన్నుకు న్నారని ఉద్యోగులను కొనియాడారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రెసి డెంట్‌గా బాధ్యతలు చేపట్టిన మీరు ఉద్యోగుల నమ్మకానికి అనుగుణంగా యాజ మాన్యం దగ్గర ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 15 ఆగస్టు 2023



నియోజకవర్గ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం మహాసభ కరపత్రాన్ని చర్ల ప్రెస్ క్లబ్లో రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భద్రాచలం నియోజకవర్గం ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు హాజరవుతున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ మహాసభకు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, సహాయ కార్యదర్శి సాయి సంపత్ రెడ్డి, సభ్యులు ఇనుగుర్తి ప్రసాద్ యాదవ్, మహబూబ్ పటాన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏసీ శిక్షణతో ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యం సాధించాలి

- శిక్షణా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎన్ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రాజు

నవతెలంగాణ-చంద్రుగొండ



ఎన్ఏసీ శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని వృత్తి నైపుణ్యం సాధించాలని ఎన్ఏసీ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాజు కార్మికులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో, ఏఎంసీ మార్కెట్ యార్డ్లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్స్ (ఎన్ఏసీ) కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను ఎన్ఏసీ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కార్మికుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం భవన నిర్మాణం, పెయింటింగ్, కార్మికులు శిక్షణలో పొందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏఎంసీ మార్కెట్ యార్డులో మహిళల కుట్టు మిషన్ శిక్షణ తరగతులను పరిశీలించారు. అనంతరం మహిళలు శిక్షణలో నేర్చుకున్న విషయాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారందరినీ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఎన్ఏసీ, కార్మిక శాఖ, సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెంటర్ ఇన్చార్జి ఏ రవీందర్, భవన నిర్మాణ శిక్షణ అధికారి ప్రభాకర్, కుట్టు శిక్షణ అధికారి ఎన్ బేబి పాల్గొన్నారు.

"హర్ ఘర్ తిరంగా" ప్రచారంలో 141 బెటాలియన్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం వద్ద సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దార్, కమాండెంట్ 141 బిఎన్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జవాన్లు వారి కుటుంబ సభ్యులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లు భారత్ మాతాకీ జై నినాదాలతో నగరాలు, గ్రామాలు, పట్టణాలలో పర్యటించారు. మహదేవపురం గ్రామ సర్పంచ్ నుపా సుమిత్ర, గ్రామస్తులతో కలిసి జెండాను ఎగురవేసి, గ్రామస్తులకు భారత త్రివర్ణ పతాకాన్ని అందించారు. పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచారు. ఇది కాకుండా, 141 బిఎన్లకు చెందిన అధికారులు, జవాన్లు, స్థానిక ప్రజలతో కలిసి "హర్ ఘర్ తిరంగా" ప్రచారంలో చర్లలోని గాంధీ చౌక్ వద్ద త్రివర్ణ పతాకంతో జెండా మార్చ్ చేపట్టారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ లక్ష్యాన్ని నెరవేర్చడానికి, ప్రతి పౌరుడి హృదయాలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి అలాగే జాతీయ జెండాపై అవగాహన పెంచడానికి గ్రామాలు, పట్టణాలలో 141 బిఎన్, సిఆర్పిఎఫ్ కింద ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రచారం ప్రారంభంలో ప్రశాంత్ దార్, కమాండెంట్ 141 బిఎన్, సీఆర్పీఎఫ్ దేశ స్వాతంత్ర్య కథతో పాటు త్రివర్ణ పతాకం ప్రాముఖ్యతను వివరించారు. 100 సంవత్సరాలకు పైగా బ్రిటీష్ పాలన తర్వాత మన భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందిందని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సూచనల మేరకు భారతదేశమంతటా "స్వాతంత్ర్య అమృత మహోత్సవం" జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 141 బిఎన్ కమాండెంట్ ప్రశాంత్ దార్, సెకండ్ ఇన్ కమాండ్ కమల్వీర్ యాదవ్, సెకండ్ ఇన్ కమాండ్ ప్రీత సి, డిప్యూటీ కమాండెంట్ ఎస్.సింగరవేల్, సీనియర్ డాక్టర్ బి.కల్పన మెడికల్ ఆఫీసర్, హేమంత్ కుమార్ శర్మ, అస్ట్ కమాండెంట్ అరుణ్ కుమార్, ఎం. అసిస్టెంట్ కమాండెంట్, ఇన్స్పెక్టర్/జిడి నంద్లాల్ తివారీ, సన్నాఫ్ జీడి మనోజ్ కుమార్ తివారీ, జవాన్లు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-పినపాక

పినపాక పీహెచ్సీ వైద్యాధికారిని దుర్గా భవాని ఎల్చిరెడ్డిపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో సోమవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిరువ్యాధులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, దోమతెరలు వాడకంపై ఆరోగ్య విస్తరణాధికారిని దుర్గా భవాని సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. బాలికలు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కండ్ల కలక వ్యాధి ఇప్పుడు తీవ్రంగా విజృంభిస్తుందన్నారు. దీనిపై అవగాహన కల్పించారు. పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆళ్ళపల్లి(గుండాల) గుండాల మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మనీష్ రెడ్డి సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేసి, మందులు ఇవ్వడం జరిగింది. అలాగే రక్త టీ హబ్ కోసం రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ఇంటింటి సర్వే నిర్వహించి ఇండ్లలోని నీటి నిల్వ లను పరిశీలించి దోమల లార్వా ఉన్న వాటిని శుభ్రం చేసుకోవాలని సూచించడం జరిగిందని వైద్యులు తెలిపారు. వైద్యాధికారి వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.




సెయింట్ పాల్స్లో ఘనంగా ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ను భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి ఎస్.సమ్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 150 పైగా ప్రదర్శించబడిన విద్యా వైజ్ఞానిక అంశాలను పరిశీలించి, పాఠశాలకు ఉన్న జాతీయస్థాయి గత అనుభవాలను ప్రస్తావిస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్, పాఠశాల హెడ్ మాస్టర్ డాక్టర్ కే అబ్రహం, డాక్టర్ కే.రాధ మంజరిలను అభినందిస్తూ, విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు జే.పద్మ చుక్కా శ్రీనివాస్, జయ బాబు, రిటైర్డ్ ఎంఈఓ రామ్మోహన్, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అబ్రహం, హెడ్ మాస్టర్ డాక్టర్ కే.రాధా మంజరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి నూతన ఆవిష్కరణలకు నాంది పలికేలా, భవిష్యత్ తరాలకు భావి శాస్త్రవేత్తలను అందించే ప్రయత్నంలో పాలుపంచుకున్న విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించారు. చివరగా విద్యార్థుల భాగస్వామ్యానికి మార్గాన్ని చూపిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సంక్షేమం నిరంతరం

- 300 మంది వృత్తిదారులకు లబ్ది
- ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-అశ్వారావుపేట

సంక్షేమ పథకాలు అమలు నిరంతరం ఉంటుందని, మొదటి విడత రాని వాళ్ళు నిరాశ పడాల్సిన అవసరం ఏమాత్రం లేదని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా అమలు చేస్తున్న వెనుకబడిన కులాల చేతి వృత్తి దారులకు రూ.లక్ష ఋణం అందజేసే కార్యక్రమాన్ని సోమవారం అశ్వారావుపేటలోని గిరిజన భవన్లో నియోజక వర్గం మండలాల లబ్ధిదారులకు అందజేసారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి ఇనపనూరి ఇందిర అధ్యక్షతన జరిగిన చెక్కులు పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎందరో ముఖ్యమంత్రులు పరిపాలన చేసినప్పటికీ సీఎం కేసీఆర్ అంత ప్రజారంజకంగా ఎవరూ పాలన చేయలేదని అన్నారు. అనంతరం బీసీ సంక్షేమ జిల్లా అధికారిని ఇందిర మాట్లాడుతూ రూ.లక్ష పథకానికి ఎంపికైన ప్రతీ లబ్ధిదారుల వృత్తి సామగ్రి కొనుగోలు చేసుకుని ఆర్థికంగా సాధికారత సాధించాలని అన్నారు. పరిశ్రమల జిల్లా జనరల్ మేనేజర్, దళిత బంధు నియోజక వర్గం ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ మాట్లాడుతూ సూక్ష్మ ఋణాలుతో చేతివృత్తులు అభివృద్ధి చేసుకుని ఆర్థిక పురోభివృద్ధి సాధించినప్పుడు ఏ పథకానికి అయినా సార్థకత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అశ్వారావుపేట, పేరాయిగూడెం సర్పంచ్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమం...పార్టీ ప్రచారం

బీసీ లబ్దిదారుల చెక్కులు పంపిణీలో రసాభాస

బీసీ లబ్దిదారులకు రూ.లక్ష చెక్కులు పంపిణీలో ఎన్నికల ప్రచారంలా మరొక్క సారి సీఎం, ఎమ్మెల్యేని గెలిపించాలని అశ్వారావుపేట జెడ్పీటీసీ వరలక్ష్మి చేసిన ప్రసంగానికి అభ్యంతరం తెలిపిన అశ్వారావుపేట మండల పరిషత్ కాంగ్రెస్ కో - ఆప్షన్ సభ్యుడు ఎస్.కే పాషాపై బీఆర్ఎస్ చెందిన నక్కా రాంబాబు, యుగంధర్ దురుసుగా ప్రవర్తించారు. దీంతో స్వల్ప రసాభాస చోటు చేసుకుంది. అప్రమత్తం అయిన పోలీస్ సిబ్బంది ఆయనను బయటకు పంపారు. వాస్తవానికి ఇది ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే చెక్కులు పంపిణీ. ప్రొటోకాల్ ప్రకారం పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను, అధికారులను మాత్రమే వేదికపై ఆహ్వానం పలుకుతారు. కానీ అశ్వారావుపేట ఎంపీపీ శ్రీరామ మూర్తి అయిదు మండలాలు ప్రజాప్రతినిధులను, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముందుగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీడీఓ, తహశీల్దార్ లను వేదిక పైకి పిలిచారు. మొదటిగా అశ్వారావుపేట జెడ్పీటీసీ వరలక్ష్మి మాట్లాడుతూ పథకాలు అన్నీ బాగున్నాయని, కావున మళ్ళీ సీఎం, ఎమ్మెల్యేలను గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రసంగంలా కొనసాగించారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ కో - ఆప్షన్ సభ్యుడు పాషా ఇది ఎన్నికల ప్రచారం కాదని, ప్రభుత్వం కార్యక్రమం అని అభ్యంతరం తెలిపారు. దీంతో దమ్మపేట కు చెందిన యుగంధర్, అశ్వారావుపేటకు చెందిన నక్కా రాంబాబు అనే బీఆర్ఎస్ కార్యకర్తలు నీవు ఎవరు ఇక్కడ మాట్లాడటానికి అంటూ ఎదురు దాడికి దిగారు. ఇది గమనించిన పోలీస్ సిబ్బంది ఇరువురిని విడదీసి గొడవ పెద్దది కాకుండా చేసారు. ఇలాంటి వారి వల్ల ఎమ్మెల్యే మెచ్చా అప్రతిష్ఠ పాలు అవుతున్నారని కొందరు గుసగుసలు ఆడారు.




గృహలక్ష్మి నిబంధనలు సడలించాలి

- ఇంటి రిజిస్టర్ పట్టా కావాలనే నిబంధన సరైంది కాదు
- 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ

నవతెలంగాణ-కొత్తగూడెం



గృహలక్ష్మి పథకంలోని ఇంటి స్థలానికి రిజిస్టర్ పట్టా కావాలనే నిబంధనను రామవరం ప్రాంతానికి సడలింపు ఇవ్వాలని 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన డ్వాక్రా గ్రూపుల మహిళల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గృహలక్ష్మి ఇళ్లను మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ మహిళలు కవిత, సునీత, బేగం, సింధు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్కు బురదనీరు పోస్ట్

- మారని కిన్నెరసాని నీటి సరఫరా తీరు
- ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం పట్టం ప్రజలకు తాగునీరు అందించే కిన్నెరసాని మంచినీటి స్థానంలో మురికినీరు సరఫరా అవుతుందని దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి సహనానికీ కూడా ఓ హద్దు ఉంటుందని, వారు తిరగబడక ముందే ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మెలుకోవాలని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గత కొద్దిరోజులుగా ఈ సమస్యపై ప్రజలు చేస్తున్న ఫిర్యాదు మేరకు పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీసు ఎదుట సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పట్టించుకోవాలని కోరుతూ బురద నీటి పరిస్థితిని వివరించేందుకు పోస్టాఫీసులో పోస్ట్ ద్వారా పంపించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము గతంలో అనేక మార్లు ఈ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, పైప్ లైన్లు లీకేజ్ అవ్వడంతో మంచినీటి పైపు లైన్ల ద్వారా కలిసిపోయి బురదనీరు సరఫరా అవుతుందని వివరించారు. దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పలు వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి నీటిని మీ కుటుంబ సభ్యులు సేవిస్తారా....? అని నిలదీశారు. వెంటనే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, లేదంటే ఈ నెల 16వ తేదీన ప్రజలను సమీకరించి మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, ధూమల రాకేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలన

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరంలోగల మాత, శిశుఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకం అలా ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం రాత్రి ఆసుపత్రిని సందర్శించి, వార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. విధులు నిర్వహించే సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంచాలని చెప్పారు. విధులు నిర్వహించే సిబ్బంది డ్యూటీ చార్టులు నోటీసు బోర్డులో ఉంచాలని చెప్పారు. సమయాపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సింగరేణి ప్రయివేటీకరణకు అడ్డుకట్ట వేయాలి

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియూ) రాష్ట్ర కార్యదర్శి మందా నర్సింహారావు

నవతలెంగాణ-కొత్తగూడెం



కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యల వల్ల సింగరేణి సంస్థ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక చైతన్యం కోసం నవతెలంగాణ చేస్తున్న కృషి అభినందనీయం. మరింత వేగంగా ప్రయివేటీకరణ దిశగా వెళుతున్న సింగరేణిని కాపాడుకోవాలి. దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి అనేక అవార్డులు సొంతం చేసుకుంది. రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. ఆదేతీరుగా బొగ్గు రవాణ చేస్తుంది. ఇలాంటి ప్రభుత్వం రగం సింగరేణిని ప్రయివేటీ కరణకు కేంద్రం కుట్రలు చేస్తున్న తీరును కార్మికులు గమనించాలి. ఎలాంటి అనుభవంలేని వారికి బొగ్గు బ్లాకులు ఇస్తున్న సరికాదు. తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పగించాలి. కొత్త బ్లాకులు లేకుంటే సింగరేణికి మనుగడలేదు. వారని చైతన్యపరిచే విషయంలో నవతెలంగాణ కృషి శ్లాఘనీయం.

నేతాజీ యువజన సంఘం సమాజ సేవలు అభినందనీయం

- డాక్టర్ సోమరాజు దొర
- ఘనంగా సంఘం ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-పాల్వంచ



నేతాజీ యువజన సంఘం సమాజ సేవలు అభినందనీయమని డాక్టర్ సోమరాజు దొర అన్నారు. నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవం పండుగలా జరిగింది. సంఘం కార్యవర్గ బృందం, ప్రముఖుల మధ్య వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం నేతాజీ యువజన సంఘం 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని ఆ సంఘం కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్జేకే అహ్మద్ అధ్యక్షత వహించగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ కె.స్వాతి, డాక్టర్ నామా బుచ్చయ్య, తానా ఫౌండేషన్ మాజీ ట్రస్టీ రామ్ శెట్టి సుమంత్ హాజరై నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేశారు.

వైద్యులను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా" సోమరాజు దొర మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అహ్మద్ నేతృత్వంలో సంఘం సేవలను మరింత విస్తృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పలువురు కళాకారుల పాటలతో సభా ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ నుమాన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ అక్బర్, సీనియర్ పాత్రికేయులు యం.డి. జైనుల్లా, కళాకారులు రఘు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యం.డి.మంజూర్, న్యూ లైఫ్ సొసైటీ చైర్మన్ సాలి భాస్కర్, జనసేన పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు రాంబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు ఖాసీం, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి లోపాలను సరి చేయాలి

- రాష్ట్ర నాయకులు పుల్లయ్య

నవతెలంగాణ అశ్వారావుపేట



ధరణి లోపాలను సరిచేసి రైతులకు వారసత్వ పట్టాలు ఇచ్చి ఆర్థిక ఇబ్బందుల నుండి రక్షించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సంఘం మండల కమిటీ సమావేశాన్ని సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో మండల అధ్యక్షుడు తగరం జగన్నాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ తాతల వారసత్వంగా ఉన్న పట్టా భూములకు సైతం ధోరణి లోని సాంకేతిక కారణాలతో నేడు పట్టాలు పొందలేక పోవడం రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తరతరాలుగా సాగు చేస్తూ,పూర్వ పట్టాలు ఉన్నప్పటికి నేడు ఆధారాలు లేకపోవడంతో అందులో ఆయిల్ ఫాం లాంటి ఉద్యాన పంటలు సాగు చేసినా ప్రభుత్వ రాయితీలు పొందలేక ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్నారని విచారం వ్యక్తం చేసారు. ఇటీవల సంభవించిన వర్షాలకు నష్టపోయిన రైతుల వంట సర్వే చేయడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలం అయిందని అన్నారు. సాగులో ఉన్న ప్రతీ పోడు దారునికి పట్టాలు ఇవ్వాలని,పట్టాలు ఇచ్చిన వాటిల్లో కొలతల్లో వ్యత్యాసం ఉందని వీటిని సరిచేసి గిరిజన రైతులకు న్యాయం చేయాలన్నారు. లక్ష రూపాయలు రుణం మాఫీని వడ్డీతో సహా ఏక సమయంలో రద్దు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గడ్డం సత్యనారాయణ, కలపాల భద్రం, గడ్డం వెంకటేశ్వరరావు,సీసం రాముడు లు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-టేకులపల్లి



తెలంగాణ ప్రభుత్వం ఏఎన్ఎం నోటిఫికేషన్ రద్దు చేసి, రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న 4500 మంది 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. ఆగష్టు 4 నుండి రోజు వారి నిరసనలు చేస్తున్నామని, కరోనా కాలంలో మా ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడడంలో ముఖ్య పాత్రా పోషించామని, గత 15 సవంత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నామని, మా సర్వీసును ప్రభుత్వం గుర్తించి, క్రమబద్ధి కరీంచాలని మేము ప్రభుత్వాన్ని నిరసనలు ద్వారా తెలుపుతున్నామన్నారు. ఆగష్టు 15న మాకు శుభ వార్త అందిస్తారని, లేని యెడల ఆగష్టు 16 నుండి 4500 మంది సమ్మెకి దిగుతామని, సమ్మె నోటీసు కూడా అన్ని జిల్లాలలో, మండలాల్లో ఉన్న తహసీల్దార్లకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధక్షురాలు బి.లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి, స్వప్న, అరుణదేవి, స్రవంతి, అరుణకుమారి, వెంకట రమణ, లక్ష్మి బాయ్, సుజాత, అనసూర్య, మానస తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ కమిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని, ఎటువంటి రాత పరీక్షలు నిర్వహించకుండా, అనుభవం ప్రకారం రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యే పొడెం వీరయ్యకి రాష్ట్ర రెండోవ ఏఎన్ఎం యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, బల్ల సాయికుమార్, నోముల రామిరెడ్డి, రెండవలు ఏఎన్ఎంలు సారిక, బాలనాగమ్మ, రాజమ్మ, వీరభద్రమ్మ, శ్యామల, అనిత, సుజాత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు ఏరియాను సందర్శించిన అధికారులు

నవతెలంగాణ-మణుగూరు



సింగరేణి కాలరీస్ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర రెడ్డి, ఇంచార్జ్ జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, సంబంధిత అధికారులతో సోమవారం మణుగూరు ఏరియా పీకే ఓసి-2, పీకే ఓసి-4, ఎంఎన్జీఓసీ వ్యూ పాయింట్ కేసీహెచ్పీను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. పంపుల పంపింగ్ కెపాసిటీ పెంచుకోవాలని, అలాగే ఎక్కువ పంపులు పెట్టి నీటిని బయిటికి పంపించాలని అక్కడ అధికారులను సూచించారు. అనంతరం ఓసి-4లో క్వారీలోని కోల్ బెంచ్ని పరిశీలించి, జి-7 గ్రేడ్ బొగ్గు అందుబాటులో వచ్చే అవకాశం ఉన్నందున మెషీన్లు ఉపయోగించి థిక్ సీమ్ నుండి బొగ్గును అందుబాటులో తీసుకురావాలన్నారు. దుర్గా కంపెనీ ఓబి కాంట్రాక్ట్ వారి ద్వారా పనులు త్వరతగతిన పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఓసీ-4లో ప్రీ-వే బిన్ లారీ కోల్ బంకర్ ఎరక్షన్కు సంబంధించిన పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి అవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కేసిహెచ్పీలో లైన్ 4 వ్యాగన్ లోడింగ్ను సందర్శించి, బొగ్గు రవాణా తీరును పరిశీలించారు. కొండాపురం మైన్ నుంచి రోజుకు 600 టన్నులు బొగ్గు ఉత్పత్తి అయ్యేలా చూడాలని అన్నారు. సంబంధిత రూఫ్ సపోర్ట్ బోల్టింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పీకేఓసీ లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంఎన్జీఓసీ శ్రీనివాస చారి, ఏరియా ఇంజినీర్ నర్సి రెడ్డి ఏజీఎం(సివిల్), డి.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ మేనేజర్ పికేఓసీ రాంబాబు, డీజీఎం (కేసిహెచ్పీ) మధన్ నాయక్, మేనేజర్ ఓసీ-4 డీ.శ్రీనివాస్, బైరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, అబ్దుల్ ఇబిరుద్దీన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు భవిత సెంటర్లో ఫిజియోథెరఫీ సేవలు

నవతెలంగాణ-చుంచుపల్లి

బాబు క్యాంపు జీపీఎస్ స్కూల్ భవిత సెంటర్లో దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును చుంచుపల్లి మండల ఎంఈఓ ఝుంకిలాల్ సందర్శంచారు. ప్రతి సోమవారం చుంచుపల్లి మండలం భవితసెంటర్లో 18 సంవత్సరాల లోపు వయస్సు గల దివ్యాంగ పిల్లలు ఈ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీదేవి, రిసోర్స్ పర్సన్లు పి. సిద్దయ్య, ఆర్.సంతోష్ కుమార్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాలతి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరులో సగభాగమై...



బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టేందుకు, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో పోరాటం చేశారు. తమ పోరాట పటిమను, తెగువను చూపించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. అయితే స్వాతంత్ర్య సమరయోధులు అంటే ముందుగా అందరికీ గుర్తుకొచ్చేది గాంధీ, నెహ్రూ మాత్రమే. కానీ.. మన భారత మహిళలు కూడా ఎందరో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. వారి గురించి మాత్రం పెద్దగా ఎవరికీ తెలియదు. ఎన్నో ఆంక్షలు ఉన్న ఆ రోజుల్లోనే మహిళలు ధైర్యంగా అడుగు బయటకు పెట్టి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు నిండినా ఇప్పటికీ మహిళలకు సరైన గుర్తింపు లేదు. వివక్ష, అణిచివేత, హింసకు గురవుతూనే ఉన్నారు. అందుకే మహిళా సమానత్వం కోసం, హింస లేని సమాజం కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు స్వాతంత్ర్య దినం సందర్భంగా ఆ మహిళల పోరాట పటిమను ఒక్కసారి గుర్తు చేసుకుందాం. వారు చూపిన పోరు బాటలో నడుద్దాం.

దుర్గాబాయి దేశ్‌ముఖ్

భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త. చెన్నై, హైదరాబాదులలో ఆంధ్ర మహిళా సభలను స్థాపించి మహిళా చైతన్యానికి మారుపేరుగా నిలిచారు. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారు. భారతదేశం రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలిగా కూడా ఈమె ఉన్నారు. సేవకు మారుపేరుగా దుర్గాభాయిని పిలిచేవారు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్‌కు మొదటి చైర్మన్‌గా కూడా వ్యవహరించారు. దుర్గాభాయి దేశ్ ముఖ్ దేశం కోసం, మహిళల కోసం చేసిన సేవల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

'భికాజీ రుస్తుం కామా'

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్సీ మహిళ. ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు మాత్రమే కాదు, లింగ అసమానతలను నిర్మూలించడానికి తన జీవిత కాలమంతా పోరాడిన యోధురాలు. 1906లో జర్మనీలోని స్టుట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ సమావేశంలో భారత జెండాను ఎగురవేసిన ధీశాలి భాకాజీ కామా. 1896లో బొంబాయిలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. రోగగ్రస్తులకు సేవలు చేస్తున్న సమయంలో ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకింది.1901 చికిత్స కోసం ఇంగ్లండ్‌కు వెళ్లారామె. అక్కడున్న భారత స్వాతంత్ర్యోద్యమ కర్త శాంయజీ కృష్ణవర్మ చేత ప్రభావితమై, 1905లో దాదాభాయ్ నౌరోజీకి సహాయకురాలిగా ఇండియన్ హోం రూల్ సొసైటీని స్థాపించారు. అయితే బ్రిటన్ వ్యతిరేక చర్యలు చేయనని హామీ ఇస్తే గాని ఇండియాకు వెళ్ళనీయనంది బ్రిటీష్ ప్రభుత్వం. దీంతో భికాజీ ఇంగ్లండ్ వదలి పారిస్ నగరంలో నివాసం ఏర్పరచుకున్నారు. 1907 ఆగష్టులో జర్మనీలోని స్టుట్‌గార్ నగరంలో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ కాన్ఫరెన్స్‌కు వెళ్ళి మనదేశ స్వాతంత్ర్యం కోసం వారి మద్దతు కోరారు. మనదేశానికొక పతాకం ఉండాలని, దామోదర్ వినాయక్ సావర్కర్‌తో కలసి ఒక త్రివర్ణ పతాకాన్ని తయారుచేసి ఆ సమావేశంలో ప్రదర్శించారు.



ప్రస్తుత మన జాతీయ పతాకానికి ప్రథమ రూపం భికాజీ కృషే. మొదటి ప్రపంచ యుద్ధంలో భికాజీ ఫ్రాన్స్‌లో నిర్బంధించబడ్డారు. యుద్ధానంతరం ఫ్రాన్స్‌లోనే వుండి, మన స్వాతంత్ర్యం కోసం వ్యాసాలు రాస్తూ, ప్రసంగాలు చేస్తుండేవారు. 1935 తీవ్రమైన అస్వస్థతకు గురై భారతదేశం తిరిగివచ్చి 1936లో మరణించారు. తన యావదాస్తిని ఆవాబాయి పెటిట్ అనాథ శరణాలయానికి దానం చేసిన మహోన్నతురాలు ఈమె. ఇంతటి గొప్ప దేశ భక్తురాలి గుర్తుగా 1962లో భారత ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1997లో మన కోస్ట్ గార్డ్ లోని అతివేగపు గస్తీ నౌకకు ఆమె పేరు పెట్టారు.

అనిబిసెంట్

బ్రిటిష్ సామ్యవాది, మహిళాహక్కుల ఉద్యమవాది, రచయిత. గొప్ప వాక్పటిమ కలిగిన వ్యక్తి అనిబిసెంట్. ఈమె ఐరిష్ జాతికి చెందిన మహిళ. లండన్‌లోని క్లఫామ్‌లో 1847 అక్టోబరు 1న జన్మించారు. 1933 సెప్టెంబరు 20న తమిళనాడులోని అడయారులో మరణించారు. ఈమె మహిళల హక్కుల ఉద్యమకారిణి, రచయిత్రి, మంచి వక్త. ఐర్లాండ్, భారతదేశాల స్వాతంత్ర్యం, స్వయంపాలన కొరకు పోరాడి స్వయం పాలన ఉద్యమం స్థాపించిన మహోన్నత త్యాగశీలి. 1867 డిసెంబరులో తన 19వ ఏట, తల్లి కోరికమేరకు ఫాదర్ ఫ్రాంక్ బిసెంట్‌ని ఆమె పెండ్లి చేసుకున్నారు. అంతవరకూ అనీగా పిలవబడిన ఆమె వివాహంతో అనిబిసెంట్‌గా మారారు. ఈమె 1874లో ఇంగ్లాడులోని నేషనల్ సెక్యులర్ సొసైటీ అనే సంస్థలో చేరారు. లా అండ్ రిపబ్లిక్ లీగ్‌ని స్థాపించి పోలీసుల అత్యాచారాలకు బలైన కుటుంబాలకు సేవచేశారు. వారికోసం పోరాడారు. అలాగే ఆమె థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకురాలు. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళ అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. 1906లో ఇండియన్ హోమ్ రూల్ లీగ్‌ను ఆమె స్థాపించారు. ఆ సమయంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు

భారత కోకిలగా పేరొందిన సరోజినీ నాయుడుకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు. అలాగే స్వతంత్ర భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ కూడా. 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో బెంగాళీ బ్రాహ్మణ కుటుంబంలో ఆమె జన్మించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆమె పాత్రమరువలేనిది. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఆమె ప్రముఖ పాత్ర పోషించారు.

ఝాన్సీ రాణీ లక్ష్మీబాయి

ఈమె అసలు పేరు మణికర్ణిక. ఝాన్సీ రాజు బాజీరావు పీష్వాను వివాహం చేసుకున్నారు. అతని మరణం తర్వాత ఝాన్సీ రాజ్యానికి రాణి అయిన ఆమె పలు యుద్ధాల్లో ఆరితేరారు. దీంతో ఆమె ఝాన్సీరాణిగా పేరు పొందారు. ఈమె ధైర్యానికి మారు పేరు. కత్తి పట్టి కదనరంగంలోకి దూకిందంటే శతృవుల వెన్ను వణకాల్సిందే. 1857లో జరిగిన భారతదేశ తిరుగుబాటులో ఆమె ప్రముఖ పాత్ర పోషించారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం అది. ఆ తర్వాత అనేక సార్లు బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి చరిత్రకెక్కారు.

సుచేతా కృపలానీ

స్వాతంత్ర్య సమరయోధురాలు, రాజకీయవేత్త, ఉత్తర ప్రదేశ్‌కు మొదటి మహిళా ముఖ్యమంత్రి. సుచేతా కృపలానీ హర్యానాలోని అంబాలాలో ఓ బెంగాలీ కుటుంబంలో జన్మించారు. భారత జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాల్లో సుచేతా చురుకుగా పాల్గొనేవారు. క్విట్ ఉద్యమంలోనూ ఆమె చురుకైన పాత్ర పోషించారు. ఆ తర్వాత మహాత్మా గాంధీతో కలిసి పనిచేశారు.

అరుణ అసఫ్ అలీ

అరుణ అసఫ్ అలీ భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధురాలు, సామాజిక కార్యకర్త కూడా. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయపతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఈమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది. అరుణ హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాళీ బ్రహ్మసమాజ కుటుంబంలో జన్మించారు. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనీతాల్‌లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయమేర్పడి ఆ పరిచయం పెండ్లికి దారితీసింది. మతాల వేరు కావటంతో పెండ్లికి అరుణ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. అంతేకాదు ఇద్దరికీ వయసులో 20 ఏండ్లకు పైనే తేడా ఉంది. వీటన్నింటి పట్టించుకోని అరుణ 1928లో అసఫ్ అలీని వివాహమారాడు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో గర్వంగా జాతీయ జెండాను మోసినందుకు కాల్చి చంపేసి అస్సాంకు తొలి మహిళా అమరవీరురాలు కనక్లతా బారువా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితురాలై స్వాతంత్ర్యోద్యమంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్ ' మహిళాదళాల్లో చేరి.. క్యాప్టెన్ హోదా పొందిన కాన్పూర్ వాసి లక్ష్మీసెహగల్. దేశం కోసం అన్నీ వదులుకుని 1921లో గాంధీ స్ఫూర్తితో విదేశీ దుస్తులను తగలబెట్టిన ధీశాలి జానకీదేవి బజాజ్. 16 ఏండ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధైర్యశాలి బీహర్‌కు చెందిన తార్కేశ్వరి సిన్హా. అక్షరాలనే ఆయుధాలుగా మలిచి కవితలతో స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను రాజేసిన అక్షరశిల్పి కుంతల కుమారి సబత్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని జైలుజీవితాలన్ని అనుభవించిన అన్నపూర్ణ మహారాణా ఇలా ఎంతోమంది వీరవనితలు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. చరిత్రలో నిలిచిపోయారు. అంతేకాదు చరిత్రలోకి రాని ఎంతో మంది మహిళా మణులు తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారు. ఆడవాళ్ళు గడపదాటి బైటకు రాకూడదనే ఆంక్షలున్నా ఆరోజుల్లో దేశం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహామహోన్నత మూర్తులుగా చరిత్రలో నిలిచిపోయారు.

స్వాతంత్ర్య సమరభేరిలో సమయోచితంగా పోరాడిన మహిళామణులు ఎందరో ఎందరెందరో ఉన్నారు. కమలాదేవి ఛటర్జీ, అవిరాణి వాస్తవ, కమలానెహ్రూ, 'గాంధీబురి'గా పేరు గాంచిన మాతంగిని హజ్రా. ఒరిస్సాకు చెందిన మధర్ థెరిస్సాగా పేరొందిన ప్రభిత గిరి. 1857 నాటి గొప్ప తిరుగుబాటుదారులలో ముఖ్య పాత్ర వహించిన ముస్లిం మహిళ బేగం హజ్రత్ మహల్ ఇలా ఎందరో ఉన్నారు.



బీజేపీ వంద అబద్ధాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణకు చేసిన అన్యాయాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రూపొందించిన 'బీజేపీ వంద అబద్ధాలు' బుక్‌లెట్, సీడీని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రగతిభవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నాలుగు నెలలుగా బీజేపీ వైఫల్యాలను బట్టబయలు చేస్తూ వస్తోంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు మన్నె క్రిషాంక్, వై.సతీష్‌రెడ్డి, జగన్ మోహన్‌రావు, దినేష్‌చౌదరి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోడీ సర్కారు ఎలా మోసం చేసింది? తెలంగాణ ప్రజలకు హక్కుగా రావాల్సిన వాటిని ఎలా అడ్డుకుంటున్నారనే విషయాలను ఇందులో వివరించారు. బీజేపీ తప్పులను ప్రతీరోజు బయటపెడుతున్నామని తెలిపారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, భారంగా మారిన జీఎస్టీ, ప్రతీ ఇంటికి ఇంటర్నెట్ సదుపాయం, అందరికీ ఇల్లు, విభజన హామీల అమలు, బయ్యారం స్టీల్‌ప్లాంట్, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఎస్టీ రిజర్వేషన్లతో పాటు బీజేపీ నాయకుల అసలు రూపాన్ని ఈ క్యాంపెయిన్‌లో బయటపెట్టడం జరిగిందని వారు తెలిపారు. సోషల్ మీడియా కన్వీనర్లు చేపట్టిన 'బీజేపీ వంద అబద్ధాలు' క్యాంపెయిన్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. అబద్ధాల పునాదుల మీద రాజకీయం చేస్తున్న బీజేపీ అసలు రూపాన్ని ప్రజల ముందు ఉంచారని కొనియాడారు. బుక్‌లెట్, సీడీ ద్వారా బీజేపీ తప్పులను, వైఫల్యాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి వాస్తవాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తెలిసేలా చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, ఎంపీ బీబీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

అళహ సింగరాచార్యుల మృతికి కేటీఆర్ సంతాపం

ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ తెలుగు సంస్కృత భాషా పండితులు కండ్లకుంట అళహ సింగరాచార్యుల మతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం ప్రకటించారు. అళహ సింగరాచార్యుల కుమారుడు ఎడిటర్ కె.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జెండా పండుగకు సర్వం సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రగతి భవన్‌లో కూడా ఉదయం 9 గంటలకు ఆయన జెండాను ఎగరేస్తారు. అంతకుముందు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సీఎం సైనిక అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి 7 గంటలకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్... రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులను ఆమె ఆహ్వానించారు.

పంద్రాగస్టును పురస్కరించుకుని గోల్కొండ కోట, అసెంబ్లీ, సచివాలయం, గన్‌పార్కు, అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లు, చార్మినార్, పబ్లిక్ గార్డెన్, శాసనసభ, మండలి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. గోల్కొండ కోటతోపాటు సచివాలయంలోని ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్... సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో నిర్వహించే సభను వీక్షించేందుకు 14 పెద్ద పెద్ద ఎల్‌ఈడీలను ఏర్పాటు చేశారు. మొత్తం 1,930 వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. వేడుకల సందర్భంగా సోమవారం గోల్కొండ కోటలో పోలీసు, అటవీ, ఫైర్ తదితర శాఖలకు చెందిన వివిధ దళాలు పూర్తి డ్రెస్ రిహార్సల్స్‌లో పాల్గొన్నాయి. మరోవైపు జిల్లాల్లోని కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు సైతం వేడుకలకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లోని వివిధ పార్టీల రాష్ట్ర కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే సెమినార్‌లో ఎస్వీకే ట్రస్టు కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ప్రొఫెసర్ హరగోపాల్ ప్రసంగిస్తారు.

రద్దయిన 104 సిబ్బందిని రెగ్యులర్లుగా గుర్తించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రద్దయిన 104 వాహన సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, వారి సేవలకు తగ్గ జీతభత్యాలివ్వాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. 2008లో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలందించేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 104 సేవలను ప్రారంభించిందని గుర్తు చేశారు. పలు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి దీర్ఘకాలిక వ్యాధులకు మందులిస్తూ, టెస్టులు చేస్తూ మెరుగైన సేవ లందించిందని తెలిపారు. కానీ పల్లె దవాఖానాలు, ఇంటింటికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆ సేవలు అవసరం లేదంటూ గతేడాది డిసెంబర్‌లో రద్దు చేసిందని పేర్కొన్నారు. ల్యాబ్‌టెక్నీషియన్ (ఎల్టీ), ఫార్మాసిస్టులను వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎలాంటి ఆదేశాల్లేకుండా తిరిగి ఉద్యోగాల్లో నియమించారని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కూడా లేదని పేర్కొన్నారు.

వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్, సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేసిన సుమారు 1,350 మంది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ఇబ్బం దులెదుర్కొంటున్నారని వివరించారు. 104ను ఎత్తేసే సమయంలో వారందరినీ ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఆరోగ్యశాఖ మంత్రి టి హరీష్‌రావు కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

వైద్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులను ప్రభుత్వం ఇటీవలే రెగ్యులరైజ్ చేసిందని తెలిపారు.


కానీ 104 ఉద్యోగులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వైద్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారికి నెలకు రూ.30 వేలు, కొత్తగా నియామకమైన ఎల్టీ, ఫార్మాసిస్టులకు రూ.27 వేల వేతనం ఇస్తున్నారని వివరించారు. గత 15 ఏండ్లుగా పనిచేస్తున్న వారికి మాత్రం కేవలం రూ.20 వేలు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ అరకొర జీతాలనూ ఆర్నెల్లకోసారి కొత్తగా వచ్చే ఏజెన్సీలు ఇష్టమొచ్చినట్టు కటింగులు చేస్తూ, సమయానికి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కరోనాలో కూడా వారు విలువైన సేవలందించారని గుర్తు చేశారు. మరో ఉద్యోగం కోసం నియామకమయ్యే వయస్సునూ వారు దాటి పోయారని తెలిపారు.

రూ.99,999 వరకూ ఉన్న రైతు రుణాలు మాఫీ..

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి రామకష్ణారావుకు సోమవారం ఆదేశాలు జారీచేశారు. రైతుల తరఫున బ్యాంకులకు డబ్బు మొత్తాన్ని తక్షణమే జమ చేయాలని తెలిపారు. దీంతో సోమవారం 9,02,843 మంది రైతులకు సంబంధించి మొత్తం రూ.5,809.78 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ యేడాది డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో లక్ష లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికి రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఎన్నికల హామీల్లో కూడా దశలవారీగా రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. 2018లో అధికారంలోకి వచ్చిన తర్వాత అందుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆయన భావించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యవసాయ, ఆర్థిక శాఖ అధికారులు బ్యాంకులకు ప్రత్యేకంగా లేఖలు రాసి సమగ్ర వివరాలు తెప్పించుకున్నట్టు తెలిపింది. ఇదంతా జరగడానికి ఏడాది సమయం పట్టింది. అనూహ్యంగా కరోనా విజృంభించటం, లాక్‌డౌన్ ఉండడం, దేశంలో నోట్ల రద్దు తదితర పర్యవసానాలతో ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా ఒడిదొడుకులకు గురైందని సీఎంవో ఈ సందర్భంగా పేర్కొంది. దీంతో ప్రభుత్వానికి వనరులు సమకూరడంలో ఇబ్బంది ఏర్పడింది. అయినా రూ.50వేల లోపున్న రుణాలను (7,19,488 మంది రైతులకు సంబంధించి రూ.1,943 కోట్లను) బ్యాంకులకు చెల్లించింది. ఈ మొత్తాన్ని రైతు రుణమాఫీ కింద బ్యాంకు ఖాతాల్లో సర్దుబాటు చేసింది. మిగిలిన మొత్తాన్ని కూడా మాఫీ చేయడానికి నిధులు సమకూర్చుకున్నది. తాజాగా రూ.99,999 వరకూ ఉన్న రుణాలకు సంబంధించి 5,809.78 కోట్లను విడుదల చేసింది.



45 రోజుల కార్యాచరణ...

రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం 45 రోజుల కార్యాచరణను చేపట్టింది. ఈనెల మూడున రూ.41వేల లోపు రుణాలున్న 62,758 మంది రైతులకు సంబంధించి రూ.237.85 కోట్లను విడుదల చేశారు. నాలుగున రూ.43 వేల లోపు రుణాలున్న 31,339 మంది రైతులకు సంబంధించి రూ.126.50 కోట్లను మాఫీ చేస్తూ నిధులను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. తాజాగా రూ.99,999 వరకూ ఉన్న రుణ మొత్తాలను ప్రభుత్వం బ్యాంకులకు జమ చేసింది. దీంతో మొత్తం రూ.7,753.43 కోట్లను (అన్ని దఫాలు, అన్ని రుణాలు, రైతులందరికీ కలిపి) పభుత్వం రుణమాఫీ కింద చెల్లించినట్టు అధికారులు వెల్లడించారు. కాగా 2014లో బీఆర్ఎస్ తొలి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటి వరకు రూ.లక్ష వరకూ ఉన్న సర్కారు మాఫీ చేసింది. తద్వారా 35.32 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరింది. అందుకోసం ప్రభుత్వం రూ.16, 144 కోట్లను వెచ్చించింది. కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండానే ఈ మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించి రైతులను రుణ విముక్తులను చేసింది.

రైతు బీమా.. రైతు బంధు...

మరోవైపు ప్రతీ రైతుకు బీమా సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం.. సంబంధిత ప్రీమియం మొత్తాన్ని తానే భరిస్తున్నది. రాష్ట్రంలో వివిధ కారణాలతో ఇప్పటి వరకు మరణించిన రైతులకు సంబంధించి 1,08,051 మంది కుటుంబాలకు అండగా నిలిచింది. రూ.5,402.55 కోట్లను ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించింది. రైతు మరణించిన కేవలం 15 రోజుల్లోనే బీమా సొమ్ము రైతులకు అందేలా ఏర్పాట్లు చేసిన సంగతి విదితమే. దీంతోపాటు 65 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా 'రైతు బంధు' పథకాన్ని రూపొందించారు. తద్వారా ఎకరానికి సాలీనా 10వేల చొప్పున ఇప్పటి వరకూ 11 విడతల్లో కలిపి మొత్తం రూ.71, 552 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రతీయేటా రైతు బంధు అందుకునే రైతుల సంఖ్య పెరుగుతున్నది. ఈసారి కొత్తగా పోడుపట్టాలున్న వారికి కూడా రైతుబంధు, రైతు బీమా వర్తింపజేశారు. దీంతో 1,51,469 మంది గిరిజన రైతులకు (4.06 లక్షల ఎకరాలకు సంబంధించి) ప్రభుత్వం ఇప్పటికే రూ. 200 కోట్లను రైతు బంధు కింద విడుదల చేసింది. ఇది ఈ సీజన్‌కు మాత్రమే. ఈ రకంగా ఏడాదికి రూ.400 కోట్లను పోడు రైతులకు రైతుబంధు కింద అందించనున్నామని ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలోని 27.49 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నట్లు సీఎంవో తెలిపింది. గత తొమ్మిదేండ్లలో ఇందుకోసం రూ.96,288 కోట్లను ఖర్చు చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి ఆ రంగంలో మౌలిక వసతుల కల్పన కోసం రూ.32,700 కోట్లను ఖర్చు చేసినట్టు వివరించింది.

జవాబుదారీ ఏది..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాలు అరచి గీపెట్టినా అటు ప్రధానిలో కానీ, ఇటు హోం మంత్రిలో కానీ సరైన స్పందన కన్పించలేదు. డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు ఆమోదం పొందే విషయంలో కూడా ప్రభుత్వం తొందరపాటుగానే వ్యవహరించింది. ఈ బిల్లు వ్యక్తిగత సమాచార గోప్యతకు విఘాతం కలిగిస్తుందని అనేకమంది మేధావులు, ప్రజాస్వామ్యవాదులు గగ్గోలు పెట్టినప్పటికీ ప్రభుత్వం బేఖాతరు చేసింది. ఈ బిల్లులో పొందుపరచిన కొన్ని మినహాయింపులు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు భంగకరంగా ఉన్నాయని తెలిసినప్పటికీ మోడీ ప్రభుత్వం ముందుకే వెళ్లింది. అనేక ఇతర బిల్లుల విషయంలో కూడా ఈ వర్షాకాల సమావేశాలు సరైన దృష్టి సారించలేకపోయాయి. కీలకమైన అంశాలకు తగిన ప్రాధాన్యత లభించలేదు. ఏదైనా బిల్లు చట్టరూపం దాలిస్తే కేంద్రానికి దానిని నిర్వచించేందుకు, అమలు చేసేందుకు విశేషాధికారాలు సంక్రమిస్తాయి.

రాజధాని ఢిల్లీలో సేవల బిల్లు విషయంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్లు కన్పించింది. దీనిపై ఉభయ సభలలోనూ విస్తృతంగా చర్చ జరిగినప్పటికీ ప్రభుత్వం సంఖ్యా బలంతో దానిని నెగ్గించుకుంది. ఇప్పుడు రాజధానిలో సేవల విషయంలో కేంద్రానికి అపరిమితమైన అధికారాలు లభించాయి. అధికారుల నియామకాలు, బదిలీలు అన్నీ కేంద్రం చేతిలోకే వెళ్లాయి. లెఫ్టినెంట్ గవర్నర్ 'సూపర్ సీఎం'గా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఇది నిజంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం నిమిత్తమాత్రంగా ఉండిపోతుంది. కనీసం శాసనసభ సమావేశాలు నిర్వహించే అధికారం కూడా దానికి లేకుండా పోయింది. ఢిల్లీ సర్వీసులపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ మోడీ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది.

సెప్టెంబర్‌లో అభ్యర్థుల ప్రకటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలకుగాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సెప్టెంబర్‌లో ప్రకటించనున్నది. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన టీపీసీసీ ఎన్నికల కమిటీ, టీపీసీసీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధర్, సభ్యులు బాబా సిద్ధికీ, జిగ్నేష్ మేవాని, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపికపై చర్చించినట్టు తెలిపారు. దామోదర రాజనర్సింహ చైర్మెన్‌గా, రోహిత్ చౌదరి, మహేష్ గౌడ్ సభ్యులుగా సబ్ కమిటీ ఏర్పాటు చేశామనీ, ఆ కమిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి విధివిధానాలు, రుసుములపై నివేదిస్తుందని తెలిపారు. ఈ నెల 17 వరకు విధివిధానాలు ఖరారవుతాయనీ, 18 నుంచి 25 వరకు డీడీ రూపంలో రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. టికెట్ ఆశించేవారు గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. 'సెప్టెంబర్ మొదటి వారంలో మరోసారి ఎన్నికల కమిటి సమావేశం నిర్వహించి దరఖాస్తులను పరిశీలించి పీఈసిలో సమర్పిస్తాం. వాటిని స్క్రీనింగ్ కమిటీకి పంపిస్తాం. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి టికెట్ ఇవ్వడం కుదరదు. పూర్తి స్థాయిలో సర్వేలు ఆధారం కాదు. కానీ సర్వేలు కూడా పరిగణలోకి తీసుకుంటాం. అభ్యర్థుల ఎంపిక ప్రధాన భూమిక పీఈసిదే. సరైన అభ్యర్థిని నిర్ణయించేది పీఈసి, స్క్రీనింగ్ కమిటి, ఆ తరువాత సీఈసీ, సీడబ్ల్యూసీ....' అని వారు తెలిపారు.

టెట్ దరఖాస్తు గడువు పెంచాలి

- తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ దరఖాస్తుల సమర్పణ గడువు బుధవారంతో ముగుస్తుందని తెలిపారు. గురుకుల బోర్డు పరీక్షల వల్ల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోలేదని పేర్కొన్నారు. అందుకే మరో రెండు, మూడు రోజులు గడువు పెంచాలని కోరారు. చాలా మంది అభ్యర్థులు టెట్‌కు దరఖాస్తు చేసినపుడు కొన్ని తప్పులు దొర్లాయని పేర్కొన్నారు.

రూమ్‌కి వస్తవా...!



- మహిళా ఉద్యోగికి హరికృష్ణ వేధింపులు
- ఫోన్ సంభాషణల్లో బయటపడ్డ కీచక పర్వం
- స్పోర్ట్స్ స్కూల్‌లో ఓఎస్‌డి రాసలీలలు



నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్పోర్ట్స్ స్కూల్‌లో లైంగిక వేధింపుల విషయంపై 'నవ తెలంగాణ'కు కీలక ఆధారం లభించింది. హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగితో సస్పెన్షన్‌కు గురైన ఓఎస్‌డి, వెటర్నరీ డాక్టర్ వైద్యుడు హరికృష్ణ తనలోని పశు ప్రవృత్తిని చూపించాడు. హరికృష్ణ లైంగిక వేధింపులపై ఐదుగురు సభ్యుల విచారణ కమిటీ రెండో రోజు విచారణ పూర్తి చేయగా.. మరోవైపు మహిళా ఉద్యోగితో హరికృష్ణ ఫోన్ సంభాషణలు బయటకు వచ్చాయి. బాలికల వసతి గృహంలోని గెస్ట్ హౌస్‌లోనే ఉంటూ.. అక్కడి బాలికలపై సైతం హరికృష్ణ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ కమిటీ నిగ్గు తేల్చనుంది.

కీచక పర్వం ఇలా..

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో పని చేస్తున్న మహిళా ఉద్యోగితో హరికృష్ణ జరిపిన ఫోన్ సంభాషణలు ఉన్నాయి. రాత్రి సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగితో ఓఎస్‌డిగా హరికృష్ణ కీచక పర్వానికి తెరలేపారు. 'హాస్టల్‌లో సౌండ్ వస్తుంది. డోర్లు వేయలేదా? నువ్వు ఎక్కడికి పోయినవ్ (నేను వాష్‌రూమ్‌కు వెళ్లాను సర్.. అని మహిళా ఉద్యోగి సమాధానం). అదే సప్పుడు వస్తుంది, డోర్లు అన్ని వేసినవా లేదా? అందరు పడుకున్నరా? నువ్వు వస్తవా రూమ్‌కు.. రా' అని హరికృష్ణ మహిళా ఉద్యోగిని వేధించాడు. 'జెండూ బామ్ ఉందా? మూవ్ లాంటిది ఏమైనా ఉందా? ఏదో ఒకటి తీసుకుని రూమ్‌కు రా..' 'నీ మెడికల్ రిపోర్ట్సు ఒకసారి తీసుకుని రా. నేను పైన ఉన్న రూమ్‌లో'.. ఇలా పలుమార్లు హరికృష్ణ ఫోన్ చేసి గదికి పిలిచి లైంగికంగా వేధించినట్టు సదరు మహిళా ఉద్యోగి ఆవేదనతో వెల్లడించింది.

ఫిర్యాదు చేసినా..!

హకీంపేట స్పోర్ట్స్ ఓఎస్‌డి హరికృష్ణ రాసలీలలు, లైంగిక వేధింపులు ఓ పత్రిక కథనంతో వెలుగులోకి వచ్చినవి కాదని, ఓ వారం రోజుల ముందే ఓ మహిళా ఉద్యోగి క్రీడాశాఖ ఉన్నతాధికారులకు ఈ విషయంపై లేఖ రాసినట్టు తెలుస్తోంది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

'పాలేరు'కు ఇంజినీరింగ్ కళాశాల

- జేఎన్‌టీయూ అనుబంధంగా నిర్వహణ
- ఒక్కో బ్రాంచ్‌కు 60 చొప్పున 300 సీట్లు
- 2023-24 అకడమిక్ ఇయర్ నుంచే అడ్మిషన్లు
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే కందాల కృతజ్ఞతలు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జేఎన్‌టీయూ) అనుబంధ ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల పాలేరు నియోజకవర్గంలో ఏర్పాటుకు సోమవారం అనుమతులు మంజూరయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఈ మేరకు అంగీకారం తెలిపింది. ఒక్కో బ్రాంచికి 60 సీట్ల చొప్పున మొత్తం ఐదు బ్రాంచ్‌లకు గాను 300 బీటెక్/బీఈ సీట్లను కేటాయిస్తూ 2023-24 సంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. తన నియోజకవర్గంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

+ ఐదు బ్రాంచీలు...300 సీట్లు

మొత్తం ఈ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్/ బీఈకి సంబంధించి ఐదు బ్రాంచీలుంటాయి. దీనిలో కంప్యూటర్ సైన్స్ (సీఎస్సీ), సీఎస్సీ (డేటా సైన్స్), ఈసీఈ, ఈఈఈతో పాటు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో మొత్తం ఒక్కోదానికి 60 చొప్పున 300 సీట్లు కేటాయించారు. దీనికి సంబంధించిన అడ్మిషన్లు 2023-24 అకడమిక్ ఇయర్ నుంచి ప్రారంభిస్తారు. అడ్మిషన్‌లు స్టార్ట్ అయిన ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు ఒక్కో గ్రూప్‌కు 60 చొప్పున 240 సీట్లు పెరుగుతూ పోతాయి. 2026-27 విద్యాసంవత్సరం నాటికి ఈ కళాశాలలో 1200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తూ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ వాకాటి కరుణ అనుమతులు జారీ చేశారు. ఈ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ చేపడుతారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886